ఆంధ్ర సచిత్ర వారపత్రిక



8-10-82

నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది

మీ పసిపాపకోసం
11 విటమిన్‌లు
ఇనుముగల
బియ్యంతో
తయారయిన
ఒకే ఒక పదార్థం.



ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో మీ పాపని పెంచండి. ఇవ్వగలిగినంత కాలం పాపకి చనుపాలు యివ్వండి—మీరు ఇవ్వగలిగిన పుష్టికరమూ, సున్నితమూ అయిన ఆహారం అదే.

పాపకి 4 నెలలు వచ్చేసరికి ఎక్కువ పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకోడానికి పాప సిద్ధంగా వుంటుంది. నెస్టమ్ గురించి, పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి. నెస్టమ్ బియ్యంతో తయారు చేయబడింది—ఎంతో సులభంగా జీర్ణమయ్యే సీరియల్.


నెస్టమ్ బేబీ సీరియల్ రైస్—పాల నుంచి ఘన పదార్థాలకి సున్నితమైన మార్పు.




నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్

పాల నుంచి ఘన పదార్థాలకి
సున్నితమైన మార్పు


తయారు చేసే పద్ధతి :



ముందుగా మరిగిన వెచ్చని పాలు




పోయండి.
నెస్టమ్ చేర్చండి.



కలపండి. తినిపించుటకు తయారు.







రిజర్వేషన్ ప్రస్తావన

"ధర్మో రక్షతి రక్షిత:" సీరియల్ నవల్లో రచయిత ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణగారు ప్రస్తుత సాంఘిక సమస్యల్ని ప్రతిబింబింపజేయడానికి ప్రయత్నిస్తుండడం ప్రశంసనీయమే. కానీ . . . వారు ఆ ప్రయత్నంలో సృష్టిస్తున్న పాత్రలూ, వాటి దోరణి ఎలా ఉన్నాయంటే పనిగట్టుకొని ఒక వర్గాన్ని కించపరిచేవిగా ఉన్నాయి. 10—9—82 సంచికలో పై సీరియల్ భాగం చదివాక ఆత్మాభిమానమున్న ఏ హరిజనుడూ బాధపడక మానడు. ఆ భాగంలో హరిజనుడైన ఏడుకొండలుకు 50 శాతం మార్కులకే ఉద్యోగం రావడమూ, బ్రాహ్మణుడైన శ్రీరావ్‌కు 70శాతం మార్కులున్నా అదే ఉద్యోగం రాకపోవడమూ, ఆ సందర్భంగా ధనవంతుడైన మరో యువకుడు దత్తుడు హరిజనులను గాయపరిచే డైలాగులు పలకడమూ చూపబడింది. రచయితకు— హరిజన కులాన్నీ, బ్రాహ్మణ కులాన్నీ పోల్చి చిత్రించే పరిజ్ఞాన ముందే గాని, మొత్తం ఈ దేశంలోని కుల వ్యవస్థకు సంబంధించిన సమగ్ర జ్ఞానం లేదు. ఉంటే మదమత్తుడైన దత్తుని కులాన్ని కూడా చెప్పాలి. అలాగే— యజ్ఞన్న శాస్త్రికి, ఆయన ద్వారా ఉపకారం పొందిన తండ్రి ఉపదేశాన్ని సైతం మర్చిపోయి అప్పు యివ్వడానికి నిరాకరించిన అప్పారావు కులాన్ని కూడా చెప్పాలి. ఈ దేశంలో ఒక హరిజనులూ, బ్రాహ్మణులూమాత్రమే ఉన్నారా? హరిజనులకు కల్పించిన రిజర్వేషన్ల ప్రొవిజన్ మూలాన్నే బీద బ్రాహ్మణులకు అన్యాయం జరుగుతోందా? రెండవది కొంతవరకు నిజమనే అనుకుందాం. మరి అధికారంలో ఉన్న బ్రాహ్మణులు హరిజనులను అణచి వేయాలనే స్వభావంతో హరిజనులకు చేస్తున్న అన్యాయం మాటేమిటి? ఉదాహరణకు ఆంధ్రా యూనివర్శిటీ ప్రొఫెసర్లు ఎక్కువ మంది బ్రాహ్మణులేననీ, వారు హరిజన విద్యార్థులకు ప్రతిభ ఉన్నా సరే ఫస్ట్‌క్లాస్ జన్మలో యివ్వకూడదన్యధ్యేయాన్ని పెట్టుకున్నవారనీ నేను ఈ మధ్య కాలంలో చాలాసార్లు విన్నాను. అది ఎంతవరకూ నిజమో ఎంత కాలంనుంచీ అలా జరుగుతోందో, ఆ ఆనవాయితీ ఉంటే దానికింకా ఆనకట్ట పడిందో లేదో నిజానికి నాకు తెలీదు. అయితే ప్రభుత్వ విభాగాలకు చాలా వాటికి ఈ నాటికి కూడా అధిపతులుగా బ్రాహ్మణులున్నారనీ, వారు బంధుప్రీతిచేత బ్రాహ్మణులను పైకి తీసుకు వస్తున్నారనీ, తక్కిన వర్గాలవారిని ముఖ్యంగా హరిజనులను తొక్కి పెట్టడానికి ఏ మాత్రం అవకాశం ఉన్నా ఇంకా ఇంకా తొక్కిపెడుతూనే ఉన్నారనీ నేను విన్నదాంట్లో చాలా వరకు నిజం కన్పిస్తుంది. బ్రాహ్మణులకున్న ఈ సుపిరియారిటీ కాంప్లెక్సూ, వారి చర్యలూ హరిజనులను మాత్రమేకాక, తక్కిన వర్గాల క్కూడా దెబ్బతీసేవేనన్నది నిర్వివాదాంశం. అయితే ఆ తక్కిన వర్గాల్లోని ఫార్వార్డు కులాల వాళ్ళు ముఖ్యంగా రెడ్లు, కమ్మలు లాంటి వాళ్ళు దెబ్బకు దెబ్బ తీయగల ఆర్థికస్తోమతా, పలుకుబడీ, అధికారం ఉన్నవాళ్ళు కాబట్టి— బ్రాహ్మణులతో కలిసి ఫార్వార్డు కులాలన్నీ ఆయా రంగాలలో ఎవరిక్కావలసిన స్థానాలను వాళ్ళు దక్కించుకొని సరుబాటు దోరణిలో సవ్యంగా తమ పనులు తాము గట్టెక్కించు కుంటూనే ఉన్నాయి. ఫార్వార్డు కులాలలో వాటికి వాటికీ మధ్య ఎన్ని కుమ్ములాటలున్నా, హరిజనుల రిజర్వేషన్‌ను తొలగించడానికి మాత్రం అవన్నీ కట్టకట్టుకుని మరీ వాదిస్తాయి. ఫార్వర్డు కులాల వారి దృష్టిలో హరిజనులకు కేటాయించిన 15 శాతం ప్రభుత్వోద్యోగాల నియామకం వల్లనే ఈ వ్యవస్థకు మహా అన్యాయం జరిగి పోతోందనీ, ఉన్నతోద్యోగాల నియామకాల్లో ఈ రిజర్వేషన్ మూలాన్నే ప్రతిభా, నైపుణ్యం మరుగున పడి పోతున్నాయనీ ఒక తీరని వ్యధ ఉంది. కానీ . . . ఒక్క విషయం వారు విస్మరిస్తున్నారు. రిజర్వేషన్ కోటాలో వచ్చే హరిజనులకు తగిన కనీసపు అర్హత లున్నపుడు మాత్రమే ఆయా పోస్టులలో ప్రభుత్వం వారిని నియమిస్తోంది. ఈ ప్రాసెస్‌లో కొందరు ఎక్కువ ప్రతిభ ఉన్న ఫార్వర్డు కులాల వారికి ఉద్యోగాల అవకాశాలు తప్పటం వాస్తవం. కానీ . . . తద్వారా ప్రభుత్వ విభాగాలు రిజర్వేషన్ల మూలంగా నిపుణతను కోల్పోతున్నాయనటం మూర్ఖత్వం. ఒక పనిని చేయడానికి కనీస నైపుణ్య మున్నవాడైనా సరే అతడు సిద్ధాంతంమీద విశ్వాసం ఉన్నవాడయితే పనిలో గరిష్ట ఫలితాల్ని సాధించగలడు. ఆ విశ్వాసం లేకపోయినపుడు గరిష్ట నైపుణ్యమున్న 99 శాతం మార్కులు సాధించిన వాడైనాసరే పనిలో కనిష్ట ఫలితాన్ని కూడా సాధించలేడు. కాబట్టి నియమితులైన ఉద్యోగులకు కనీసపు అర్హత ఉండాలన్న విధానం ప్రభుత్వం అవలంబిస్తున్నన్నాళ్ళూ నైపుణ్యాన్ని గురించి ఎవరూ వాపోనక్కర్లేదు. అయితే కమిట్‌మెంటు లేని ఉద్యోగి విషయమై అతడు హరిజనుల కోటాలోనివాడుగానీ, ఫార్వర్డు లిస్టులో వాడుగానీ తగు జాగ్రత్త తీసుకోవడం అవసరం. ఆ జాగ్రత్తలు అటు ప్రభుత్వ ఉన్నతాధికారులూ తీసుకుంటున్నారు. ఇటు అగ్రీవ్డ్ పార్టీలైన పిటిషను దార్లూ తీసుకుంటున్నారు. అందువల్ల హరిజనుల కిచ్చే రిజర్వేషన్ల మూలంగా ప్రభుత్వ యంత్రాంగం నీరసపడిపోతోందనిచింతించే అవసరం ఎవరికీ లేదు. అలా చింతిస్తున్న వారిలో "ధర్మో రక్షతి రక్షిత:"సీరియల్ రచయిత ఒకరులాకనిపిస్తున్నారు. అందువల్లనే ఏడుకొండలుకు 50 శాతం మార్కులనీ, శ్రీ రావ్‌కు 70 శాతం మార్కులనీ మార్కుల ఫిగర్స్‌తో సహా కథాభాగాన్ని నడిపారు. ఒక్క ఈ రచయితయే కాదు. చాలా మంది రిజర్వేషన్స్ అనేటప్పటికి అది హరిజన్ వర్సెస్ బ్రాహ్మిన్ పోటీగా చిత్రిస్తారు. బాక్‌వర్డ్ క్లాసులకిచ్చే రిజర్వేషన్లను గురించి అంతగా వాదించరు. రిజర్వేషన్ అంటే హరిజనుల రిజర్వేషన్‌అయిన షెడ్యూల్డు కాస్టుల రిజర్వేషన్ మాత్రమే కాదు. కానీ . . . ఆ సమస్య వచ్చినపుడు మాత్రం కొందరు రచయిత లేమి, పెద్ద లేమి, హరిజనుల కోటాను

(74 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938 – 1972]

శుక్రవారం : 8-10-'82

దుందుభినామ సం. ఆశ్వీయుజ బ షష్ఠి

సంపుటము 75 : సంచిక 6

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

ఆరు మాసాల చందా రు. 42-90

పోస్ట్‌లో ఏడాది చందా రు 85-80

విడి ప్రతి వెల రు 1-50

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ము ఖ చి త్రం :


''పెళ్లిచూపులు''లో విజయశాంతి

క థ లు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

— లోకంపోకడ — ఊమెన్ —



న్యూఢిల్లీ లేఖ

డాక్టర్ జయదుభాషీ

యుద్ధమే పరిష్కారమా?

మళ్ళీ ప్రపంచ యుద్ధం రావటానికి ఇంకా ఎన్నేళ్ళు? మూడవ ప్రపంచ యుద్ధం ఇంకొక రెండేళ్ళలో వస్తుందా? అయిదేళ్ళా? ఆరా? ఇలాంటి విషయాలని తర్కం లేకుండానే తెలుసుకొన గలిగేవారు కొంద రుంటారు. ఫాక్‌లాండ్స్, బేరూట్‌లు మరొక పెద్ద యుద్ధానికి నాందీ ప్రస్తావన అని వారికి అనిపిస్తూ ఉంటుంది. ఫాక్‌లాండ్స్‌లో పాశ్చాత్య దేశాల వారు తమ యుద్ధ నౌకలని వాడి చూసుకున్నారు. బేరూట్‌లో పాశ్చాత్య దేశాలూ,సోవియట్ యూనియనూ యుక్తితో తలపడారు. చివరికి పాశ్చాత్య దేశాలదే పయిచెయ్యి అయింది. ఇవి రెండు మార్గాలు. ఒకటి కడలిమీద, మరొకటి నేలమీద జరిగాయి. మూడవ యుద్ధం ఆకాశంలో జరుగుతుందా? ఆ యుద్ధం ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందా?

అగ్రరాజ్యాలకి కావలసింది యుద్ధమేనేమో! తక్కిన రాజ్యాల వారికి సయితం యుద్ధమే కావాలేమో! అగ్రరాజ్యాల ఆర్థిక పరిస్థితి అంత బాగాలేదు. 1945 తరువాత వారు ఇంత గడ్డు సమయాలని ఎదురుకొన లేదు పాశ్చాత్యదేశాలలోఆర్థికమాంద్యంఉందం టారు. సోవియట్‌యూనియన్‌లో పరిస్థితీ బాగాలేదు. వారు సాలుకి రు.500 కోట్లదాకా వెచ్చించి ఆహార ధాన్యం దిగుమతి చేసు కుంటున్నారు. బంగారం అమ్ముకుని విదేశీ మారకం సంపాదిస్తున్నారు. బంగారం ఉత్పత్తిలో సోవియట్ యూనియన్ ది ప్రపంచంలో రెండవ స్థానం. విదేశ ద్రవ్యం ఇంత ఆహారానికే పోతూ ఉంటే పరిశమలని ఆధునికం చెయ్యటానికి మిగిలేది ఎక్కువ ఉండదు. సాంకేతిక దృష్టితో చూస్తే సోవియట్ పారిశ్రామిక రంగం మన పారిశ్రామిక రంగం కన్నా సామర్థ్యంగా నడపబడటం లేదని తెలుస్తుంది. అక్కడ వ్యవసాయ రంగం మొత్తం ఆర్థికాభివృద్ధి మీద ఆధారపడి వుంటుంది. పారిశ్రామిక రంగం కూడా భారంగానే ఉంటోంది.

పాశ్చాత్య దేశాల సంగతి ఏమిటి? అక్కడ అన్నీ అదుపు తప్పినట్లు తోస్తుంది. పశ్చిమ జర్మనీలో ఆత్మహత్యల సంఖ్య ఒక సంవత్సరంలో మూడు రెట్లు పెరిగింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో విడాకులు అధికం అయి కుటుంబాలు విచ్ఛిన్నమయిపోతున్నాయి. ఇంగ్లాండు మీద కొత్త పరిణామాల ప్రభావం ముందుగా తెలుస్తుంది. ఆ దేశంలో కార్మికులలో నాలుగవభాగం నిరుద్యోగంతో బాధపడుతున్నారు. ఇదిసంవత్సరంగా నడుస్తున్న పరిస్థితి. భారత దేశంలో కార్మికుల సంఖ్య సుమారుగా రెండు కోట్లు వుంటుంది. [అంటే— పరిశ్రమలలో, ప్రభుత్వంలో, రవాణాలో పని చేసే కార్మికులు. వీరంతా సమోదులయిన కార్మికులన్నమాట. వీరు కాకుండా కార్మికులుగా జీవించేవారెందరయినా వుంటారు] వీరిలో 50 లక్షలమంది హఠాత్తుగా నిరుద్యోగులయితే? ఇందరూ రోజూ ఇచ్చే భత్యంమీద బతకాలంటే? దానిలో వారు అన్నం, పప్పూ కూడా కొనుక్కోవటం కష్టం కదా?

ఆంధ్రప్రదేశ్
కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నికైన



శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి

ఇంగ్లాడులో పరిస్థితి వింత దిగజారి పోయిందంటే– ఎందరో తమ ఇంటిసామాను అమ్ముకుని బతుకుతున్నారు. కొన్ని ప్రాంతాలలో 80 శాతం మంది ఉద్యోగాలు లేక బాధపడుతున్నారు. కొన్ని ఇళ్ళలో కరెంటు, వంటగ్యాసు కొనుక్కొనలేక వేడినీరు కొరవ వచ్చి స్నానాలు బాగా తగ్గిపోయాయి.కొందరు మాంసం, గుడ్లు కొనేందుకు ధనం లేక శాకాహారులయ్యారు. కొన్ని పేటలలో కుక్కలని, పిల్లులనీ వండి తింటున్నారు. జర్మనీవారు ఆక్రమించుకున్న ఫ్రాన్సు రాజధాని పారిస్‌లో ఇలాగే జరిగింది.

పరిస్థితులు ఇలాగే ఉన్నప్పుడు జనానికికోపం ఎక్కువ అవుతుంది. ఎవరో తమమీద కుట పన్నుతున్నారని వారు అనుమానపడుతూ ఉంటారు. ఇంగ్లాడులో కమ్యూనిస్టులంటే అపనమ్మకం. అందుచేత అక్కడ కమ్యూనిస్టు లంటే అనుమానం పెరుగుతూ ఉంటుంది. కొందరు ఉపన్యాసకులు తమ దేశానికి రావలసిన గోధుమ రష్యా, పోలాండుకి ఎగుమతి అవుతోందని హెచ్చరిస్తున్నారు. అంతటితో ఊరుకొనక, బ్రిటన్‌లో ఉండే భారతీయులు గోధుమని కొని నిలవచేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు.

బ్రిటన్‌లోని భారతీయులు మొత్తంమీద పొదుపుగా బతుకుతారు. ఇలాంటి అవాంతరాలు వస్తే దాచుకున్న డబ్బుతో కాలం గడుపుతారు. అదీకాకుండా ఉపవాసాలు చెయ్యటం భారతీయులకి ఒక గొప్ప! బ్రాహ్మణులకి అనాదిగా వస్తున్న అలవాటు ఇది ... బ్రిటన్‌లో ఆర్థిక మాంద్యం ప్రభావం వారి మీద కూడా లేకపోలేదు కాని అంది అంత కొట్టవచ్చినట్టుగా కనిపించదు.

అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక మాంద్యం ఎందుకు వచ్చిందో చెప్పటంకష్టం. అయితే, దురాశ ఒక కారణం అని మాత్రం



శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోమకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకు చేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
STOPS BAD BRE
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ట్రైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పారబారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL


న్యూఢిల్లీ లేఖ

అనాలి ఈ దేశాలలో అభివృద్ధి మీద ఆశ ఎక్కువ అయింది. అభివృద్ధి అంటే — కారుల ఉత్పత్తి, శలవులు, ఫాషన్‌లు, సుఖజీవనం అని వీరి అభిమతం. అభివృద్ధి చెందినదేశాలలో ఉత్పత్తి ముఖ్యంకాదు ఇక్కడ "సేవ" ముఖ్యం అంటారు వీటిలో కొందరు మాత్రమే ఉత్పత్తి చేస్తే మిగతా వారందరూ అనుభవిస్తారన్నమాట ఈ మధ్యనే పశ్చిమ జర్మనీలో టెలెఫుంకెనే పేరుకల సంస్థ ఒకటి దివాలా తీసింది. ఇది టాటా, బిర్లా కంపెనీ లన్నిటి అమ్మకాలు కలిపినా వచ్చే అంకె కన్నా పెద్ద అమ్మకం—అంకెల సంస్థ ఇది. హఠాత్తుగా మూత పడింది జపాన్ సంస్థల పోటీ ఎక్కువ అయ్యేదాకా ఇదే ప్రపంచంలోకెల్లా మంచి రేడియోలు వగయిరాలు తయారు చేసేది. ఎప్పుడూ కొత్త తయారీలు లేకపోతే కష్టం అనుకునేవారి సమాజం నిలకడకలది కాదు. అది ఎప్పుడో దెబ్బతినేదే మార్పుకీ పరిమితి ఉంటుంది, మార్పుకి తట్టుకోవటానికీ పరిమితి ఉంటుంది. అమెరికా యువ సమాజంగా ఉన్నప్పుడు మారగలిగేది. ఇప్పుడు మారలేక పోతోంది

దీనంతటివలనా వచ్చే ఆందోళన ఫలితంగా ఒక తలబిరుసు వ్యక్తి మార్గం ద్వారా మాత్రమేకష్టాలనితప్పించుకొనవచ్చునని నిర్ణయించుకొనవచ్చు రెండవ ప్రపంచయుద్ధంలో ఇదే జరిగింది. మళ్లీ అదే జరగవచ్చు లార్డ్ కీన్స్ సిద్ధాంతాలని అనుసరించి యూరపు ప్రభుత్వాలు విపరీతంగా డబ్బుని ఉత్పత్తి చేశాయి, దీనివలననే యూరోపు దేశాల ఆర్థిక వ్యవస్థలు నిలబడగలిగాయి — అనటంలో అర్థంలేదు యుద్ధంకోసం చేసిన ఖర్చులే ఆ దేశాల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచగలిగాయి. జర్మనీలో హిట్లర్, అతని అనుచరులు యుద్ధం కోసం సిద్ధమయి తమ దేశాన్ని ఆర్థిక మాంద్యపు లోతుల నుంచి రక్షించగలిగారు. అమెరికాలో రూస్‌వెల్ట్ ఆ పని చేశాడు. అధ్యక్షుడు రీగన్ రిపబ్లిక్ పార్టీకి చెందినవారు కాని ఆయన రూస్‌వెల్ట్ అభిమానే. మరణం లాగే యుద్ధం కూడా అసమానతలని తొలగించగలదు కీన్స్ (ఆర్థికవేత్త)కి అసలు తెలియని సమస్యలని కూడా యుద్ధం పరిష్కరించ గలదు.

బాధ్యులెవరు?

— చిన్నకోట సుశీలాదేవి —



రంగు రంగుల తోరణాలతోనూ, రకరకాల బల్బులతోనూ, స్కూలు ఆవరణ వెలిగిపోతోంది! ఆ ఆవరణలో ఒక ప్రక్కగా అందంగా అలంకరించబడిన వేదిక మీద—మైక్ ముందు నిలబడి ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ ఆవేశంతో వుపన్యాసం చెప్తోంది.

ఆ వేదిక ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని సుజాత ఆవిడ చెప్పే విషయాల్ని జాగ్రత్తగా వింటోంది. సుజాత ఆ స్కూల్లో పనిచేస్తున్న ఇంగ్లీషు టీచరు.

“పిల్లలు వుత్తమ పౌరులుగా రూపొందాలంటే వారికి సరైన వాతావరణం కల్పించాలి! కేవలం పుట్టుకను బట్టి మనిషి గొప్పవాడు కాడు. ఆ గొప్పతనం పూర్తిగా అతడు పెరిగే పరిస్థితుల మీద ఆధారపడి వుంటుంది. ఒక వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా రూపొందించేవి విద్య, పోషణ, శిక్షణ! పిల్లలకు సక్రమ శిక్షణ ఇచ్చి, మంచి గృహవసతులు కల్పించినట్లైతే ప్రతి బాలుడూ వుత్తమ పౌరుడిగా తయారవుతాడు. ఆ పరిస్థితులే బాగుండకపోతే ఆ బాలుడు ఎంతటి దుర్మార్గుడయినా, అవడానికి అవకాశం వుంది.

ఇక్కడున్న తల్లిదండ్రులకు నేను ముఖ్యంగా చెప్పేదేమిటంటే — పిల్లలు పెరిగే మొక్కల్లాంటి వారు. ఏ చిన్న గాలికైనా వంగిపోతారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు బాగా పెరగడానికి తగిన వాతావరణం కల్పించాలి.”

ఆవిడ మాటలు వింటోన్న సుజాతకు రాము జ్ఞాపకం వచ్చాడు.

రాము సుజాత పక్కింట్లో వుంటాడు. రాము తండ్రి ఏదో చిన్నకంపెనీలో గుమాస్తా. అతడికి నలుగురు పిల్లలు. రాము పెద్దవాడు, పదేళ్లుంటాయి.

రాము తండ్రి రోజూ తాగొచ్చి నానారభస చేస్తుంటాడు. ఆ గొడవ భరించలేక ఒక రోజు సుజాత అతడిని అడిగింది—

“రోజూ తాగుతారెందుకండీ! ఆరోగ్యం దెబ్బతింటుంది కదా, మానెయ్యకూడదూ!”

దాని కతడు ఒక వెర్రినవ్వు నవ్వి —

“మానలేనమ్మా! సరదాగా మొదలెట్టింది వ్యసనంగా మారింది! ఏం చెయ్యను!”, అన్నాడు.

ఆ మాటలకి అతని మీద జాలిపడాలో, కోపగించుకోవాలో తెలీలేదు సుజాతకి.

రాము ప్రక్కవీధిలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో అయిదోక్లాసు చదువుతున్నాడు.

సాయంత్రం స్కూలునుండి రాగానే పుస్తకాల సంచీ ఇంట్లో పడేసి సుజాత దగ్గరకు పరిగెట్టుకు వస్తాడు సుజాత అప్పుడే స్కూలు నుండి వచ్చి వంట ప్రయత్నంలో వుండేది రాముతో కబుర్లు చెప్తూ వంట పూర్తి చేస్తుంది

రాము ఎక్కువగా తమ ఇంటి విషయాలే చెప్తుంటాడు. వాడికి తల్లి, తమ్ముడు, చెల్లెళ్ళంటే ఎంతో ప్రేమ! తండ్రి పేరెత్తితే వాలు మండిపడతాడు!

"టీచర్! మా క్లాసు పిల్లలందరూ అమ్మా నాన్నలతో షికారు వెడుతుంటారు. కానీ నే నలా ఒక్కసారీ వెళ్లలేదండి! కనీసం మా నాన్న ఒక్కసారికూడా మాతో నవ్వుతూ మాటా డుట లేదండి! మా నాన్న, అందరి నాన్నల్లా ఎందుకు వుండడండీ!"

పదేళ్ళ రామూ అమాయకంగా అడుగుతుంటే సుజాత హృదయం ద్రవించిపోయేది.

ఒక్కోరోజు రాము ఏడుస్తూ వచ్చేవాడు — వచ్చి — "టీచర్! ఈ మధ్య అమ్మ కూడా నాతో సరిగ్గా మాట్లాడ్డం లేదండీ, మేము కనిపిస్తే చాలు తిడ్తోంది!" అనేవాడు.

భర్త త్రాగుడు — ఇంట్లో దారిద్ర్యం — పిల్లల ఆకలి ఏడ్పులు— ఏ తల్లైనా ఎలా భరించగలదు? తనలోని కోపాన్ని, బాధని, ఎదురుగా కన్పిస్తున్న పిల్లలపై చూపుతుంది. అది సహజం. ఆవిడ స్థితికి జాలిపడింది సుజాత.

ఏడుస్తున్న రాముని దగ్గరకు తీసుకుని, ఏవో ఓదార్పు మాటలు చెప్పేది.

సాధారణంగా రామూ వయసు పిల్లలు ఆటలంటే ఎక్కువ ఇష్టం చూపుతారు కానీ రామూకు చదువంటే ఆసక్తి ఎక్కువ. ఎప్పుడూ పుస్తకాలు ముందేసుకుని చదువుకుంటూ వుంటాడు.

రాము బాధలు—అతడికి చదువుమీద ఉన్న ఆసక్తి గమనించి —

"రామూ! నువ్వు నా దగ్గర వుండిపోకూడదూ! హాయిగా చదువుకుందువు గాని!" అని అడిగింది సుజాత!

రాము తల అడ్డంగా తిప్పుతూ—

"వుహుఁ రాను టీచర్! నేను వచ్చేస్తే, అమ్మనీ, తమ్ముడినీ, చెల్లెళ్లను ఎవరు చూస్తారు! నేను బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం చేసి వాళ్ళకు కడుపు నిండా అన్నం పెడ్తాను! మంచి మంచి బట్టలు కొనిస్తాను!" అన్నాడు.

ఆ వయసుకే వాడికున్న ఆలోచనలు సుజాతకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. వాడి కోరికలు తీర్చమని మనసులో భగవంతుడిని ప్రార్థించేది

"మీటింగయిపోయింది సుజాత గారూ, ఇంకా కూర్చున్నారేమిటి?"

కొలీగ్ మాటలకి ఈ లోకంలోకి వచ్చింది సుజాత. మెల్లగా లేచి హ్యాండ్ బ్యాగ్ పుచ్చుకుని ఇంటిదారి పట్టింది!

* * *

సూర్యుడు పశ్చిమ సముద్రంలోకి క్రుంగిపోతున్నాడు!

చీకటి తెరలు లోకాన్ని కప్పేస్తున్నాయి!

తమ ఇంటి అరుగు మీద రామూ మోకాళ్లపై తలవాల్చి కూర్చున్నాడు.

రాముకి చీకటంటే భయం.

రోజూ సాయంత్రం వేళ—

అరుగుమీద కూర్చుని—

జారిపోతున్న వెలుగునీ—

ముసురుకుంటున్న చీకటినీ చూస్తూ భయపడిపోతుంటాడు!

"దేవుడా! చీకటి పడకుండా చెయ్యి!" అంటూ ప్రార్థిస్తుంటాడు.

చీకటి పడి రాత్రి అయితే... రాక్షసుడు లాటి నాన్న వస్తాడు! ఇల్లంతా చిందులు త్రొక్కుతూ రంకెలు వేస్తాడు! అడ్డంవచ్చిన పిల్లల్ని చావబాదేస్తాడు!

అన్నం, కూరలూ వండలేదని అమ్మని చచ్చేట్టు కొడతాడు.

ఇంట్లో ఏం తేందే అమ్మ మాత్రం ఎలా వండుతుంది? కానీ నాన్న అదేం తెలుసుకోకుండా అందర్నీ తిడ్తాడు, కొడ్తాడు! అలా అందర్నీ తిట్టో, కొట్టో అలసిపోయి మంచం మీద పడి గుర్రుపెట్టి నిద్రపోతాడు!

ఆ తర్వాత తెల్లారి లేచి మళ్లీ ఎక్కడికో వెళ్లి పోతాడు!

రామూకి జ్ఞానం వచ్చినప్పటినుండి రోజూ జరుగుతోన్న గొడవే ఇది!

తండ్రి అలా కొట్టి వెళి పోయాక తల్లి రామూని దగ్గరకు తీసుకుని ఏడుస్తూ—

"నాయనా! రామూ! నేని బాధలు భరించలేకుండా వున్నానురా! నువ్వు త్వరగా పెద్దవాడివై, బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం చెయ్యాలి! నా కష్టాలు తీర్చాలిరా!" అనేది.

తల్లి ఏడుపు చూసి రామూ కూడా ఏడ్చేవాడు. తండ్రిమీద విపరీతమైన కోపం వచ్చేది.

కాని తండ్రిని ఏం చెయ్యగలడు?

అమ్మ చెప్పినట్లు బాగా చదవాలి. పెద్ద ఉద్యోగం చేసి ఎంతో డబ్బు సంపాదించి అమ్మ బాధలు తీర్చాలి, అనుకునేవాడు.

అందుకే ఒక్కరోజు కూడా మానకుండా స్కూలుకి వెళ్లేవాడు. ఆకలితో కడుపు మండుతున్నా— చదివేవాడు. కిర్సనాయిలు లేని రోజున వీధిలైటు క్రింద కూర్చుని చదివేవాడు.

"రామూ!"

రామూ తలెత్తి చూశాడు!


సుజాత రామూ దగ్గరికి వచ్చింది.

"రామూ! అలా వున్నావే!" తలమీద చెయ్యివేసి ఆప్యాయంగా అడిగింది.

రాము కళ్లవెంట నీళ్లు జలజలా రాలాయి.

"అమ్మకి జొరం!" అన్నాడు దుఃఖాన్ని ఆపుకుంటూ. సుజాత కరిగి పోయింది.

మీ హెయిర్ ఆయిల్ కంపెనీ అభివృద్ధి చేయడానికి గాను సేల్స్ రిప్రెజెంటేటివ్ పోస్ట్‌కి ఇంటర్వ్యూకొచ్చాను సార్!!!



"ఎప్పటి నుండి!"

"నిన్నటి నుండి! అంతేకాదు టీచర్! రాత్రి నుండి తమ్ముడూ, చెల్లెళ్ళు ఏం తినలేదు. వాళ్ళు ఆకలికి ఏడుస్తోంటే అమ్మ కర్రతో కొట్టింది!"

మోకాళ్ళమీద తల పెట్టుకుని ఏడ్చాడు.

"రామూ! వూరుకో! ఏడవకు!" ఓదార్చింది సుజాత.

రామూ తలెత్తి "టీచర్! మీ ఇంట్లో నాకేవన్నా పనిప్పించండి. చేస్తాను!" అన్నాడు.

"రామూ!"

"అవును టీచర్! నాన్న డబ్బులివ్వడు! ఇంట్లో ఏం లేవు. తమ్ముడూ, చెల్లెళ్ళూ ఆకలికి ఏడుస్తూంటే చూడలేకుండావున్నాను. అమ్మకి జ్వరం మందిప్పించాలి టీచర్! మీ రేపని చెప్తే అది చేస్తాను" అంటూ ప్రాధేయ పడ్డాడు.

"రామూ! అలాగే చేద్దువుగానీ! ముందిది తీసుకో!" అంటూ బ్యాగ్‌లో నుండి పది రూపాయల నోటు తీసి ఇవ్వబోయింది!

"వద్దు టీచర్! పనిచేశాకే తీసుకుంటా"

"ఫర్వాలేదు! అడ్వాన్సు ఇస్తున్నా తీసుకో! అమ్మకి మందుకొను" అంది బలవంతం చేస్తూ.

రామూ తల అడ్డంగా తిప్పాడు.

"వద్దు టీచర్! పని చేశాకే ఇవ్వండి!"

రామూ ఆత్మాభిమానానికి ముగ్ధురాలైంది సుజాత.

"సరే! పని చెప్తారా!" అంది

రామూ సంతోషంగా ఆమె వెంట వెళ్ళాడు!

పని ఇస్తానందేగాని రామూకి చెప్పదగ్గ పనేం కనబడలేదు. కానీ రామూని ఏదో విధంగా ఆదుకోవాలి. ఊరికే ఇస్తే డబ్బు

బాధ్యులెవరు?

తీసుకోడు గదా!

ఆలోచించి– తన ఇంటి ముందున్న మొక్కలకు నీళ్ళు పోయడం– బజారు నుండి సరుకులు తెచ్చి పెట్టడం రామూ పనులుగా కేటాయించింది

రామూ వుత్సాహంగా చెయ్యసాగాడు.

సుజాత దగ్గర పని చేస్తున్నా రామూ చదువుకునిగాని పడుకునేవాడు కాడు! ఇప్పటి వరకూ పుస్తకాలు అరువు తెచ్చుకుని చదువుకుంటున్నాడు. స్వంతంగా పుస్తకాలు కొనుక్కోవాలని కొద్దికొద్దిగా డబ్బులు కూడబెడుతున్నాడు.

* * *

ఒకరోజు వుదయాన...

ఏవో బిగ్గరగా అరుపులు వినిపిస్తోంటే రామూకి మెలకువ వచ్చింది.

కళ్ళు తెరిచాడు

ఎదుటి దృశ్యం చూసి తెల్లబోయాడు.

వారం రోజుల తర్వాత– ఇంటి కొచ్చిన తండ్రి తల్లి చెయ్యి పుచ్చుకుని మంచం మీద నుండి క్రిందికి ఈడుస్తున్నాడు.

తల్లి బిగ్గరగా అరుస్తోంది!

"ఆ డబ్బులు తీసుకోకు అవి రామూ కష్టపడి పనిచేసి సంపాదించుకొన్నవి. నువ్వు సంపాదించి వాళ్ళకు పెట్టాలిసింది పోయి వాడుసంపాయించుకొస్తే అవితీసుకుంటావా? సిగ్గులేదూ!"

"ఏంకూశావ్! ఇన్నాళ్ళూ ఎవడు సంపాదించాడే! నీ బాబు ఇచ్చాడా! నా ఇష్టం! తీసుకుంటా! మొగుడిని–నన్నే ఎదిరిస్తావా!" అంటూ భార్యని వంగదీసి దభీ దభీ మని కొట్టసాగాడు.

"అయ్యో బాబోయ్! చంపేస్తున్నాడు! నాయనా రామూ చచ్చిపోతున్నానురా" తల్లి ఏడుస్తోంది

తను దాచుకున్న డబ్బు తీసుకున్నా బాధ కలగలేదు రామూకి

కానీ తల్లిని అలా కొడ్తోంటే చూడలేక పోయాడు

తండ్రి మీద విపరీతమైన కోపం వచ్చింది.

ఏదైనా చెయ్యాలి–

తండ్రి బారినుండి తల్లిని రక్షించాలి!

ఎలా! ఎలా!

ధైర్యంచేసి తండ్రి దగ్గరకెళ్ళి అతని చెయ్యి పుచ్చుకుని వెనక్కి లాగాడు

కానీ తండ్రి విదిలించేశాడు!

ఆ విసురుకు దూరంగా వెళ్ళి పడ్డాడు రాము.

పిల్లలు ఏడుస్తున్నారు.

తండ్రి తల్లిని ఎడాపెడా బాదేస్తున్నాడు.

తల్లి ఏడుస్తోంది.

రామూ హృదయం బ్రద్దలవుతోంది.

విసురుగా లేచాడు

పిచ్చిగా అటూ, ఇటూ తిరుగుతూ వంటింట్లోకి వెళ్ళాడు ఎదురుగా రోకలి బండ కన్పించింది అది తెచ్చి తల్లిని కొడుతున్న తండ్రి నెత్తిమీద ఒక్కటి వేశాడు.

తండ్రి మొదలు నరికిన చెట్టులా కింద పడ్డాడు


మళ్ళీ తల మీద గట్టిగా కొట్టాడు.

తల రెండు చెక్కలైంది తండ్రి ఒక పెద్ద కేక పెట్టి ప్రాణం వదిలాడు


ఇల్లంతా రక్తం ఏరులా ప్రవహిస్తోంది.

రామూ కోసం కొన్న పుస్తకాలు చూపి అతడిని ఆశ్చర్యపరచాలని వచ్చిన సుజాత ఎదుటి దృశ్యం చూసి కొయ్యబారి పోయింది.

ఆ రక్తపు మడుగులో రామూ తండ్రి ...




Pond's
Dreamflower talc



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

దేవుని ప్రేమ

శరీరం ఆరోగ్యంగా దృఢంగా ఉండి లోకంలోని సుఖాలు అనుభవిస్తూ ఉన్నంత మాత్రాన మానవత్వం పరిపూర్ణం కాదు. పారమార్థిక బుద్ధి కూడా ఉండాలి దైవభక్తి కూడా ఉండాలి. దేవునిపై నిర్మలమైన భక్తి వుంటే, అతనికి మనపై ప్రేమ కలుగుతుంది. మన పనులు నెరవేరుతాయి. దేవుని మహత్యాన్ని గ్రహించగలిగినప్పడే యథార్థమైన భక్తి ఏర్పడుతుంది. ఆ దేవుని అవతార రూపాన్ని సామాన్య వ్యక్తిగా భావించకూడదు. అలా భావిస్తే ఆయన ప్రేమను సంపాదించలేము. ఈ విషయం మన పురాణేతిహాసాల వల్లనే గ్రహించవచ్చును.

ఉదాహరణకు మహాభారతాన్నే తీసుకొనవచ్చును. కౌరవ పాండవులకు యుద్ధం అనివార్యమయింది. అన్ని విషయాల్లోనూ పాండవబలం కంటె కౌరవబలం మెరుగ్గా ఉన్నది. పాండవుల సైన్యం కంటె నాలుగక్షవుహిణుల సైన్యం కౌరవులకు ఎక్కువ భీష్మ, ద్రోణ, కర్ణాది మహావీరులు వారి పక్షంలో ఉన్నారు. మితిమీరిన సంపద, వస్తు సమృద్ధి ఉన్నవి. తాము గెల్వగలమనే ధైర్య దుర్యోధనునికి ఉన్నది అయినా లాంఛన ప్రాయంగా శ్రీకృష్ణుని సహాయాన్ని అతడు కోరాడు. తాను వారి పక్షం వచ్చినా యుద్ధం చెయ్యననీ, తనకు బదులుగా సైన్యాన్ని పంపమంటే పంపులాననీ శ్రీకృష్ణుడన్నాడు. అతని ప్రభావాన్ని గుర్తించలేని దుర్యోధనుడు, యుద్ధంచేయని అతడు తన పక్షంచేరితే ప్రయోజనంలేదని తలచి, సైన్యాన్నే కోరాడు. అందువల్ల అతనికి సైన్య సహాయమే జరిగినది. పాండవులు అతని సహాయం కోరగా, తాను యుద్ధం చేయనన్నాడు. శ్రీకృష్ణుడు అవతార పురుషుడనీ, అతడు యుద్ధం చెయ్యకపోయినా తమ పక్షం ఉంటే చాలుననీ, తమ సైన్యం శత్రుసేనకంటె తక్కువగా ఉన్నా, అతని అనుగ్రహంవల్ల తమకు తప్పకుండా విజయం లభించగలదనీ వారి విశ్వాసం. అందువల్ల, అతని సాన్నిధ్యమే తమకు కావలెనని వారాతనిని అభ్యర్థించారు శ్రీకృష్ణుడు అర్జునుని రథ సారథ్యం నిర్వహించి, వారికి విజయం అనుగ్రహించాడు. భగవంతుని యెడల నిర్మలమైన భక్తి ఉండుటవల్లనే వారు అతని ప్రేమను చూరగొన్నారు. ★

బాధ్యులెవరు ?

చేతిలో బండ పుచ్చుకుని తండ్రి శవం వేపు వెర్రిచూపులు చూస్తున్న రామూ.

అది చూసి "ఎంత ఘోరం జరిగింది" అనుకుంది.

ఇరుగు పొరుగు మనుషులతో హాలు నిండిపోయింది.

సుజాత మెల్లగా రామూ దగ్గరికొచ్చి — బుజంమీద చెయ్యి వేసింది. రామూ ఈ లోకంలోకి వచ్చాడు.

సుజాతని చూస్తూనే—

"టీచర్ ! టీచర్ నాన్న...!" అంటూ సుజాతకి చుట్టుకుపోయాడు

"ఓరి నాయనోయ్ ! ఏంతపని చేశాడు వెలెడు లేడు, కన్నతండ్రిని కొట్టి చంపాడు. ఈ కాలపుపిల్లలు మరీ బరితెగించిపోయారు పోలీసుల్ని పిలిచి ఈ వెధవని పట్టివ్వండి ! లేకపోతే ఇంకెందరి ప్రాణాలు తీస్తాడో ఈ దుర్మార్గుడు !" ఎవరో అంటున్నారు.

సుజాత రామూని ఇంకా దగ్గరకు తీసుకుంది.

కొద్ది క్షణాలు గడిచాయి.

"పోలీసులు వస్తున్నారు. తప్పుకోండి, తప్పుకోండి" అన్న కేకలు విని సుజాత వులిక్కిపడింది

రామూ భయంగా సుజాతని గట్టిగా కౌగలించుకుని ఏడవసాగాడు

"టీచర్ ! టీచర్ ! నన్ను పోలీసులు పట్టుకెళ్తారా టీచర్ ! వద్దండీ ! నేను జైలు కెళ్ళను నేను బాగా చదువుకోవాలి ! పెద్ద వుద్యోగం చెయ్యాలి ! తమ్ముడికీ, చెల్లెళ్ళకూ బట్టలు కొనాలి ! అమ్మకి మందు కొనాలి ! టీచర్ ! నన్ను తీసుకెళ్ళొద్దని చెప్పండి టీచర్ ! మీరు చెప్పండి."

సుజాత గుండెలు పగిలిపోతున్నాయి. ఎలాగైనా రామూని రక్షించాలని వుంది.

"రామూ ! నీకేం భయం లేదు ! నేనున్నాను" అని చెప్పాలని వుంది.

కానీ ...

తను అలా రామూకి ధైర్యం చెప్పి — అతడిని కాపాడగలదాని

"రామూ హంతకుడు కాడండి!

అతడీ హత్య చేయడానికి గల కారణాలేమిటి ?

ఈ హత్యకు పురికొల్పిన పరిస్థితులేమిటి?

అతడెంతవరకూ బాధ్యుడు ?

ఆది ఆలోచించండి !" అని చెప్పాలని వుంది సుజాతకి !

గొంతెత్తి అరవాలని వుంది.

కానీ ఏం చెయ్యలేక పోయింది.

అప్పటికే పోలీసులు రామూని ఈడ్చుకుపోయారు

"రామూ !" అంటూ సుజాత కుప్పగా కూలిపోయింది !

అరణ్యరోదన

మిత్ర

జనరల్ పర్చేజెస్ కోసం ఆబిడ్సులో జనతా బజారుకి వెళ్లాను.

కావలసిన వస్తువులు షోకేసులో పరిశీలిస్తుంటే—

"బాగున్నారా" అంటూ సన్నని గొంతుతో ఎవరో పలకరించినట్టు అనిపించి అటువైపు తిరిగాను.

ప్రక్కన కాంచన నిలబడి నా వైపు చూస్తోంది.

చూపులు కలవగ నే—

తల వంచుకుని తలంబ్రాలు పోసుకునే వారం

కాని—అలా జరగలేదు.

ఈ అయిదేళ్ళ కాలంలో ఆమెకు నేను గానీ నాకు ఆమె గానీ కనపడటం జరగలేదు.

"బాగున్నాను. మీరు ఎలా వున్నారు" అన్నాను నేను నేంచూపులు చూస్తూనే.

జీవితంలో ఆమెను "మీరు" అని మొదటి సారిగా సంభోదించాను,

"మీరు" అన్న శబ్దంలో నీవు పరాయి దానివి అన్న భావం ఇమిడి వుంది. ఆ



ధైర్యంగా సూటిగా నా ముఖంలోకి చూడలేక ఆమె తల దించుకుంది.

ఆమె ముఖంలోకి చూసే సాహసం లేక తప్పు చేసిన వాడిలా నేనూ ఆమె ముందు తల దించుకున్నాను.

అంతా సవ్యంగా జరిగివుంటె అయిదేళ్ల కిందట ఆమె, నేను ఒకరి ముందు ఒకరు భావమే ఆమెను బాధించినట్టుంది— చివాలున తల ఎత్తి నా ముఖంలోకి చూసింది.

" ఇలా వున్నాను " అంది ఆమె తన ముఖంలో బలవంతాన చిరునవ్వు తెచ్చుకుని.

అప్పటికి ఇప్పటికి కాంచనలో చాలా మార్పు వచ్చింది. మానసికంగా ఎదిగినట్టు అనిపించింది.

"మీ నాన్నగారు బాగున్నారా" అన్నాను నేను ఆమె తండ్రి —రమణయ్యని గుర్తు తెచ్చుకుంటూ.

ఒకప్పుడు నేను అతడి చావు కోరేవాడిని.

"ఈ మధ్య బ్లడ్ ప్రెషర్ ఎక్కువ అయింది — అంత కులాసాగా లేరు" అంది కాంచన —

కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరుపెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకి టపాలో పంపాలి వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగాకాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

అరణ్యరోదన

తండ్రి ఆరోగ్యం గురించి ఆందోళన చెందినట్టుగా లేదు ఆమె సమాధానం.

* * *

అసలు ఆ మాట కొస్తే అతని గురించి ఎవరూ బాధపడ నక్కరలేదు.

రమణయ్యకి మా నాన్నగారికి ఎక్కడో దూరపు బంధుత్వం వుంది. అప్పట్లో తరమూ మా ఇంటికి వచ్చేవాడు.

ఇరుకుటుంబాల వారిదీ ఒకేవూరు కాక పోయినా, పని మీద మా వూరు వస్తే మా నాన్నగారిని పలకరించకుండా వెళ్ళేవాడు కాదు.

మనిషి మంచివాడే కానీ అతని తత్వం అదోరకంగా వుండేది

ఎంతసేపూ తన కుటుంబం ఎంత గొప్పదో చెబుతూ వుండేవాడు తమ వంశ మర్యాద, తమ సాంప్రదాయం ఉన్నతమైన వని, అది అవతలి వారు ఎక్కడ మరిచి పోతారో అన్నట్టు మాటి మాటికీ ఏదో సందర్భంలో గుర్తు తెస్తూ వుండేవాడు. అతనిలో గల ఆ గుణమే కొంప ముంచింది.

రమణయ్య కుటుంబం పెద్దది. నలుగురు ఆడపిల్లలు, ఒక్కడే కొడుకు.

తన తమ్ముడితో ఆస్తి పంచుకోగా తనకి మిగిలింది తక్కువ. ఆ తక్కువ ఆస్తితో ఇంత మందిని పోషించటం, అందునా తన వంశ గౌరవాల కోసం అధికంగా ఖర్చులు చేయటం వల్ల అప్పులు పాలు అయ్యాడు.

విచిత్రం ఏమంటె, ఈ విషయం అందరికీ తెలిసినా, ఎవరికీ తెలియదని రమణయ్య అపోహ పడుతూ వుండేవాడు.

కాలం గడుస్తుంటె ఆడపిల్లలు ఎదిగారు. వారితోపాటు అప్పులు కూడా పెరిగాయి.

ఆదాయం తగ్గిపోయింది — ఖర్చు పెరిగింది.

ఫలితం మరింత అప్పులు. అప్పులు గురించి పది మందికీ తెలిస్తే పరువు పోతుందని మరింతగా హోదా ప్రదర్శించటం.

ఆ రోజుల్లో అలా సాగించేవాడు.

సరిగ్గా ఆ కాలంలో —

నాకు జబల్‌పూరులో వుద్యోగం వచ్చింది.

వుద్యోగం వచ్చిన మరునాటి నుంచి పెళ్లి సంబంధాలు కూడా రాసాగాయి.

అయితే నేను వుద్యోగంలో ఇంకా స్థిరత్వం సాధించలేదు అందునా జబల్‌పూరు అంటె ఎంతో దూరంలో ఒంటరిగా వుంటున్నాను. అందువల్ల పెళ్ళికి నేను సిద్ధంగా లేను.

కానీ నా ఆలోచనలతో సంబంధం లేకుండా ఎందరో ఆడపెళ్లివారు వచ్చేవారు.

ఒకసారి నేను సెలవులో జబల్‌పూరు నుంచి ఇంటికి వచ్చిన సమయంలో —

రమణయ్య, ఆయన భార్య జానకమ్మ మా ఇంటికి వచ్చారు.

రమణయ్య తన మామూలు ధోరణిలో తన గొప్పతనం ఎంతప్రదర్శించినా, జానకమ్మ మాత్రం తమకూతురు కాంచనని పెళ్ళి చేసు కోవలసిందిగా నన్ను బతిమి లాడింది

తమ కుటుంబం ఆర్థికంగా చితికిపోయిం దని, ఈస్థితిలో పెద్దకట్నాలు ఇచ్చి నలుగురి కూతుళ్ళు పెళ్ళి చేయటం కష్టం కాబట్టి, కాంచన్ని పెళ్ళి చేసుకొని తమని ఆదుకొమ్మని ప్రార్థించింది. అంతేకాక దిగజారిపోతున్న తమ కుటుంబ పరిస్థితి చెప్పుకుని కళ నీళ్ళు పెట్టుకుంది

ఆమె మొహం చూసిం తరువాత మరో సమాధానం చెప్పలేకపోయాను నేను ఇవాళ కాకపోతే, తరువాతఅయినా పెళ్ళిచేసుకోవాలి. అలాంటప్పుడు కాంచనని మాత్రం ఎందుకు చేసుకోకూడదు ?

కాంచనని పెళ్లిచేసుకుని జానకమ్మ గారిని ఆదుకోవటం కనీస ధర్మం అనిపించింది

కానీ ఉద్యోగంలో సెటిల్ అయి తెలుగు దేశంకి ట్రాన్స్‌ఫర్ అయ్యేవరకు పెళ్ళిచేసు కోవటం వీలుపడదని, అందుకు మరోరెండేళ్ళ కాలం గడువు కావాలని అడిగాను.

అన్నిటికీ సరే అంది ఆమె.

ఇందుకు నా తల్లి దండ్రులు కూడా అంగీకరించారు తిరిగి నేను జబల్‌పూరు వెళ్ళాను.

అయితే కాంచన ఎలాగూ నా కాబోయే భార్య అన్న ఆలోచనతో—

ఆమెకు చినచిన్న వస్తువులు ప్రేమతో పంపే వాడిని. ఆమెకూడా తండ్రి తరఫున తానే నాకు లెటర్సు వ్రాసేది రోజులు గడుస్తుంటె మేమిద్దరం మానసికంగా దగ్గర కాసాగాము.

ఈ మధ్య కాలంలో ఓ విచిత్రం జరిగింది.

రమణయ్య గారి ఏకైక పుత్రుడు సారధి బి. ఏ పాసు అయి ఉద్యోగాన్వేషణలో ఉండేవాడు.

అయితే సారధి కూడా ఎంతసేపూ గొప్పలు పోతూ, తన వంశములోనూ, తనపుట్టుకలోనూ, తన తెలివితేటలలోనూ ప్రత్యేకత వున్నట్టు కబుర్లు చెబుతూ ఆ విద్యలో తండ్రికి తగిన తనయుడు అనిపించుకున్నాడు.

అతనకి చిన్నచిన్న ఉద్యోగావకాశాలు ఎన్ని వచ్చినా కాదని, పెద్ద పెద్ద పదవులు తనని చూసి రావాలనుకునేవాడు

అలా ఉద్యోగాన్వేషణలో సారధి ఒకసారి కాంతారావు గారనే పెద్ద ఆఫీసరును కలుసుకున్నాడు.

ఆ కాంతారావు గారికి అందరూ ఆడపిల్లలేట

ఆయన తన వద్దకి ఉద్యోగంకోసం వచ్చిన వాళ్ళలో నచ్చిన వాడికి, తనకూతురును పెళ్లి చేసుకుంటే ఉద్యోగం వేయించేవాడట ఇక ఆయన అల్లుడికి ఇచ్చేకట్నం అదే

సారధి కూడా అలా ఆయన కూతురు మెడలో తాళికట్టి ఉద్యోగం తెచ్చుకున్నాడు.

కానీ, కొడుక్కి కట్నం రానందుకు ఒక ప్రక్క బాధ పడినా, పెద్ద ఆఫీసరుతో వియ్యం అందినందుకు, తద్వారా తన హోదా పెరిగినట్లు రమణయ్య మహా ఆనందించాడు.

అయితే ఆడవారి ఖర్చులు, మగవారి ఖర్చులు అన్నీ భరించి ఘనంగా పెళ్ళిచేసాడు. ఫలితంగా రమణయ్యకి మళ్ళీ అప్పులు.

* * *

"మీ అన్నయ్య ఎక్కడ వుంటున్నాడు" అన్నాను.

"ఇక్కడే సనత్ నగర్‌లో!'

"పిల్లలా— ?"

"ఇద్దరు ఒకబ్బాయి, ఒకమ్మాయి"

* * *

కాంచనకి నాకు ముఖాముఖిగా ఎక్కువ మాటలు లేకపోయినా, ఉత్తరాలద్వారా ఆమె నాకు మానసికంగా చాలా దగ్గరయింది

అప్పట్లో కాంచన హైస్కూలు చదువు ముగించి ఇంటి వద్ద ఖాళీగా వుండేది.

ఒక సారి ఆమె నాకు వ్రాసిన ఉత్తరం చివర పెన్నుతో ఫామిలీ ప్లానింగ్ వారిబొమ్మ లేసి, 'మనకి ఇద్దరు పిల్లలు చాలు' అని తన అభిరుచి తెలిపింది.

* * *

"మరి మీకు పిల్లలు ఎంతమంది" అంది కాంచన. గొంతు ఎండిపోయినట్లు, మాటలు దిగమింగుతున్నట్టు, అడగకూడని మాటలు అడుగుతున్నటు ఏదోలావుంది ఆమె స్వరం.

నేను జవాబు చెప్ప కుండా రెండు అడుగులు వేసి కూల్‌డ్రింక్ కౌంటరు చేరుకున్నాను

ఆమె మౌనంగా నన్ను అనుసరించింది

రెండు "నోవా" అందుకుని ఒకటి ఆమెకు అందించాను.

ఆమె బాటిలు అందుకునే టప్పుడు తన చేతివేళ్ళు నన్ను తాకకుండా జాగ్రత్త పడింది.

"ఒక పాప" అని జవాబు చెప్పాను.

"పేరు ?"

"కాంచన" అన్నాను ఆమె ముఖంలోకి చూస్తూ. ఆ మాటవిని కాంచన క్షణకాలం నివ్వెరపోయింది.

బాటిలు కౌంటరు మీద పెట్టే నెపంతో ఆమె అటువైపు తిరిగి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంది

నా పరిస్థితి అంతకంటె మెరుగ్గా లేదు.

* * *

సారధి పెళ్ళిరోజున—

పెళ్ళి అయిపోయింది.

భోజనాలు అయిపోయాయి.

కాంచనా, నేను అంత పెద్ద హాలులో చివరగా రెండుకుర్చీలు వేసుక్కూర్చున్నాము.

వేసవి! భుక్తాయాసం! దాహం!

నేను రెండు కూల్‌డ్రింకు తెచ్చి ఒకటి కాంచనకి అందించాను.

ఆమె నా వైపు చూస్తూ అజాగ్రత్తగా గొంతులో ఒకేసారి ఇంత చల్లటి పానీయం పంపుకుంది.

వెంటనే పొలమారి హైరాన పడింది.

అయిదు నిముషాలకి సర్దుకుంది.

"నా వైపు తరువాత చూడొచ్చు· ముందు బాటిలు గమనించు" అన్నాను నేను·

"రేపు తిరిగి మీరు జబల్‌పూరు వెళ్లిపోతారు" అంది కాంచన దిగులుగా.

"ఇంకొక సంవత్సర కాలం ఓపిక పడితే ఇటువైపుకి ట్రాన్సుఫరు అవుతుంది. తరువాత ఎప్పటికీ నీ ముందే వుంటాగా" అన్నాను.

అయితే సంవత్సర కాలంలో అనేకమైన మార్పులు వచ్చాయి.


సారధికి వుద్యోగం రావటంతో రమణయ్యకి ఆర్థిక ఇబ్బందులు తీరసాగాయి.

అంతేకాక, కాంతారావుగారి బంధుత్వంతో తన అంతస్తు, హోదా పెరిగినట్టు భావించి, గతంలోకంటె ఇప్పుడు మరింత డాంబికం ప్రదర్శించసాగాడు.

ఇది ఇలా వుండగా —

పూర్వ పరిచయం వల్లనో, రమణయ్య గారు—నాకు కాబోయే మామగారు అనో, నేను రమణ్యగారికి అనేక విషయాలలో చేదోడు వాదోడుగా వుంటూ వచ్చాను.

సారధి వుద్యోగరీత్యా పై వూరు వెళ్లటంతో, రమణయ్య అనారోగ్యంగా వున్నప్పుడు, నేను సెలవులలో స్వంత వూరు రావటం జరిగితే, వారి ఇంటి పనులు, పై పనులు నేనే స్వయంగా చేయసాగాను.



కూరగాయలతో చిట్కాలు !

* కాకరకాయ రక్తవృద్ధికి, పథ్యానికి వుపయోగపడుతుంది.

* బంగాళాదుంపల్లో గుడ్డు వల్ల లభించేటంత కేలరీలశక్తి లభిస్తుంది

* వంకాయలాంటి పీచులేని కూరలు అల్సర్లు వున్నవారికి బాగా పని చేస్తాయి.

* చర్మం ఆరోగ్యంగా వుండడానికి పచ్చి కూరలు చాలా అవసరం.

* వుబ్బసం వున్నవాళ్లకి శ్లేష్మాన్ని ఎక్కువ రానీయకుండా చేమదుంప కాపాడుతుంది.

* మూత్ర వ్యాధులకు, గుండె నీరసానికి బెండకాయ మంచిది.

* దుంపలు, కాయగూరలు వండుకునే టప్పుడు నీరు వార్చకుండా తింటే వాటిలో వున్న విటమిన్లు, పోషక పదార్థాలు మన శరీరానికి రక్షణ నిస్తాయి.

* చేమదుంప, కందదుంప కలిపితింటే కీళ్ళనొప్పులు, పోట్లు తగ్గుతాయి.

* లేత ఆనపకాయ రసం మర్దనచేసే అరికాళ్ళ మంటలు, అరచేతుల మంటలు తగ్గుతాయి.

* విటమిన్ 'ఏ' లోపం వున్నవారు క్యారెట్,తోటకూర తింటే మంచిది

* దొండకాయ కూర వండుకునే టప్పుడు, ఆ ముక్కల్లో వుప్పు వేసి గట్టిగా పిండేస్తే అందులో జిగురుగా వున్న ద్రవం పోతుంది. ఆ ద్రవం పోయిన కూర వంటికి మంచిది.

– సేకరణ : డి. సుధాలహరి

అరణ్యరోదన

అయితే నేను కేవలం నా సన్నిహిత కుటుంబానికి సహాయపడుతున్నట్టు భావించే వాడిని కానీ ఆ ఇంటికి కాబోయే అల్లుడినని దర్జాపోయే వాడిని కాదు.

రమణయ్య నా ఆంతర్యం గ్రహించకపోగా తనకి నే నొక ఇంటి నౌకరుగా అగుపించ సాగాను.

అల్లుడంటె అందనంత ఎత్తులో కూర్చుని, హోదా ప్రదర్శిస్తూ వుంటేనే అల్లుడు కానీ, ఇంట్లోనూ పొలంలోనూ తిరుగుతూవుండేవాడు అల్లుడెలా అవుతాడు?

క్రమంగా ఆయనకి నాలో అల్లుడి లక్షణాల కంటె ఇంటి నౌకరు లక్షణాలు కనపడసాగాయి.

అందుకు తగినట్టు కాంతారావుగారి అధికార హోదా తనే అందిపుచ్చుకుని, వూళ్లోవారి చెప్పుడు మాటలు విని, తన కూతుళ్ళకి ఎంతో పెద్ద ఎత్తున చాలా మంచి సంబంధాలు తీసుకురాగలననే నిర్ణయానికి వచ్చాడు

నేను జబల్‌పూరు నుంచి తిరిగి వచ్చి పెళ్లికి ముహూర్తం పెట్టించమని కబురు పెడితే– అనవసరమైన జాప్యం చేయటం మొదలుపెట్టాడు

ఒకరోజున నేను స్వయంగా రమణయ్య దగ్గిరకు వెళ్లి అడిగితే - నన్ను వదిలించు కోవటం కోసం అనేక దుర్భాషలాడాడు. నేను గట్టిగా మాట్లాడేసరికి –

"నా పిల్లలు ముత్యాలు, నీ కంటె ఎన్నో రెట్లు గొప్ప సంబంధాలు తెచ్చి మా అమ్మాయిల పెళ్ళిళ్లు చేస్తాను – అసలు నీకు వేరే ఎక్కడా దిక్కులేక మా అమ్మాయి కోసం పాకులాడుతున్నావు" అని పదిమంది ముందు నన్ను అవమాన పరిచాడు

అయితే నేను అవమానం పొందినప్పటికీ, ఆయన మానసిక స్థితిని అర్థం చేసుకో సాగాను.

కేవలం డాబు దర్పంతో, కాంతారావుగారి బంధుత్వం వల్ల వచ్చిన గొప్పతనంతో, కనపడిన ప్రతివాడిని, నా ముందు నువ్వు ఎంత? అనే స్థితికి దిగజారిపోయాడు.

పరిస్థితి చెయ్యిజారి పోయింది.

అయినా ధైర్యం కోల్పోక –

"మనం వెళ్ళిపోయి పెళ్ళి చేసుకుందాం. ఎవరూ మనలను వేరు చెయ్యలేరు. పద" అన్నాను కాంచనతో ఒంటరిగా

"మిమ్మలను కాదంటున్నందుకు క్షమించండి నేను మీతో వచ్చెయ్యటంతో, మన పెళ్లి జరుగుతుంది కానీ నన్ను కని పెంచిన నా తండ్రి పరువు, ప్రతిష్ట పోదు అయిపోయాయని మంచం పట్టవచ్చు. అసలు మా వంశానికి ఇదొక మచ్చగా తయారు అయి, మా చెల్లెళ్ల పెళ్లికి అంతరాయం కలిగించ వచ్చు నన్ను క్షమించండి. మా నాన్న పెళ్లి జరిపించితె మీతో రావటానికి నేను సిద్ధమే. కానీ మరోలా కాదు" అంది కాంచన దృఢంగా.

* * *

ఆ తరువాత నా మనసు వికలం అయిపోయింది.

"ఒక మామూలు ఆడపిల్ల కోసం ఇంత దిగులు పడటం ఏమిటి? అంత మాటలు అన్న తరువాత ఇంకా ఆ పిల్ల కావాలంటా వేమిటి నువ్వు మగవాడివి. వాళ్లకు లేని బాధ నీకు ఎందుకు?' అని మా వాళ్లు నాకు వేరే పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

నాకు ఇది ఒక ఛాలెంజి అనిపించి పెళ్లికి ఒప్పుకున్నాను

* * *

"ఇప్పుడు మీరు మీ అన్నయ్యతో వుంటున్నారా" అన్నాను కాంచనతో.

"కాదు విడిగా వుంటున్నాము"

"అలా ఎందుకు ?"

"అన్నయ్య భార్య మాటలు విని, మా ఇంటికి డబ్బు పంపటం మానేసాడు. ఇల్లు గడవటం కష్టం అయిపోయింది మా నాన్న గారు జబ్బు మనిషి అయిపోయారు. బోలెడంత ఖర్చు ఇక్కడ నాకో ఉద్యోగం దొరికింది నేనే ప్రతినెలా కొంత డబ్బు ఇంటికి పంపుతున్నాను" అంది ఆమె నిర్వికారంగా

కౌంటరులో డబ్బు ఇచ్చి, ఒక బిస్కెట్ పాకెట్‌కొని, "మీ పాపకు ఇవ్వండి" అంటూ నా చేతికి అందించి, తను గబగబా నడిచి, తిరిగి నా వైపు చూడకుండా కాంచన వెళ్ళిపోయింది.

"ఒకసారి మా ఇంటికి రండి" అని నేను అనలేక పోయాను.

తను ఎక్కడ వుండేదీ ఆమె కూడా చెప్పలేదు ●


ఆటల పాటల బాలలకు
ఆటూ పోటూ ఎదురయితే...
జీవితంలో చీకటి వెలుగులు ప్రతి ఒక్కరికీ మామూలే.
అయితే చీకటిని తగ్గించటం ఎంతో మంచిది వారికి.
దాని కోసం వారు ఆరోగ్యవంతంగా ఉండటం అవసరం.
దాని కోసమే హార్లిక్స్.
హార్లిక్స్ అంటే ప్రతినిత్యం ఆరోగ్యంగా ఉండటం అన్నమాట.
అందువల్లనే కోట్లాది మంది 100కు పైగా సంవత్సరాల నుంచి హార్లిక్స్ సుగుణాలను విశ్వసిస్తున్నారు.
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డాక్టర్లంతా ఆరోగ్య సంరక్షణకు హార్లిక్స్ ఆదర్శప్రాయమైనదని సిఫారసు చేశారు.
అంతే ఆశ్చర్యం లేదు. హార్లిక్స్‌లో ఉన్న విలువైన, స్వచ్ఛమైన పోషక పదార్థాలను, వాటి మంచి గుణాలను కాపాడే విధంగా, తేలికగా జీర్ణమయే విధంగా అద్భుతమైన పద్ధతిలో మిశ్రమం చేశారు.
హార్లిక్స్ మీ కుటుంబ జీవితంలో భాగంగా ఉండేట్టు చూచుకోండి.
మీ కుటుంబ సభ్యులందరికీ కావలసిన శక్తినంతా సమకూరుస్తుంది.
Horlicks
THE IDEAL FOOD DRINK
మంచి పుష్టికరమైనది
HTD-HMM-7536

దాంపత్య సంగీతం

సీరియల్

శ్రీమతి కళ్యాణీ సోమరాజ్

ఇంతలో పోలీస్ జీప్ ఆగిన శబ్దం విన్పించింది ఈమధ్య అస్తమానం వీళ్ళ రాకపోకలు ఎక్కువైయ్యాయి ఇంతలో 'నాన్న' అన్న పిలుపు, కుమార్ నేను ఒక్కసారి పరిగెత్తుకెళ్ళాం.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేతుల్లోంచి కుమార్ చేతుల్లోకి దూకుతోంది దివ్య. మూడు రోజులనాడు ఏ గౌనుతో వుందో అదే గౌను మాసిపోయి వంటిమీద వేళ్ళాడుతోంది జుట్టంతా రేగి, కాళ్ళు చేతులు మట్టిలో పొర్లాడినట్లున్నాయి కుమార్‌ని గట్టిగా హత్తుకొని బుజంమీద తలవాల్చి పడుకుంది దివ్య.

"సార్. ఈరోజు హార్బర్ వైపు వెళుతుంటే, ఆ పక్కనే వున్న గుడిసెల దగ్గర ఈ పాప ఏడుస్తూ కన్పించింది. పాపని మీరిచ్చిన ఫోటోని పోల్చి చూసి అనుమానం వచ్చి దిగి వెళ్ళాము. ఇంతలో ఎవడో గుడెసలోనుంచి గబగబ వచ్చి పాపని లాక్కుని వెళుతుండటం గమనించి, వాడిని పట్టుకొని నాలుగు తన్నితే అసలు విషయం బయట పడింది "ఆరోజు రాత్రి వాడు రిక్షా తొక్కుకుంటూ వస్తుంటే పాప ఒక్కతీ రోడ్డు దగ్గర నుంచుని వుందట. ఎవరు చుట్టుప్రక్కల కన్పించ లేదుట పాప ముద్దుగా వుంది. ఎవరికైనా అమ్మితే మంచి డబ్బు వస్తుందని పట్టుకెళ్ళానని వున్నదున్నట్లు చెప్పాడు."

"చాలా థాంక్స్ సార్. మీకు ఆజన్మాంతం కృతజ్ఞుడను, నా ప్రాణం కంటె విలువైనదాన్ని నాకు తిరిగి అప్పగించారు." అంటూ కుమార్ అతని చేయి కరచాలనం చేసి వదిలాడు.

"మీరు ఒకసారి స్టేషన్‌కొచ్చి పాప దొరికి నట్లు స్టేట్‌మెంట్ ఇవ్వాలి."

"అలాగే తప్పకుండాను."

అతను మాకు ఒకసారి విష్ చేసి వెళ్ళిపోయాడు. దివ్యను తీసుకుందామని మనసులో జరుగుతున్న అలజడిని బలవంతాన నిగ్రహించుకున్నాను. కుమార్ దాన్ని నిముషం కూడ వదిలేలాలేదు.

(గత సంచిక తరువాయి)

నేను కొంచెం నిరాశగా, వంటింట్లోకి వెళ్ళి దివ్యకి స్నానానికి నీళ్ళు కాచి సిద్ధం చేసాను.

కుమార్ తనే దివ్యకు స్నానం చేయించాడు వేడి వేడి అన్నంలో పప్పు నెయ్యి కలిపి ఎత్తుకొని తానే తినిపించాడు. దివ్య అన్నం తింటుండగా సొమ్మసిల్లినట్లు నిద్రపోయింది.

నేను ఇదంతా పరాయిదానిలా, ఒక ప్రేక్షకురాలిలా చూస్తూ నుంచున్నాను.

కుమార్, దివ్యకు నేను తల్లిని' అన్న విషయం పూర్తిగా మరిచిపోయినట్లున్నాడు

13

నాలుగు రోజుల తరువాత ఆ రోజు హాస్పిటల్‌కి బయలుదేరాను. మనసు దివ్యను విడిచి పెట్టలేక పోయినా తప్పదు, ఉద్యోగంలో చేరాక నా డ్యూటీ నేను సక్రమంగా చేయాలి. అయితే ఆ రోజు అన్యమనస్కంగానే కేసెస్ చూసాను. చాలా ఆత్రుతగా రోజు కంటే త్వరగా ఇంటికి చేరిన నాకు ఇంటి తాళం నన్ను వెక్కిరించింది. తాళంతీసి శూన్యంగా వున్న ఇంట్లోకి ప్రవేశించాను.

బహుశ కుమార్ ఏదైనా సర్జికల్ కేసుండి, దివ్యను కూడా నర్సింహోమ్‌కి తీసుకెళ్లి వుంటాడను కున్నాను. గబగబ లేచి స్నానంచేసి వంటచేసి వాళ్ళరాక కోసం ఎదురు చూడసాగాను. ఆ రోజు వచ్చిన పేషెంట్స్‌ని చూసి ప్రిస్క్రిప్షన్ వ్రాసి పంపాను.

ఆ రాత్రి వారిద్దరూ రానేలేదు మరునాడు హాస్పిటల్‌కి శెలవ పెట్టడం ఇష్టంలేక వెళ్ళాను.

సాయంకాలం నేను ఇంటికొచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచే వున్నాయి. కుమార్ ముందు గదిలో కూర్చుని పేపర్ చదువుకుంటున్నాడు.

నాచూపులు ఒక్కసారి దివ్యకోసం గాలించాయి. లోపల వుందేమో అనుకుని ఇల్లంతా వెతికాను. కాని దివ్య ఎక్కడా కన్పించలేదు. నా కర్థం కాలేదు.

"దివ్యా! దివ్యా!" అని పిలిచాను

"దివ్య రాలేదు" అన్నాడు కుమార్ శాంతంగా

"అంటే" అర్థంగాక అడిగాను

"చీటి చూసుకోలేదా వ్రాసి టేబుల్‌మీద పెట్టానే నేను, దివ్య విజయనగరం అన్నయ్యగారింటి కెళుతున్నట్లు."

"నాకా చీటి సంగతి తెలియదు ముందిది చెప్పండి దివ్యను ఎందుకు తీసుకెళ్ళారు? అక్కడ ఎందుకు వదిలేసి వచ్చారు?"

"దానిక్షేమంకోరి"

"ఇక్కడ దాని క్షేమానికేం లోటు జరిగింది?"

"మొన్న జరిగిన సంఘటన మర్చిపోయావా!"

ఓహో అదన్నమాట అతని ఉద్దేశ్యం

"అయితే కేవలం నా నిర్లక్ష్యం వల్లనవే అది తప్పిపోయిందనా ఏమిటి నీ ఉద్దేశ్యం ఒక్కసారి చెప్పు కుమార్!"

కుమార్ ఒక్క నిముషం ఏమి మాట్లాడలేదు

"నీ నిర్లక్ష్యమో, నా నిర్లక్ష్యమో ముందు ముందు అలాటి భయంకర సంఘటనలు జరగ కూడదు దాన్ని కంటికి రెప్పలా చూసే మనిషి కావాలి ఆ తీరుబడి మనిద్దరికీ లేదు అదేం పరాయిచోట లేదు. వదిన తల్లిలానే చూసుకోగలదు ఆ నమ్మకంతోనే అక్కడ వదిలేసి వచ్చింది అది అక్కడుండటంవలన నీకు రెస్ట్‌గా వుంటుంది, నీ చదువుకి విఘ్నం వుండదు..."

"ఆహా నా చదువన్నా, నేనన్నా నీకెంతఅపేక్ష ఇదంతా నువ్వు ఎందుకు చేస్తున్నావో తెలుసుకో లేనంత వెర్రిదాన్ని కాదు. నన్ను హింస పెట్టటానికి ఇదొక మార్గం అనుకున్నావ్! దివ్యను నేను నవమాసాలు మోసి కన్నానని, దానికి తల్లినన్న విషయం కూడ మరచిపోయావ్.." నా మాటలు పూర్తికాకుండానే, అతనొక్కసారి అసహనంగా చూసాడు.

"అవును తల్లివే. ఒక్కసారి గుర్తు తెచ్చుకో అప్పుడేమన్నావో. నువ్వు ఆనాడు వదిలించుకుందా మన్న ఆ రూపమే ఈ దివ్య. చిన్నప్పటినుంచి దాన్ని పెంచే బాధ్యత నీకంటే నేనే వహించాను. ఆ బాధ్యత తోనే ఈ నిర్ణయానికి వచ్చాను. దివ్య ఎడబాటుకి నీకంటే ఎక్కువ బాధ పడుతున్నవాడిని నేను నిన్ను అడగలేదు అది నా తప్పే దానికి క్షమించు."

"క్షమించు. ఎంతో తేలిగ్గా అనగలిగే మాట అది. నువ్వు నామీద నింద మోపావు కాబట్టి నా సమాధానం విను. దివ్య పుట్టక మునుపు నేనేదో అన్నాను. కాని దాన్ని చూసాక తల్లిగా పరిపూర్ణమైన ఆనందం అనుభవించాను. దాన్నేనాడు

జరిగిన కథ – 7 : స్వాతి, కుమార్ వివాహం చేసుకొని విశాఖపట్నంలో కాపురం పెడ్తారు. స్వాతి ఎం బి. బి. యస్. ఫస్ట్‌క్లాసులో పాసవుతుంది అక్కడే హౌస్ సర్జన్ చేస్తుంటుంది. కుమార్ ఇంటి ఓ భాగంలో ప్రాక్టీస్ ప్రారంభిస్తాడు స్వాతికి మామితో పరిచయం కల్గుతుంది. ఆ బిల్డింగ్‌లోనే అద్దెకుంటున్న శారదకి పెళ్లయి ఇంత కాలమయినా ఇంకా పుట్టింటనుంచి ఏవో తేలేదని ఆమెను పుట్టింటికి వెళ్లనీయకుండా ఎప్పుడూ దేనికో ఓదానికి హింసిస్తున్న భర్తనుండి రక్షించి ఆమెకు జీవనాధారం చూపించాలని ప్రయత్నిస్తుంటుంది స్వాతి. భర్తతో తెగతెంపులు చేసుకొని స్వాతి సహకారంతో హైదరాబాద్ వెళ్లటానికే నిశ్చయించుకొంటుంది శారద. కూతురు పేరు 'దివ్య' అని పెట్టుకుంటాడు కుమార్. దివ్య పుట్టిన తరువాత స్వాతి కుమార్‌ల మధ్య మనస్పర్థలూ, చికాకులూ [illegible] వవుతాయి. వున్నట్టుండి ఓ రోజు దివ్య తప్పిపోతుంది. ఎంతమంది ఎన్నిచోట్ల వెతకినా [illegible] పిల్ల [illegible]మదు.


నిర్లక్ష్యంగా చూడలేదు. నువ్వే కొత్త బొమ్మను చూడగానే, పాతబొమ్మను అవతల పారేసే చిన్నపిల్లవాడి తత్త్వం ప్రదర్శించావు. దివ్య పుట్టాక నామీద మోజు పూర్తిగా పోయింది కాబోలు. ఆనాడు నువ్వు చెప్పిన మాటలన్ని నమ్మి నీవెంట వచ్చేసినందుకు బాగానే బుద్ధి చెప్పావ్'' అంటూ విసురుగా అతను పిలుస్తున్నా విన్పించుకోకుండా లోపలికి వచ్చేసాను.

*   *   *

రోజులు నిర్లిప్తంగా గడిచిపోతున్నాయి. కుమార్ ఎప్పటిలా నాతో నవ్వుతూ చలాకీగా వుండాలని ప్రయత్నిస్తున్నాడు. కాని నా ముభావం అతన్ని దూరంగానే నిలబెడుతోంది.

దివ్య లేని ఇల్లు బోసిగా నిద్రపోతున్నట్లుండేది. విసుగేసి, ఎప్పుడైన దివ్యని తీసుకు రమ్మని కుమార్‌తో అంటే, ''చూద్దాంలే స్వాతీ వుండనీ ఇంకా కొన్నాళ్ళు'' అంటూ మాట మార్చేసేవాడు. అతని ఉద్దేశ్యం అర్థం అయ్యేదికాదు. సాధ్యమైనంతవరకు నా కాలాన్ని హాస్పటల్లో రోగుల మధ్య గడపటం అలవాటు చేసుకున్నాను. అందులోనే ఎందుకో అంతులేని తృప్తి కలిగేది.

ఎప్పుడు ఎలా జీవితాల్లో అపస్వరం చిందుతుందో తెలియదు. అయితే దాన్ని సరిచేసుకోవాలని కొందరు ప్రయత్నిస్తారు, మరి కొందరు నిర్లక్ష్యంతో అలాగే బతికేస్తారు. నా విషయంలో ఇంచుమించు అలాగే అయింది.



ఆ రోజు ఇంటి తలుపులు తీస్తుండగా కాలికి ఒక ఉత్తరం నా కాళ్ళకి తగిలింది. కుమార్ విజయనగరం వెళ్ళాడు ఆ ఉదయమే. వారానికో పది రోజులకో అతను వెళ్ళి దివ్యని చూసి వస్తున్నాడు నన్ను రమ్మన్నా నేను రాలేనని చెప్పాను. ఎవరో పరాయి పిల్లను చూసి వచ్చినట్లు నా కూతుర్ని నేను అలా చూసి రాలేననిపించింది.

లైట్‌వేసి, ఉత్తరం చదవసాగాను అది మా వంట మామ్మగారు ఎవరిచేతో వ్రాయించిన ఉత్తరం

అందులో నాన్నగారికి బొత్తిగా ఆరోగ్యం బాగాలేదని, నన్ను ఒకసారి రమ్మని, ఎవరెవరో శారదమ్మవైపు వాళ్ళు వచ్చి వుంటున్నారని, వాళ్ళ పెత్తనంతో ఇల్లంతా ఒక కొలిక్కి వస్తున్నట్లు, వాళ్ళకి నాన్నగారి ఆరోగ్యంమీద కంటే ఆస్తిపాస్తుల మీద కన్నుగా వుందని— ఇలా చాలా వ్రాయించింది ఆమె.

ఆ ఉత్తరంలో అన్నిటికంటే ఎక్కువ కలవరపరచింది, నాన్నగారికి ఒంట్లో బాగాలేదన్న విషయం ఒక్కసారి ఆయన ఏకాకిగా అయినందుకు దుఃఖం కలిగింది. మేము మా స్వార్థంతో ఎవరి దారి వాళ్ళం చూసుకున్నామేమో ! అన్పించింది. వెంటనే అప్పటికప్పుడు హైదరాబాద్ వెళ్ళగలిగితే బాగుండని అన్పించిన సమయానికి కుమార్‌కూడ లేడు

మరునాడు కూడ కుమార్ రాలేదు. అప్పుడప్పుడు ఇలా రెండేసి రోజులుండటం అతనికి అలవాటే ! హాస్పటల్‌కెళ్ళి ఆ రోజు డ్యూటీచేసి పదిహేను రోజులు శెలవుతీసుకొని వచ్చేసాను

హైదరాబాద్ వెళుతున్నట్లు ఒక చీటీ మాత్రం వ్రాసి అతని టేబుల్‌మీద వుంచి బయలుదేరాను.

14

వంట మామ్మగారు వ్రాసినట్లే మా ఇల్లు ఎవరెవరో బంధువులతో సత్రంలా వుంది. నన్ను చూస్తూనే ఏదో దయ్యాన్నో, భూతాన్నో చూస్తున్నట్లు ఖంగారు పడిపోయారు అంతా

''ఈ అమ్మాయికెలా తెలిసిందో అప్పుడే, ఆస్తి పోతుందని కాబోలు పరుగెత్తుకొచ్చింది'' అంటూ నా వెనకనే గొణుక్కోవటం వినపడక పోలేదు.

నాన్నగారికోసం ఆయన బెడ్‌రూమ్‌కి వెళ్ళాను. ఆయన పడుకునే ఎ. సి. రూమ్‌లో పిల్లకారెవరో కూర్చుని పేకాడుకుంటున్నారు. చివరకు నాన్నగారు లైబ్రరీ రూమ్‌లో మంచంమీద పడుకొని వున్నారు. నన్ను చూడగానే ఆయన చేతులు చాపారు. ఆయన చేతుల్లో అలాగే వాలిపోయాను. నాన్నగారు అని చెబితే తప్పించి గుర్తుపట్టలేమన్నట్లు చిక్కిపోయారు.

''ఏమ్మా ! కులాసానా !''

''నాకేం నాన్నగారు, నేను బాగానే వున్నాను. మీరేమిటి ఇలా అయిపోయారు. స్వాతీ చచ్చిపోయిందనుకున్నారా ! ఇంకా నా మీద కోపం పోలేదానాన్నా! నన్ను క్షమించవేలేదా !'' భోరున ఏడ్చాను.

ఆయన నా తల నిమురుతు ఓదార్చసాగారు.

ఆయన కేదో మాట్లాడాలని వున్నా అంత ఓపిక లేదు.

వంట మామ్మగారికి ఈ విషయం తెలిసి ఆతృతగా వచ్చారు ఆవిడ మొహంలో దాచుకోలేని ఆనందం తొంగి చూస్తోంది.

''ఏమ్మా ప్రయాణం బాగా జరిగిందా!'' అని అడిగింది.

''ముందు అమ్మాయికి కాఫీ ఏమైనా ఇవ్వండి'' నాన్నగారికి ఓపిక లేకపోయినా, మా గురించి ఎంత శ్రద్ధా ! అనుకున్నాను.

''ఫరవాలేదు నాన్నగారు. నేను వెళ్ళి తాగుతాను గాలి వెలుతురు సరిగ్గా రాని ఈ గదిలో మీ కెవరు నాన్నగారు పక్క వేసింది'' అన్నాను చుట్టూ చూస్తూ. అంత ఇంట్లో మరోచోటు లేనట్లు ఇక్కడే ఎందుకు వేసారో అర్థంకాలేదు.

నాన్నగారు నీరసంగా నవ్వారు. ''ముసలాడిని ఎక్కడ ఛస్తే ఏం అని వాళ్ళే ఎవరో ఈ గదిలో పడేసారు నన్ను.''

కోపంతో నా మనసుల ఏరెక్కింది

ఒక్కసారి నాన్నగారి గదిలోకి వెళ్ళాను. నన్ను చూసికూడా మర్యాదకైనా వాళ్ళెవరూ లేవలేదు సరికదా నిర్లక్ష్యంగా అలాగే సిగెరెట్ పొగను వదులుతూ, పేకాడుతున్నారు.

''ముందు మీరంతా ఈ గది ఖాళీచేసి వెళ్ళాలి. ఇది నాన్నగారి గది. ఈ గది వాడుకునేహక్కు ఆయనకి తప్పించి ఎవ్వరికీలేదు'' అన్నాను తీవ్రంగా నా కంఠంలో విన్పించిన కరుకుదనానికో ఏమిటో అందరూ ఒక్కసారి బయటకు నడిచారు.

పది నిముషాల్లో చిందర వందరగా వున్న రూమ్‌ని సర్దించి డెటాల్ నీళ్ళతో కడిగించి, సాంబ్రాణి పొగ వేసాను. నాన్నగారి బీరువానుండి విస్త్రీ దుప్పటి తీసి, వేసి, ఆయన్ని మామ్మగారి సహాయంతో లేవతీసి పడుకోబెట్టాను. అప్పటికిగాని నా మనసు కొంత శాంతించలేదు.

''ఎందుకమ్మా! ఇంత శ్రమ. వాళ్ళతో

దాంపత్య సంగీతం

ఏ గొడవ పడకు. నువ్వు ఒక్కదానివి. వాళ్ళు పదిమంది. అందులో ఆడపిల్లవు ...''

''నాన్నగారూ, ఇది మన ఇల్లండి ఎవరోవచ్చి మనమీద పెత్తనం చేస్తుంటే ఎలా భరించగలం చెప్పండి. ఆడపిల్లలని అబలలుగా మీరు మమ్మల్ని పెంచలేదు. కొడుకులైనా కూతుళ్ళైనా మీకు మేమే కదా!''

నాన్నగారు అలసటగా కళ్ళు మూసుకుని పడుకున్నారు. ఆయనకి ఒక గది నుండి మరో గదికి మారినందుకే శ్రమ కలిగిందని గ్రహించాను

మా ఫామిలీ డాక్టర్‌కి రమ్మని ఫోన్‌చేసాను

ఆయన వెంటనే ''మీ నాన్న నా వైద్యంమీద నమ్మకంలేక కాబోలు మరో డాక్టర్‌చేత ట్రీట్‌మెంట్ ఇప్పించుకుంటున్నాడు. మళ్ళీ ఇప్పుడెందుకు నేను రావటం, ఆయన్నే చేయనీ'' అన్నారు నిష్ఠూరంగా!

ఆయన నాన్నగారికి చిన్నప్పటినుంచి మంచి స్నేహితులు. మా ఇంట్లో ఏది వచ్చినా ఆయన దగ్గరకు వెళ్ళటం అలవాటు. మేమంత ఆయన్ని డాక్టరంకుల్ అంటూ ఆడుకునేవాళ్ళం.

ఆయన ఒక్కసారి అలా అనేసరికి నాకేమనాలో తోచలేదు. ''అంకుల్! నాన్నగారికి మీకు వున్న స్నేహం ఇప్పటిదా! మీకు తెలిసినంత వరకు చెప్పండి, నాన్నగారు మరెవరి దగ్గరైనా మందు పుచ్చుకున్నారా. ఇప్పుడు నాన్నగారు అశక్తులై మంచంలో పడుకున్నారు. ఆయన ప్రమేయం లేకుండానే ఎవరో డాక్టర్లు వస్తున్నారు, పోతున్నారు. దయచేసి నా మాట మన్నించి మీరు రావాలి. మీమీద మాకున్న గురి ఇంకెవ్వరిమీద లేదు'' అంటూ చాలా సేపు నచ్చచెప్పాక —

''సరే వస్తాను'' అన్నారు.

''అమ్మయ్య!'' అనుకొని స్నానానికి వెళ్ళాను.

నేను స్నానంచేసి వచ్చేసరికి నా గదిలో వేడి వేడి కాఫీ పట్టుకొని నిలబడ్డారు వంట మామ్మగారు.

''అదేమిటండీ! కొత్తగా ఈ మర్యాదలు నేను క్రిందకు రానా!'' అన్నాను, కాఫీ కప్పు అందుకుంటూ.

''అది కాదమ్మా ఆ గుంపంతా వున్నారు అందుకని రెండు మాటలు నీతో చెప్పిపోదామని వచ్చాను.''

''అన్నట్లు మన ఫ్యామిలీ డాక్టర్ వుండగా వేరే ఎవరికో ఎందుకు కబురు చేసారు?''


''ఏం చెప్పనమ్మా ఈ ఇంట్లో ఒకళ్ళ పెత్తనమైతే కదా! నేను అక్కడికి వాళ్ళతో నెత్తి నోరు బాదుకుని చెబుతూనే వున్నాను నీకేం తెలుసు వంట చేసేదానివి, ఎంతలో వుండాలో అంతలోనే వుండు, అని నానా మాటలు అనేవాళ్ళు. రోజుకో రకం డాక్టర్, రోజుకో రకం మందులు ఆయన్ని స్థితికి తెచ్చాయి.''

''అసలు వీళ్ళందరికి తెలియచేసింది ఎవరు?''

''ఆ పాపం నాదే తల్లి. పది రోజుల క్రితం మీ నాన్నగారు వున్నట్టుండి మాట పలుకు లేకుండా పడిపోయారు. వూళ్ళో దగ్గరున్నవాళ్ళు కదా అని శారదమ్మ అత్తగారు వాళ్ళకి ఫోన్ చేసాం అదిగో అప్పటినుంచి ఒక్కొక్కరే వచ్చి చేరారీ గుంపంత బాబుగారికి మందు, మాకు చూడటం మాట అటుంచి, ఈ సంత కందరికి కాఫీలు, టిఫిన్లు, వేళాపాళ లేకుండా భోజనాలు సప్లై చేయలేక నా ప్రాణం పోతోందమ్మా! ఆ పెద్దాయన కలా వుందని నోరు మూసుకుని కూర్చోవచ్చా! అదీ లేదు. అస్తమానం ఏదో పాటలు, డాన్సులు పెళ్ళి వారి విడుదల్లే చేసారు. మీ నాన్నగారు వియ్యంకులని అన్నీ భరిస్తున్నారు. ఇంక వుండబట్టలేక నీకు ఉత్తరం వ్రాయించాను, తెలిసినవాళ్ళచేత. ఇక నువ్వు వచ్చావు కొండంత భారం దిగినట్లనిపిస్తోంది''

మామ్మగారు చెప్పే మాటలు వింటూ నాన్నగారి అనారోగ్యం గురించి ఆలోచిస్తున్నాను ఇంతలో కారు హారన్ విన్పించి 'బహూశ డాక్టరంకుల్ అయ్యుంటారు' అనుకుంటూ క్రిందకు పరుగు తీసాను. ఆయన నన్ను చూడగానే ''హలో బేబీ'' అంటూ ఎప్పటిలా నవ్వుతూ విష్ చేసారు

నాన్నగారిని ఎగ్జామిన్ చేసి, ఆయన వాడుతున్న



మందులు అవీ, చూసి "ఎవరమ్మా ఈ మందులు ఈ ట్రీట్‌మెంట్ –మతి వున్నవాడేనా" అంటూ కసిరారు. దూరంగా నిలబడి ఇదంతా వింటున్న శారద అత్తగారు, మామగారు మొహాలు మాడ్చుకొని లోపలికి వెళ్ళిపోయారు.

"ఏమిటోయ్, ఒక్కసారి నన్ను అలా మర్చేపోయావ్, ఏ పనివాడిచేతైనా కబురు చేస్తే నేను రానా!" అన్నారాయన నిష్ఠూరంగా నాన్నగారితో

నాన్నగారు నొచ్చుకున్నట్లు "నాకేవేమి తెలియవు మూర్తి. వాళ్ళే చూస్తున్నారు అన్ని వ్యవహారాలు. అమ్మాయి ఈ పొద్దునే వచ్చింది."

"అనే అనుకున్నాను స్వాతీ! అసలు నాకు ఎందుకు ఫోన్ చేసావ్. నువ్వే మీ నాన్నని ట్రీట్ చెయ్యొచ్చు నువ్వు డాక్టర్‌వే కదా!"

"అదేమిటి అంకుల్ మీ అనుభవం ముందు నేనెంత."

డాక్టర్ అంకుల్ ప్రిస్క్రిప్షన్‌వ్రాసి నా చేతి కిచ్చారు

"ఈ మందులన్ని తెప్పించి వాడు నీకు హెల్ప్‌గా కావాలంటే నర్స్‌ని పంపిస్తాను."

"వద్దంకుల్ నాన్నగారి విషయాలు స్వయంగా నేను చూసుకుంటేనే తృప్తి"

* * *

ఆ రోజు సాయంకాలం అందరూ డైనింగ్ హాల్లోచేరి టిఫెన్లు చేస్తున్నారు

"చూడండి, ఇన్నాళ్ళు మా నాన్నగారి బాధ్యత వహించినందుకు చాలా సంతోషం; ఇన్ని రోజుల నుంచి మీ పనులు మానుకొని మీ ఇళ్ళు వాకిళ్ళు వదిలి ఇక్కడికొచ్చి వుండి చాలా శ్రమపడివుంటారు. ఇంక మీకా శ్రమ వుండదు, మా ఇంటి విషయాలు నేను విచారించుకోగలను." అన్నాను.

నా మాటల్లోని వ్యంగం అందరికి కోపం కలిగించిందనుకుంటాను. శారద అత్తగారు నావైపు చురచుర చూస్తూ—

"అంటే ఏమిటి నీ ఉద్దేశ్యం. ఇప్పుడింక మీ అవసరంలేదు బయటకు నడవమంటావా! ఆనాడు ఆస్తి ఏది వద్దనే వెళ్ళావుగా మళ్ళీ అన్నీ కావాల్సి వచ్చావా!" అంటుంటే అందరూ హేళనగా నా వంక చూస్తున్నారు.

"చూడండి. మా ఇంటి విషయాలివి. ఇన్నాళ్ళు మా ఇంట్లో తిని మా విషయాలు రచ్చకీడ్చటం సభ్యతకాదు. నా రాక గురించి మా నాన్నగారికి లేని చింత మీకెందుకు. నేను, ఆయన తండ్రీ కూతుళ్ళం, మా మధ్య పొరపొచ్చలురావచ్చు పోవచ్చు. ఇందులో సిగ్గు లేని పనేమిలేదు. కానినాన్నగారితో ఏ సంబంధం లేని వాళ్ళంతా వచ్చి వుండగాలేంది, కన్న కూతుర్ని నాకు హక్కు లేదంటారా!" అన్నాను కోపంగా.

"పదండ్రా ఆయిన అవమానం చాలు ఏదో ఆ ముసలాయన దిక్కులేకుండా పడున్నాడని వచ్చాము కాని, ఇళ్ళు వాకిళ్ళు లేక రాలేదు." అంటూ ధుమ లాడుతూ సామాను అంతా సర్దుకొని అరగంటలో ఎవరి దోవన వాళ్ళు వెళ్ళిపోయారు

"అబ్బ. ఎన్నాళ్ళకిందమ్మా ఇల్లు ఇంత నిశ్శబ్దంగా వుండి. వాళ్ళంతా ఏమైయ్యారు." అని అడిగారు నాన్నగారు మందు ఇవ్వటానికి ఆయన గదికి వెళ్ళినప్పుడు.

"వెళ్ళిపోయారండి." అన్నాను అంతకంటే జరిగిన విషయాలు ఆయనకి చెప్పకుండా. ఆయన మొహంలో ప్రశాంతత నెలకొంది!

15

నాన్నగారు మెల్లమెల్లగా కోలుకుంటున్నారు. ఆయన్ని అంటిపెట్టుకొని సేవ చేస్తున్న నన్ను చూస్తూ అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకొనేవారు.

"నర్స్ వుంటే బాగుండేది కదమ్మా. బొత్తిగా నువ్వు రెస్ట్ తీసుకోవటంలేదు" అనేవారు.

"నర్స్ చేస్తే నే చేసిన తృప్తి నాకు కలగ దండి" అని సమాధాన పరిచేదాన్ని.

"నీకు చాలా ఋణపడిపోతున్నానమ్మా అనేవారు" ఇంకోసారి బాధగా.

"అదేమిటి నాన్నగారు. కూతురికి తండ్రి ఋణపడివుండట మేమిటి? మమ్మల్ని మీ గుండెల్లో పెట్టుకొని పెంచారు. నేనెలా మర్చిపోగలనండి." అని ఓదార్చేదాన్ని.

ఈ మధ్యలో ఒకరోజు బాగా ఆలోచించాక, నా రిజిగ్నేషన్ వ్రాసి నేను వర్క్ చేస్తున్న హాస్పిటల్‌కి పోస్ట్ చేసాను. అప్పటికే శెలవలు చాలా వాడుకున్నాను. మరింక శెలవ పొడిగించటం అర్థం లేదనిపించింది ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న నాన్నగారిని ఒంటరిగా వదిలే ప్రశక్తి లేదు

నాన్నగారు కుమార్ గురించి, దివ్య గురించి అడిగేవారు. ఉత్తరం వ్రాసి పిలిపించమనేవారు మీకు మంచి నర్సింగ్‌హోమ్ కట్టిస్తాను ఇద్దరూ ఇక్కడే వుండిపోండి, నాకు మాత్రం ఎవరున్నారు అనేవారు. నాన్నగారి మాటకు నేను ఏమి సమాధానం చెప్పలేకపోయేదాన్ని. కుమార్ నాకోసం ఇక్కడ కొచ్చేస్తాడన్నదికూడ బొత్తిగా నమ్మకంలేని విషయం.

ఒకరోజు కుమార్ దగ్గరనుండి ఉత్తరం వచ్చింది

"స్వాతీ!

నువ్వెందుకు వెళ్ళిపోయావో అర్థంకాలేదు ఆమధ్య నువ్వు వర్క్ చేస్తున్న హాస్పెటల్‌కి ఫోన్ చేస్తే రిజైన్ చేసావని తెలిసింది దివ్య విషయంలో నా నిర్ణయం నిన్ను బాధిస్తే మనస్పూర్తిగా క్షమించమని వేడుకుంటున్నాను. నువ్వు రాగానే దివ్యని తీసుకొచ్చేసేద్దాం. ఈ ఉత్తరం చూడగానే బయలుదేరి రావలసింది

నీ
కుమార్

అయితే ఆ ఉత్తరం నాలో ఏలాంటి సంచలనం కలిగించలేకపోయింది. నేనెలా వూహించానో ఇంచు మించు అలాగే వ్రాసాడు. కొన్నాళ్ళు ఆలోచించి మెల్లగా నా నిర్ణయాన్ని అతనికి తెలియపరిచాను

"కుమార్!

నువ్వు కన్నతండ్రిగా దివ్యపట్ల ఎలాగైతే నీ బాధ్యతని నిర్వహించావో, కన్నకూతురికి కూడ అలాగే కొన్ని బాధ్యతలుంటాయి కదా? ప్రస్తుతం నాన్నగారి దగ్గర నన్ను కట్టిపడేసింది ఆ బాధ్యతే! ఆయనున్న పరిస్థితుల్లో ఒంటరిగా విడిచిపెట్టి రావటం కుదరదు. తరువాత నాన్నగారు మనిద్దర్ని ఇక్కడే నర్సింగ్‌హోమ్ పెట్టమంటున్నారు. దానిక్కావాలసిన ఆర్థిక సహాయం నాన్నగారు చేస్తామన్నారు. ఈ విషయం గురించి నీ అభిప్రాయం వ్రాయవలసినది" అంటూ ముగించాను.

* * *

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఆర్. కె — వైజాగ్

నలుపు అశుభం అంటారు — మరి నల్లపూసలు మెడలో ధరిస్తారు.

★ నలుపు అశుభం అంటే — ఇక నలుపు చూడరాదని ఎవరన్నారు? నలుపు దిష్టిపరిహారం అని నమ్మకం వున్నవాళ్లు అంటారు. నలుపు నిరసనకి చిహ్నంగా చేశారు నాయకులు. నలుపు ద్వేషానికి చిహ్నంగా మార్చారు డి. కె. వాళ్లు. అంచేత నలుపులో రకాలున్నాయి.

వై. వి ఆర్. — తిప్పగుంటపాలెం

ప్రస్తుత రాజకీయాలపై మీ అభిప్రాయం ఏమిటి?

★ ఇవన్నీ 'అవసర' రాజకీయాలేగాని 'ప్రజావసర' రాజకీయాలు కావు. వ్యక్తి గత అవసరాలు ఎప్పుడూ వుంటాయి. ప్రజల ఓట్ల అవసరం — ఐదేళ్ల కొకసారే — అని వారి నమ్మకం. అందుకే — ఆడుతున్నారు.

ఎం. ఎన్. ఆర్. - బైపల్లి

రిజిస్టరు మ్యారేజీ చేసుకోవాలనివుంది?

★ అది సినిమాల్లో చూపించినంత సులభం కాదు. ముందు నోటీసివ్వాలి. మూడు నెలల టైముండాలి — ఆలోగా ఏ మొదటి పెళ్లామేనా (వుంటే) అభ్యంతరం తెలియచేయకుండా వుండాలి. ఎలా తెలుస్తుందనా? ఆఫీసులో పేర్లు నోటీసు బోర్డులో పెడతారు? ఆ తరవాత—పెళ్లి. ఇలాంటి పెళ్లి అయితే — ఎవరి కులం — వాళ్లు వుంచుకో వచ్చు. మతంవాళ్లు వుంచుకోవచ్చు. మారక్కర లేదు. కాని ఇది — చట్ట సమ్మతం కనుక — దొంగ పెళ్లిళ్లు — చేసుకునేవారు — గుళ్లో పెళ్లి ప్రిఫర్ చేస్తారు — ఏ దేవుడూ వచ్చి సాక్ష్యం చెప్పడని. అలా అని గుళ్లో పెళ్లిళ్లన్నీ దొంగ పెళ్లిళ్లని కాదు కాని రిజిస్టరు పెళ్లి—దొంగ పెళ్లి అయే అవకాశాలు తక్కువ. అంతే!

మధు — కొటాల

ఆంధ్రుల అభిమాన రచయిత్రిగా ఆంధ్ర దేశంలో మీకూ మీ వారికి ఆవగింజంత స్థలం దొరకలేదా?

★ ఇదిగో ఏ పేపర్లోనో ఓ అప్పీలు పారేద్దామా అనుకుంటున్నానయ్యా మధూ — ఎక్కడేనా ఫ్రీగా స్థలమిస్తే ఇల్లు కట్టుకుంటానని!!

తమిళదేశంలో కూర్చుని ఆంధ్రుల గురించి చాట భారతం అంత నవల్లు వ్రాయడం బాగాలేదు

★ కొటాలలో కూర్చుని విమర్శించటం బాగుందా? ఆంధ్ర అంటే ఒక్క కొటాలేనా?!

కె. ఎస్. ఆర్. — గుంటూరు

మనిషికి ముఖ్యం మనసు వుండడం మనసుకి ముఖ్యం?

★ మనిషి వుండడం కదా? లేకపోతే గూడు లేని మనసు — గాలి దెయ్యంలా ఎక్కడుంటుంది? పాపం!

మానవత్వం లేని మనిషిని ఏమనాలి?

★ సాదా మనుషులంతా అలాంటివాళ్లే.

వి. ఎస్. ఆర్. — కోనాపురం

ప్రశ్నావళి శీర్షిక మీతోనే ప్రారంభమైందా?

★ అవును. నేనే ప్రారంభించాను—సంపాదకుల అభీష్టం మేరకు.

మీకు నృత్యంలో ఎంతవరకు ప్రవేశముంది?

★ బాగానే వుంది!

మీరీ మధ్య రచనా వ్యాసంగం మానుకున్నారేమిటి?

★ మానుకోలేదు. తగ్గించాను—మనవలున్నారు కదా — వాళ్లకి నేనే ఆటబొమ్మని.

కోటిగాడు కధలో మార్పులు చేశారా?

★ సినిమాకు అవసరమైన మేరకు చేశాను అయినా కొత్తవారితో తీయాలని దాసరిగారి అభిప్రాయం — అంచేత కధ ఆసాంతం మారిపోదు కధను దృశ్య కావ్యంగా మార్చడానికి మార్పులు

ఎస్. ఎస్. వి. వి. ఆర్ — ఆముదాలవలస

సత్పురుషునికి వుండ వలసిన లక్షణాలు చెప్తారా కె రా. గారూ?

★ మంచి మనసు, ఓర్పు, సెన్సాఫ్ హ్యూమర్ వుండాలి ప్లస్ తెలివితేటలుండాలి వాటితోపాటు తలపాపు వుండకూడదు. అన్నీ తెలిసి వుండాలి. అయినా ఎవరేనా కుతూహలంతో ఏమైనా చెప్తున్నప్పుడు శ్రద్ధగా ఆలకించే నేర్పుండాలి. వీటన్నింటికీ మించి షివార్లీ వుండాలి

ఆనారా — ఖర్గపూరు

జీవితమే ఒక నాటక రంగం. ఆ నాటక రంగంలో సంసార రంగం ఏమిటి?

★ అది రెండో అంకం! తరవాతదే యుద్ధ కాండ. ముగింపూను.

నా ఉత్తరానికి చాలారోజుల వరకు సమాధానమే రాలేదు. నాన్నగారికి ఆరోగ్యం బాగలేదని తెలిసిన ఒక్కసారి కూడ కుమార్‌వచ్చి చూసిపోనందుకు, అతని నిర్లక్ష్యవైఖరికి నాకు కోపం వచ్చేది. అప్పుడే నేను వైజాగ్ వదిలి నాలుగైదు నెలలు కావస్తోంది. దివ్యని తలుచుకున్నప్పుడల్లా వెళ్ళిపోదామన్న కోరిక బలంగా ఏర్పడేది. నాన్నగారికి ఫరవాలేదు ఆయన పనివాళ్ళ సహాయం వలన ఆయన పనులు ఆయన చేసుకోగలరన్న స్థితికి వచ్చారు. ఇక నేను వైజాగ్ వెళ్ళిపోవచ్చు అనుకుంటున్న తరుణాన, కుమార్ నుంచి పిడుగుపాటులాటి ఉత్తరం వచ్చింది.

స్వాతీ!

నువ్వింత డబ్బుమనిషివనుకోలేదు. నీ ఆస్తిపాస్తులన్నీ వదిలి నాతో వచ్చేసినందుకు, నీకు డబ్బంటే తృణప్రాయం అనుకున్నాను. కాని అది నీకు క్షణికమైన నిర్ణయమని ఇప్పుడు తెలుస్తోంది.

నేను కూడా ప్రాక్టీస్ మానేసి, మీ నాన్నగారు ఇవ్వబోయే దయా ధర్మ యాచకుడ్నై నీ ఇంటి ముందు నిలబడ మంటావా! నీకు భర్త, పిల్ల ఇవన్నిటి కంటే డబ్బే ముఖ్యం! అలా అని అందరూ నీలాటి వాళ్ళే అనుకోక. ఏ డబ్బుకోసం నువ్వు తపించి సంసారాన్ని సహితం వదిలి వెళ్ళిపోయావో, ఆ డబ్బు సంపాదించడానికి నేనీ దేశం వదిలి వెళుతున్నాను. బహుశ బాగా డబ్బు సంపాదించనిదే తిరిగి రాను. ఈ నిర్ణయం నీకు చాలా తృప్తినికలిగిస్తుందనుకుంటాను. నీలో ఏమైనా మార్పు కలిగి నన్ను చూడాలని అనిపిస్తే, హైద్రాబాద్ ఎయిర్ పోర్ట్‌కి రా!" అంటూ అతని ఫ్లైట్ నంబర్, డేట్ వివరాలు వ్రాసాడు.

దాంపత్య సంగీతం

ఆ ఉత్తరంలోని విషయాలు రెండు మూడు రోజులవరకు ముల్లులా నా హృదయాన్ని గుచ్చుతూనే వున్నాయి. నేను డబ్బు మనిషినని ఎంత తేలిగ్గా అనగలిగాడు? తండ్రికి సేవ చేయటం, కేవలం డబ్బుకి ఆపేక్షపడా! ఒక్కసారి అతని మనసులో తనపై కలిగిన వైషమ్యం పోయేదికాదు. పోనీలే ఇదైనా మంచిదే! కొన్నాళ్ళిలా దూరంగా వుండటం వలన, ఒకరి విలువ ఒకరికి తెలుస్తుందేమొ! అయితే దివ్యని వదులుకోవటానికి నా మనస్సంగీకరించటం లేదు. దివ్యని ఏం చేసి వెళతాడో అన్నది అగమ్య గోచరం. అతను ఆ విషయమే వ్రాయలేదు.

నాన్నగారికి ఆ రోజు ఆఫీస్ ఫైలేదో చదివి వినిపిస్తున్నాను.

"ఈ ఆఫీసు గొడవలు కాంట్రాక్టులు త్వరగా వదుల్చుకోవాలమ్మా. ఇదివరకులా డబ్బు సంపాదించే ఓపికలేదు" అంటున్నారు నాన్నగారీమధ్య.

"ఎవరికోసం నాన్నగారుమీరింక శ్రమపడటం? శారదక్కాని, నాకుగాని డబ్బుమీద ఆపేక్షలేదు" అనేదాన్ని.

"ఏమ్మా ఈ రోజు డాక్టర్ అంకుల్ ఇంట్లో పెళ్ళికదా వెళ్ళలేదేం," అన్నారు నాన్నగారు హఠాత్తుగా.


వారంరోజుల క్రితం అంకుల్ వెడ్డింగ్ కార్డు ఇస్తూ "మా అబ్బాయి పెళ్ళి కుదిరింది. ఆడపెళ్ళివారు ఇక్కడకే వచ్చి చేస్తారుట. మీరంతా వచ్చి రెండు మూడు రోజులు మాతోనే గడపాలి" అని ఆహ్వానించి వెళ్ళారు.

"ఫరవాలేదులేండి, మిమ్మల్ని ఒంటరిగా విడిచి రాలేక పోయాననుకుంటారు" అన్నాను నిరాశక్తిగా.

"అదేమిటమ్మా! రిసెప్షన్‌కన్నా వెళ్ళిరా తల్లీ బాగుండదు. నాకేం, ఏదైనా అవసరం వస్తే పని వాళ్ళున్నారుగా. అంకుల్ మనసు నొచ్చుకుంటాడు" అన్నారు నాన్నగారు.

"సరేలెండి. సాయంకాలం గదా చూద్దాం" అన్నాను. నిజానికి ఆ రోజేకుమార్‌వెళ్ళే ఫ్లైట్... ఒక్కసారి దివ్యకోసమైనా ఎయిర్ పోర్ట్‌కి వెళ్ళాలని వుంది. అతనలా నన్ను వదిలేసి వెళ్ళటంలో అతని ఉద్దేశ్యం నిర్మొహమాటంగా అడగాలనికూడా వుంది.

(ఇంకా వుంది)



నిన్నటినుంచీ ముసురుగానే వుంది.

ఇవ్వాళ పొద్దుటినుంచీ సన్నగా జల్లుపడుతోంది.

గుడిసెముందు చితచితగా వుంది. రిక్షావాడి బతుకులా గుడిసె లోపల నేలంతా చిత్తడి చిత్తడిగా వుంది.

సాయంత్రానికి రిక్షావాడి చేతుల్లో వెక్కిరించే నాలుగు రాళ్ళలా గుడిసె కప్పులోంచీ అక్కడా యిక్కడా వో చినుకు రాలుతోంది.

పొయ్యిలో కాలని తుమ్మ కొమ్మల్నీ; కడుపులో కాల్తున్న ఎండిపోయిన ఎముకల్నీ తిట్టుకుంటోంది గంగమ్మ.

లోకంలోని నిరక్షరాస్యతలా — గుడిసె అంతా కమ్మేసింది పొగ.

గంగమ్మ కళ్ళకీ పొగకీ నేస్తం కుదిరి ఎన్నేళ్ళయిందో తెలీదుగానీ, ఇవ్వాళ మాత్రం — గంగమ్మ పాలిట శత్రువుగా మారిపోయింది పొగ. పైగా, గెరిల్లాలా సతాయిస్తోంది.

అందుకే, గంగమ్మ కళ్ళు సన్నగా జల్లు కురుస్తున్నై,

గంజి చట్టిని పొయ్యిమీదనుంచీ దించి బయటికి వచ్చింది గంగమ్మ. చెంగుతో కళ్ళొత్తుకుంది.

ఎదురుగా — హనుమంతు.

గుడిసెముందు రావిచెట్టుకింద కూచుని, రాతి ముక్కతో తిన్నెమీద ఏదో బరుకుతున్నాడు.

జల్లు పలచబడుతోంది. వానకి తడిసిన మట్టి వింత వాసనల్ని వెదజల్లుతోంది. క్వార్టర్స్ ముందు తోటల్లోని బంతిపూల పచ్చదనం వాతావరణంలో కనిపిస్తోంది క్వార్టర్స్‌ని చుట్టేసిన కొండల అంచులమీద వింత వింత ఆకాశ చిత్రాలు కదలాడుతున్నై — హనుమంతు మనసులోని కోరికల్లా!

గంగమ్మ హనుమంతు దగ్గరగా వచ్చింది. ''ఏందిరా — ఈడనె కూకన్నావ్, మీ అయ్య సెంటర్ కాడికి రమ్మన్నాడుగా'' అంది వాడితో.

రంగయ్య రిక్షా వేసుకువెళ్తూ, హనుమంతుని సెంటర్‌కి పంపితే నూకలకి డబ్బులిస్తానని చెప్పి పోయాడు — అప్పటికి ఒకటి రెండు గిరాకీలు తగుల్తాయనే ఆశతో.

హనుమంతు తలెత్తి తల్లి మొహంకేసి చూశాడు.

గంగమ్మ చూపులు తిన్నెమీదికి మరలినై. అంతా ఏదో చెక్కినట్టుంది. అది రాతో, గీతో అర్థంకాదు ఆమెకి. ''ఏందిరా యియ్యన్నీ ?'' అడిగింది. ''ఒంట్లేస్తన్నా, నిన్న రాజా సెప్పాడు — పది దాంకా'' అన్నాడు హనుమంతు. వాడి కళ్ళల్లో గోచరిస్తున్న 'యురేకా' — పిలుపుల్ని — చదువుకో గలిగిన శక్తి గంగమ్మకు లేదు.

''నీ కియ్యాల తన్నులు తప్పవులే'' అంటూ వెనక్కివెళ్ళి గుడిసె తలుపు లాగి, దానికున్న పురికొసని గుంజకు కట్టి, మళ్ళీ చెట్టుకిందికి వచ్చింది.

''నే ఎల్తన్నా. మీ అయ్యొస్తే — సెట్టి గారింటికెల్లానని సెప్పు. మినుంవులు బాగు సెయ్యాలంట. మీ ఇద్దరూ గంజి తాగండి'' అంటూ ముందుకు సాగింది

గంగమ్మకి కొడుకుని తలుచుకుంటే సంతోషమూ కలుగుతుంది; అప్పుడప్పుడూ విచారమూ కలుగుతుంది. హనుమంతుకి పన్నెండేళ్ళు. గత రెండేళ్ళనుంచీ వాడు గంగమ్మకి సమస్యగానే తయారైనాడు. రోజూ పొద్దున లేస్తూనే 'నే బళ్ళోకెల్తానే — సదూకుంటా' అంటాడు. అప్పుడప్పుడూ 'పలక్కొని పెట్టమ్మా' అంటూ మారాం చేస్తాడు. ఎదురుగా క్వార్టర్స్‌లో పిల్లలు బూట్లూ, కొత్తబట్టలూ వేసుకుని, చేతుల్లో పెట్టెలతో రిక్షాల్లోకి ఎక్కుతూవుంటే — వాళ్ళందర్నీ కన్నార్పకుండా చూస్తూ రావి చెట్టుకింద నిలబడతాడు. ఈ దినచర్యలో కొత్త ఏమీలేదు. చూడాల్సిందీలేదు. అయినా ఆ సమయానికి ఠక్కున అక్కడికొచ్చి వాలతాడు హనుమంతు. అనుకోకుండానే అలా వచ్చి నిలబడతాడు. రిక్షాలు కదిలిపోతాయ్. పిల్లలు కేరింతలు కొడ్తూ, చేతులు వూపుతూ వుంటారు.

వాళ్ళ తల్లులూ, తండ్రులూ వాళ్ళకి 'టా...టా...' చెప్తూ నిలుచుండిపోతారు.

కొద్దిసేపటికి—ఉత్సాహంగా గుడిసెలోకొస్తాడు హనుమంతు. "నేనూ అట్టా బడికెల్తానే" అంటాడు — దివిటీలా వెలుగుతున్న మొహంతో.

వాడి అయ్య రంగయ్య — దీనికి సుతరామూ వొప్పుకోడు. ఒకటి రెండుసార్లు భర్తని కదిపి చూసింది — గంగమ్మ. "సదువెందుకే—సంకనాకను. ఆ పెద్దమేడలో కారున్న అయ్యగారి కొడుకు సూడు. సదూకుని అమెరికా ఎల్లొచ్చిండు. కాపీ డబ్బులు సంపాయించలేడు. హనుమంతుగాడికీ ఎదవ బుద్దులు నేర్పమాక" అన్నాడు రంగయ్య.

ఇంకో వెన్నెల రాత్రి — గుడిసె బయట హనుమంతు నిద్రపోతున్నాడు. లోపలికొచ్చిపెళ్ళాంతో సరసం మొదలెట్టాడు రంగయ్య. ఇదే అదననుకొని రోజు రోజుకూ ఖర్చులు ఎక్కువవుతున్నాయనీ, సంపాదన సాలడంలేదనీ, ఎన్నాళ్ళిలా దిగనాసి సంసారం చేస్తామనీ — చెప్పుకుంటూపోయింది. గంగమ్మ మాటలు రంగయ్యలోనూ ఆలోచన కలిగించసాగేయి. చెమ్మగిలిన కండ్లకు వర్షంలా కనిపించింది — భవిష్యత్తు. ఇద్దరిలోనూ బతుకు భయం తొంగి చూసి, గుండెల్ని వెచ్చగా హత్తుకునేట్టు చేసింది.

సరిగ్గా ఆ సమయంలో గోముగా అడిగింది గంగమ్మ, "ఆడ్ని బల్లో ఏద్దాం" అని. పాముమీద కాలు వేయబోయినవాడిలా అదిరిపడ్డాడు రంగయ్య. ఒక్కసారిగా నీరసం ఆవహించింది. క్షణంలో మొహాన్న చెమట పట్టింది. నవనాడులూ కుంగిపోయి నట్టయింది. కోపమొచ్చింది. లేచి నుంచున్నాడు. "ఈ మాట మళ్ళీ అన్నావంటే నీ తోలు తీస్తా — జాగ్రత్త. సదువుపిచ్చి నీకు బాగానే పట్టిందే" అంటూ మిడతల దండులా పెళ్ళాంమీద దాడి చేశాడు. అరుస్తూనే గుడిసె బయటికి వెళ్ళి హనుమంతు పక్కన పడుకున్నాడు.

ఆ తర్వాత అప్పుడప్పుడూ హనుమంతు తన పాట తాను పాడుతున్నా — గంగమ్మ మాత్రం తనకైన అనుభవాల దృష్ట్యా భర్త దగ్గర ఆ ప్రసక్తి తేవడం మానేసింది.

హనుమంతు నెమ్మదిగా ఎదురింటి రాజుతో జతకలిసేడు. రాజు తండ్రి బ్యాంక్‌లో పనిచేస్తాడు. క్వార్టర్స్‌లో కాపురం. హనుమంతుకి అప్పుడప్పుడూ సాయంకాలాల్లో అక్షరాలూ, ఒంట్లూ నేర్పటం మొదలెట్టాడు రాజు. హనుమంతు వాటిని సాధన చేయసాగేడు.

ఇవ్వాళా అట్టాగే ఒంట్లేస్తూ కూర్చున్నాడు హనుమంతు.

పన్నెండు గంటలవుతుండగా వచ్చేడు రంగయ్య. "ఏరా, సెంటర్‌కాడికి రాలేదేం" అడిగేడు హనుమంతుని. హనుమంతు — అప్పటికి గంజి తాగేసి గుడిసెలో నులక కుక్కిలో పడుకుని వాడి కలల్లో వాడు తేలిపోతున్నాడు. తండ్రి మాట విని "కాలికి నొప్పిగా వుంది" అని మరోవైపు తిరిగి పడుకున్నాడు. "మీ యమ్మేది ?" — ఈ ప్రశ్న — తండ్రి సౌమ్యంగా వున్నట్టు ధైర్యం కలిగించింది హనుమంతుకి.

హనుమంతు లేచి కూర్చున్నాడు. తల్లి సెట్టిగారింట్లో మినుములు బాగుచేయడానికి పోయినట్టు చెప్పాడు.

రంగయ్య గంజి తాగడం మొదలెట్టేడు. "నువ్వొచ్చుంటే డబ్బులిచ్చేవాణ్ణిగా. ఇయ్యాల నూకలు కొనాల."

దీనితో అయ్యకాడ డబ్బులున్నట్టు అర్థం చేసుకున్నాడు హనుమంతు. మంచం దిగి నెమ్మదిగా తండ్రి దగ్గరగా వచ్చి ఆయన పక్కగా కూర్చున్నాడు. తండ్రి గంజి తాగుతూ, ఆవకాయ ముక్కని చీకుతుంటే—తను నీళ్ళు నమిలేడు; ఉమ్మి మింగేడు. ధైర్యం కూడగట్టుకుని అడిగేడు; "అయ్యా ... నే బడికెల్తానే" అని.

తక్కున తలెత్తి కొడుకుకేసి చూసేడు రంగయ్య. తలవంచుకుని బిక్కు బిక్కుమంటూ నేలమీద పిచ్చిగీతలు గీస్తున్నాడు హనుమంతు.

"సంపేత్తా మళ్ళీ బడీగిడీ అన్నావంటే — జాగ్రత్త" అంటూ గుడ్లురిమి, కంచంలోనే చెయ్యి కడుక్కున్నాడు రంగయ్య.

తండ్రి సౌమ్యంగా వున్నాడనుకున్న తన అంచనా తల్లక్రిందయినందుకు, ఆయన సమాధానం లోని కాఠిన్యానికీ చిన్నబుచ్చుకుని, మొహం మిర్రిలా చేసుకుని అక్కణ్ణుంచీ లేచిపోయాడు హనుమంతు.

నులక కుక్కిలో నడుం వాల్చేడు రంగయ్య. కొడుకు అభ్యర్థన రంగయ్యని గతంలోకి తోసింది.

రంగయ్య తండ్రి దొరదగ్గర పాలేరుగా పని చేసేవాడు. "దొరది దొడ్డమనసు" అంటూ వుండేవాడు తండ్రి. రంగయ్యకి ఏళ్ళు వస్తున్న కొద్దీ అతనికో బెడద ఏర్పడింది. దొరకి పిల్లలు లేకపోవడం కారణమో, నిజంగానే ఆయన మనసు దొడ్డది కావడం కారణమో — రంగయ్యకు తెలీదు గానీ — అతన్ని బడిలో వెయ్యమని దొర రంగయ్య తండ్రికి సలహా యిచ్చేట్ట.

ఓ మంచిరోజున — 'నువ్ బడికెల్తున్నావ్ యియ్యాలనుంచీ' అన్నాడు తండ్రి. రంగయ్యకి తల్లిలేదు. అతన్ని కని ఆమె పోయింది. నాయనమ్మ పెంపకం. ఆవిడా అన్నది, 'పాలేరు కొడుకుని పనిలోకి దింపమనకుండా ఆ దొరగారు నిన్ను బడికెయ్య మనడం — నీ అదురుట్టంరా రంగా. బాగా సదూకో' అని.

మైలు దూరంలోవున్న పక్కవూళ్ళో వుంది బడి. చద్దన్నాలయ్యాక — దొంకబట్టిపోవడం, చింతకాయలు కోసుకు తింటూనో, నేరేడు పళ్ళేరుకు తింటూనో — బడికి చేరేవాడు తను. వారంరోజులు తనను బాగా చూసేడు అయ్యవారు. పలకమీద 'అ ఆ' రాసిచ్చి దిద్దమనేవాడు. వారం అయినా తనకు ఆ రెండక్షరాలూ చూడకుండా రాయడం రాలేదు. ఆవేళ, అయ్యవారికి కోపమొచ్చింది. అరచేతిని వెనక్కి తిప్పి పట్టమని — మెటికలమీద రూళ్ళకర్రతో వొక్కటేశాడు. తన ప్రాణం జివ్వు మంది. వొళ్ళు ఝల్లుమంది. నరాలు పెటపెట లాడినట్లయినై. అదే తన వొంటిమీద పడిన మొట్టమొదటి దెబ్బ, తన మనస్సుకు గాయమై పోయింది. మరో నెలరోజులు గడిచేసరికి తన మనస్సు విరిగేపోయింది. ఆ నెలలో జరిగిన రెండు సంఘటనలూ — తనకు తలపుకొస్తే — ఈనాటికీ వొళ్ళు జలదరిస్తుంది.

ఒకరోజు — బళ్ళో అయ్యవారు నాలుగోతరగతి పిల్లలకి పాఠం చెప్తున్నారు. చంద్రమౌళి — అనే వో కుర్రాడ్ని ఏదో ప్రశ్న అడిగేడు. ఆ కుర్రాడికి సమాధానం రాలేదు. అయ్యవారు చిర్రుబుర్రు లాడుతూ — వాడికి చింతబరికెతో నాలుగు అంటించి, గోడకుర్చీ వెయ్యమని దండన విధించాడు. గదిలో వో మూలకి పోయి గోడకుర్చీవేసి పుస్తకం కేసి చూస్తున్నాడు చంద్రమౌళి. బడివున్న ఇల్లంతా చవిటిగోడల మయం; పైన రెల్లుకప్పు.

పాఠాల గొడవలో పడ్డారు అందరూ.

ఉన్నట్టుండి పొలికేక పెట్టాడు చంద్రమౌళి. "చచ్చాను బాబోయ్, పిర్రకేదో పొడిచింది" అని.

అందరూ వాడికేసి చూశారు. అయ్యవారు నెమ్మదిగా వాడి దగ్గరగా వెళ్ళి — "ఏరా—ఏఁవిటి ? వేషాలేస్తున్నావ్ — వెధవా, నీ తెలివి నా దగ్గర చూపకు. బడి వదిలేదాకా గోడకుర్చీ తప్పదు. నోరెత్తావంటే చంపేస్తా" నంటూ మరో రెండు దెబ్బలు అంటించి, వాణ్ణి మళ్ళీ గోడకుర్చీ వేయించి ఇవతలికి వచ్చాడు.

చంద్రమౌళి కళ్ళవెంట నీళ్ళు ధారగా కారుతున్నై. అతను సరిగా నిలబడలేకపోతున్నాడు. పది నిముషాలు కూడా కాలేదు. అతను వున్న పళాన కూలి గోడవారగా పడిపోయాడు.

అయ్యవారు అప్పుడు తేరుకున్నారు. నిజంగానే ఏదో కుట్టివుంటుందనిపించింది. హడావిడిగా చంద్రమౌళిని వాళ్ళ యింటికి చేర్చేరు. జరిగిన దేవిటో చెప్పలేకపోయారు.

చంద్రమౌళి తండ్రికి నలుగురు ఆడపిల్లల తర్వాత — ఒక్కడే మగబిడ్డ.

ఆయనకు నాలుగెకరాల వ్యవసాయం వుంది. చంద్రమౌళిని అరచేతిలో నిమ్మపండులా పెంచు కుంటున్నాడు.

ఉరుకులు పరుగులతో చంద్రమౌళిని డాక్టరు దగ్గరికి తీసుకుని వెళ్ళేరు. ఆసరికే చంద్రమౌళి చచ్చిపోయాడు.

అంతా కలలా జరిగిపోయింది. మండ్రగబ్బ కుట్టివుంటుందని కొందరూ, కాదు ఏ పామో కరిచివుంటుందని కొందరూ — అనుకున్నారు. ఎంత వెదికించినా ఏదీ కనిపించలేదు.

తాను ఆ మర్నాటినుంచీ బడి మానేశాడు. తండ్రీ, నాయనమ్మా ఎంత చెప్పినా వినలేదు. దొర కూడా అన్నాడో రోజు — 'భయం లేదులే వెళ్ళరా వెధవా' అని. తను మొరాయించేశాడు. ఎవరేం చెప్పినా వెళ్ళనని మొండికేశాడు.

పది రోజుల తర్వాత జరిగిన మరో సంఘటన— రంగయ్యని పూర్తిగా చదువుపట్ల విముఖుణ్ణి చేసింది.

ఆవేళ —

తండ్రికి — పొలానికి అన్నం తీసికెళ్తున్నాడు రంగయ్య. బళ్ళోనుంచీ పిల్లలంతా తిరిగొస్తున్నారు. వాళ్ళంతా చాలా సందడిగా హడావిడిగా వున్నారు. వస్తున్నవాళ్ళు లెక్కకు పదిమందికి మించి లేరు. వాళ్ళంతా దగ్గర పడేదాకా దొంకవారగా నిలబడ్డాడు రంగయ్య.

వెంకటచెట్టిగారబ్బాయి కుడికాలికీ, వేరే వొక పెద్ద దుంగకూ కలిపి ఒక గొలుసు వేశాడుతోంది.

దుంగని రెండు చేతులతోనూ ఎత్తుకుని, కుడిభుజాన పెట్టుకుని బరువుగా అడుగులు వేస్తున్నాడు అతను.

మిగిలిన పిల్లలంతా వాణ్ణి గేలిచేస్తూ — ఏడిపిస్తూ — కుడి ఎడమలా, వెనకా ముందూ — అల్లరి చేస్తూ నడిపించుకొస్తున్నారు.

వాళ్ళంతా తనని దాటి వెళ్తుండగా ఎవర్నో అడిగేడు, 'ఏంవిట్రా ఇది ?' అని. వాడు పెద్దగా నవ్వి 'బండకొయ్య' అని చెప్తూ వెళ్లిపోయాడు.

ఆ రాత్రి — నాయనమ్మ నడిగి 'బండకొయ్య' గురించిన వివరాలు తెలుసుకున్నాడు రంగయ్య. నిద్రపట్టలేదు బండకొయ్యని మోసుకొస్తున్న పిల్లవాడి కన్నీరే రంగయ్య కళ్ళముందు మెదలసాగింది.

అప్పట్నుంచీ రంగయ్యకి చదువంటే తేళ్ళూ, జెర్రులూ పాకినట్లవుతుంది 'చదువు' అనే మూడక్షరాల్నీ — ఉచ్చరించినా మహాపాపం అన్నట్టు భావించసాగేడు.

ఎవరన్నా చదువుకునే పిల్లల్ని చూసినప్పుడల్లా— వారు వధ్యశిలకు కొని పోబడుతున్న మేకపిల్లల్లా అనిపిస్తారు అతనికి.

ఊళ్ళోకి రెండు ఇంగ్లీష్ కాన్వెంట్‌లు వచ్చాయి. ఆ కాన్వెంట్లకి పిల్లల్ని తీసుకువెళ్ళడానికి చాలామంది రిక్షావాళ్ళు వాడుకల్ని కుదుర్చుకున్నారు. వాటిద్వారా నెలకొక "ఇంత" మొత్తం ఒక్కసారిగా చేతికొస్తుందని వారి ఆలోచన.

రంగయ్య మాత్రం ఆ పనిజోలికి పోలేదు. చదువుపట్ల అతనికున్న భావాలే దీనికి కారణం.

రంగయ్యకు ఈ ఆలోచనల్లోనే నిద్రపట్టింది.

* * *

ఉదయం బారెడు పొద్దెక్కింది.

వేపచెట్టుక్రింద కూర్చుని, అప్పటికి గంట నుంచీ గమనిస్తున్నాడు రంగయ్య.

రోడ్డుకు అవతలవైపు మూడంతస్తుల భవనం వుంది.

దానిలో ఏదో పెద్ద ఆఫీసు వుంది. ఆ ఆఫీసు దగ్గరికి పొద్దుటినుంచీ చాలా 'లాగుడుబండ్లు' వస్తున్నై. వచ్చిన కొద్దిసేపట్లోనే వచ్చినవి వచ్చినట్లే వెనక్కి వెళ్ళిపోతున్నై. కార్లూ, స్కూటర్లూ వున్న ఉద్యోగులంతా అటూ ఇటూ హడావిడిగా తిరుగుతున్నారు. బళ్ళవాళ్ళతో ఏదో

అక్షరం

మాట్లాడటం, పెద్దగా అరవడం, కేకలేసుకోవడం— జరిగిపోతోంది.

మరో అర్థగంటకి —

బండ్లు, బళ్ళ యజమానులు—వెళ్ళిపోయారు

ఆఫీసులో నుంచీ వో బాబు వచ్చాడు

'రిక్షా — వస్తావా ?' అన్నాడు రంగయ్య నుద్దేశించి.

తలకాయ ఊపి, రిక్షాతోసహా ఆఫీసు ముందుకు నడిచేడు రంగయ్య.

అతను లోపలికి నడుస్తూ, "మా పెద్దసార్— మాట్లాడతారు — రా" అన్నాడు. అనుసరించాడు రంగయ్య

పెద్దసార్ అడిగేరు, "ఈ ఆఫీసులో వున్న రికార్డంతా గాంధీ చౌక్‌లో బిల్డింగ్‌కి చేర్చాలి కుర్చీలూ, టేబుల్సూ, రేక్‌లూ, బెంచీలూ — అవేవీ తియ్యఖ్ఖర్లేదు కాగితాలూ, ఫైళ్ళూ మాత్రమే అంతా — వీళ్ళు చూపిస్తారు చూసుకో కావాలంటే నువ్వింకో రిక్షా అతన్ని తెచ్చుకో. సాయంత్రంలోగా 'షిఫ్టు' చేస్తేచాలు. ఒక్కడివే చేసుకున్నా నాకేం అభ్యంతరం లేదు."

ఆయన ముఖంలో చిరాకూ, విసుగుదల్లా, అస్థిమితత్వం వున్నాయి. పక్కన చేరిన ఇతర ఉద్యోగులతో అన్నాడు — "ఐ డోంట్ వాంట్ టు బి ఎక్స్‌ప్లాయిటెడ్ బై దోజ్ ఫెలోస్" అందరివైపూ ఒకసారి చూసేడు.

ఒకరిద్దరు, "యస్ .. యస్" అన్నారు

"ఇతనికి ఆ రికార్డంతా చూపండి" — పెద్ద సార్ ఆజ్ఞాపించారు.

కొంతమంది కదిలేరు వాళ్ళతో పాటు రంగయ్యా కదిలేడు.

"అవసరమైతే — ఇతనికింకో నాలుగు రూపాయలు ఎక్కువ ఇవ్వండి. వీడూ ఒప్పుకోకపోతే నేనే మోస్తాను—అంతే" చాలా దృఢంగా ఎవరితోనో చెప్తున్నాడు పెద్దసార్

రంగయ్య విన్నాడు ఇదేదో పట్టుదల బేరమనే విషయం అర్థమైందతనికి

రికార్డంతా చూసుకున్నాడు రంగయ్య. చాలా వుంది. గాంధీచౌక్ మూడు మైళ్ళుంది. ఒక్కడూ తలపడితే సాయంత్రందాకా తేలిగ్గా పడుతుంది

"ఎంత యివ్వమంటావ్ ?" సార్ అడిగేడు

రంగయ్య నీళ్ళు నమిలేడు. ఎంత అడగాలో నిజానికి అతనికి తెలీదు

"మీ యిష్టం సార్ మీరే చెప్పండి" అన్నాడు

ఆయనే "సరే—నేనే చెప్తాను" అని "అరవై రూపాయలు తీసుకో" అన్నాడు

రంగయ్య కళ్ళముందు ఆరు పదిరూపాయల కాగితాలు రెపరెపలాడినై

"అట్టాగే సార్" అనేశాడు

పని చకచకా సాగింది. ఉద్యోగులంతా కాగితాల్నీ, ఫైళ్ళనీ కట్టలుకట్టి అందివ్వడం వంటి చిన్న చిన్న పనులు సహాయం చేస్తున్నారు రంగయ్యకి

మొదటి 'ట్రిప్' అయ్యేసరికే కాఫీలు వచ్చినై రంగయ్యకీ ఇప్పించారు

మధ్యాహ్నం ఒంటిగంట దాటుతోంది అప్పటికి ఆరుసార్లు గాంధీచౌక్‌కి వెళ్ళివచ్చాడు రంగయ్య.

ఉద్యోగులంతా భోజనానికి పోతూ, రంగయ్యనీ హోటల్‌కి పిలిచేరు

'ప్లేట్ మీల్స్' చేశాడు రంగయ్య బిల్లుని ఉద్యోగుల్లో ఒకాయన తీసుకుని చెల్లించాడు పెద్దసార్‌కి ఆఫీస్‌కే 'కేరియర్' వచ్చింది.

ఏడుగంటలు కావస్తోంది

పని పూర్తిగా అయిపోయింది.

రంగయ్య వూపిరి పీల్చుకున్నాడు


పెద్దసార్ రంగయ్యని లోపలికి కేకేశాడు రంగయ్య ఆయన ముందు విలబడ్డాడు.

"అనుకున్నట్టు పని పూర్తిచేశావ్ నాకు చాలా సంతోషంగా వుంది" ఆపి చుట్టూ చూశాడు ఉద్యోగ బృందమంతా ఆయన మాటల్ని సమర్థిస్తున్న మొహాలతో నిలబడ్డారు

ఒకాయన అన్నాడు, "లారీ పెట్టివుంటే చాలా దండగ పడివుండేవాళ్ళం"

"బండ్లవాళ్ళుకూడా మనల్ని తినేయాలని చూశారు — " మరొకతను సన్నగా అన్నాడు.

"అందుకే — నేనీ 'ఇష్యూ'ని 'ప్రిస్టేజ్' క్రింద భావించాను. నిజంగానే, ఈ రిక్షా అతను ఒప్పుకుని వుండకపోతే — నేను నా స్వంత కార్లో



కొట్టించేసి వుండేవాణ్ణి. డ్రైవర్ లేడని 'హెజిటేట్' చేసేవాణ్ణికూడా కాదు.''

ఆయన మాటల్లో ఇంగ్లీష్ పదాలకి అర్థాలు తెలీలేదు రంగయ్యకి.

క్షణాల తర్వాత — ఉద్యోగుల్లో ఒకాయన — తొలిసారి రంగయ్యని పిలిచిన వ్యక్తి — పెద్దసార్‌ని ఉద్దేశించి చెప్పాడు, ''మనకివ్వాళ కాఫీ టిఫెన్లకీ, భోజనాలకీ అదీ అయిన ఖర్చంతా కలిపి 'వోచర్' తీసుకుందాం సార్.''

''యస్. యస్. అలాగే చెయ్యండి. ఐ ఎగ్రీ'' అంటూ రివాల్వింగ్ ఛైర్లో గిర్రున పక్కకి తిరిగి బల్లమీది మంచినీళ్ళ గ్లాస్ తీసుకుని గటగటా త్రాగేడు — పెద్దసార్.

''అయితే — నూటపాతిక రూపాయల నలభై పైసలకి రాస్తాను వోచర్'' అంటూ ఏదో కాగితం మీద రాయడం మొదలుపెట్టాడు మొదటి వ్యక్తి.

ఆ తర్వాత దానిమీద స్టాంపుని అతికించాడు. అది 'నోటుబిళ్ళ' అని రంగయ్యకి తెలుసు. ఆ కాగితాన్ని రంగయ్య ముందు వుంచి ''ఇక్కడ సంతకం చెయ్'' అంటూ చూపేడు.

రంగయ్య మనస్సు కలుక్కుమంది; గుండెల్లో ఎక్కడో సన్నటి బెజ్జం పడింది. ఆత్మ న్యూనతా భావం మొహాన్న దోబూచులాడింది. క్షణంసేపు ఏదో భావ సంఘర్షణకి లోనైనట్టు ఊగిపోయాడు.

— పెద్దదొర...

— నాయనమ్మ...



— నాయన...

— అయ్యవారు...

— చంద్రమౌళి...

— వెంకటచెట్టిగారి అబ్బాయి...

— అందరూ కళ్ళముందు మెదిలి అదృశ్యమైనారు.

వీళ్ళందర్నీ వెనక్కి నెట్టి — గంగమ్మ కనిపించింది. గంగమ్మ కొంగుచాటుగా బిక్కమొహం వేసుకుని 'అయ్యా, నే బడికెల్తానే' అంటున్న హనుమంతు కోరిక కనిపించింది.

రంగయ్య కళ్ళల్లో నీరు తిరిగింది.

ఆ ఉద్యోగికి సమాధానమేవీ చెప్పకుండా, టేబుల్‌మీది 'స్టాంప్ పేడ్'ని తెరిచి ఎడమచేతి బొటనవ్రేలుని దానిమీద అద్ది; కాగితంమీద 'నిశానీ' వేశాడు. తలవంచుకునే డబ్బు తీసుకున్నాడు — అరవై రూపాయలు!!

అరవై రూపాయలు తీసుకుని నూటపాతిక రూపాయల నలభై పైసలకి 'నిశానీ' వేసిన రంగయ్యని చూసి అతని దోసిట్లోని మూడంత మబ్బా ఫక్కున నవ్వింది. ఎదురుగా వేపచెట్టుకు వ్రేలాడుతున్న ''కాలం మారింది'' సినిమా పోస్టర్— ఆ నవ్వుతో శృతి కలిపింది.

ఏదో నిశ్చయానికి వచ్చినట్టు గబగబా అడుగులు వేసుకుంటూ ముందుకు సాగిపోయాడు రంగయ్య!

ఉన్నత శిఖరాలకు దారులు వేస్తున్న ఆ అడుగుల చూపు — రేపటి వెలుగువైపు!!

ఆ వెలుగు — ఇప్పుడూ ఎప్పుడూ — 'అక్షరం'!!! ★

వారఫలం

8-10-1982 శుక్ర వారం మొదలు
14-10-1982 గురు వారం వరకు

మేషం విద్యా వైజ్ఞానిక రంగాలలో కళా రంగంలో, పుస్తక ప్రకటన రంగంలో పత్రికా ప్రకటనలో ఈ జాతకులకు ప్రకాశం చెప్పదగిన వారం ధన లబ్ధి ఎలాగైనా అవకాశం గల వారం స్త్రీలకు వస్త్ర వాహన సేకరణకు, నూతన వస్త్ర సేకరణకు అనుకూల వారం వృత్తిలో ఉన్నతమైన స్థానం అందుకొంటారు

వృషభం ధన లబ్ధికి ఎలాగో అవకాశం గల వారం నీతి నిజాయితీలు ప్రదర్శింప బడుతాయి ముఖ్యుల రాకను గూర్చిన వివరాలు ఉత్తరాల మూలాన అందగలవు రాజకీయంగా చాలమందికి అనుకూలమే వ్యాపారంలో ఏదో యిబ్బందులు ఏర్పడుతాయి స్త్రీలకు ప్రాముఖ్య రంగాలలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది వస్తువులు సేకరించుకొంటారు

మిధునం మీతో వ్యాపారంలో పోటీ పడేవారున్నారు ముందువెనుకలు గమనించి మెలగాలి మీకు రాజకీయంగా అనుభవం ఉంటే, సదవకాశాలు కావాలనుకొంటే, ప్రయత్న మేతరువాయి అంతా సుముఖమే స్త్రీలకు వారమంతా కుటుంబ భారంతో, హడావుడితో జరిగిపోతుంది

కర్కాటకం అన్ని రంగాలలో అభివృద్ధికర వారమే అయిన వారితో ఏవో మాట పట్టింపుల సన్నివేశాలు ఉంటాయి ఇరుగు పొరుగువారితో యిబ్బందులు, ప్రయాణాల్లో అనానుకూలత ఏర్పడే అవకాశం కూడా లేకపోలేదు స్త్రీలకు మాట పట్టింపులు వ్యాపారంలో యిబ్బందులు సంతానాన్ని గూర్చిన చింతనకు అవకాశం గలదు

సింహం చాలమంది విషయంలో చెప్పదగిన అంశం ఆరోగ్యం ఎంత శ్రద్ధగా చూచుకొంటే అంత మేలు చాలమంది మీ సహాయం కొరకు ఎదురుచూస్తారు, గమనించండి స్త్రీలకు నాలుగు విధాల మేలు, కించిత్తు లబ్ధిగల వారం

కన్య ఉద్యోగంలో ఒడిదుడుకులు చెప్పదగిన వారం వ్యవహారంలో పెద్దగా మీకు అనుకూలం అని చెప్పడానికి వీలులేదు. కోర్టు వ్యవహారాలుంటే, వెనుక ముందులు ఆలోచించి మెలగాలి స్త్రీలకు: సుఖశాంతులకు లోపం వస్తువులు పోగొట్టుకోవడం, యిలాంటి చెడుఫలితాలుంటాయి.

తుల అకాలభోజనం, అనవసరంగా పరులతో ఘర్షణ ఏర్పడటం, చేసిన పనే మరలా చేయవలసి రావటం, పోయిన వస్తువుల విషయం ఎంత యోచించినా తోచక పోవటం, కించిత్తు ఆరోగ్య భంగానికి అవకాశం గల వారమే స్త్రీలకు వృత్తిలో పెంపు, ఆదాయమున్నది

వృశ్చికం మీరు ఆలోచనలతోనే ప్రొద్దుపుచ్చకండి, యత్న కార్యంలో విజయం సాధించగలరు ధనాదాయానికి లోపంలేదు మీ వలన మేలు పొందిన వారు, ఏదో విధంగా సహాయపడనున్నారు స్త్రీలకు నూతనంగా కొందరకు ప్రత్యేకంగా అవకాశాలు ఏర్పడుతాయి

ధనుస్సు ఆదాయం కొరకు పెద్దగా ప్రాకులాడకండి అనుకూలసమయంలో, ఆదాయం, ధనలబ్ధి, పెద్దల ఆదరణ, అధికారుల మూలాన జరుగదగిన పనులు సుకరంగా నెరవేరగలవు, గ్రహించాలి స్త్రీలకు కళా సాహిత్య రంగాలలో సదవకాశాలు లభిస్తాయి గ్రహించుకోండి

మకరం అధికారుల ప్రాపకానికి, పెద్దల ఆశీర్వాదానికి, మిత్రుల సహకారానికి, బంధువుల వలన జరుగవలసిన పనులు సుకరంగా జరుగుటకు అవకాశం గలవారం చాలమందికి దూరదేశప్రయాణాలు తగలటం చెప్పదగిన అంశం స్త్రీలకు ధనాదాయమే గాక ఉద్యోగంలో అభివృద్ధి గల వారం

కుంభం మేలు పొందనున్నారు ముఖ్యంగా కళా సాహిత్య రంగాలలో సదవకాశాలు లభిస్తాయి బంధు సమాగమం, మిత్రుల సహకారానికి అవకాశంగల వారమే స్త్రీలకు వస్తువాహనాలు కొనుగోలుచేయుటకు అవకాశం, బంధు సమాగమానికి అవకాశంగల వారం

మీనం అభిమానులు, ఆదరణ చూపేవారు ఎవరో మీకు సహాయం చేసి, ఒకానొక విషయంలో మిమ్ముల నిలబెట్టనున్నారు ఏమయినా లావాదేవీలలో ఎంతో జాగరూకత అవసరం స్త్రీలకు ఉద్యోగ సంపాదనార్థం చేసే యత్నాలు ఫలిస్తాయి ఆరోగ్య విషయంలో శ్రద్ధ కావాలి

— విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి ★


మీకు మీరుగాగమనించండి!

ఇతర డిటర్జెంట్ ఉతికే బిళ్ళ లకన్నా బరువు రెండు రెట్లు ఎక్కువ. ధర కేవలం కొద్ది పైసలు ఎక్కువ!

300 గ్రాములు రూ. 3·40 (స్థానిక పన్నులు అదనం)

టోటల్

నీలి డిటర్జెంట్ ఉతికే బార్



మొదటి "నిజమైన" డిటర్జెంట్ బార్!

టోటల్ - ఉతికే బార్ రీతిలో ఉన్నది. మరియు అధికమైన శుభ్రపరిచే నీలి డిటర్జెంట్ శక్తి ఉన్నది మరి ఇంకేమి? పొదుపుగ ఉతికేందుకుగాను ఇది ఐదు చేతికనువైన భాగాలు కలిగివుంది

కేవలం కొద్దిపైసల హెచ్చుకే రెండు రెట్లు బరువు!

ఒక నిర్దిష్టమయిన డిటర్జెంట్ కేక్ 125 గ్రాముల బరువు కలదానికి మీరు ఎంత ఖర్చుపెడుతున్నారు? 250 గ్రాముల "టోటల్" ధర కేవలం రూ. 2.67. (300 గ్రాములకి రూ 3.40) అదీను మామూలు డిటర్జెంట్ కేక్‌లకన్న రెండు రెట్లు బరువు ఎక్కువ కేవలం కొద్ది పైసల హెచ్చుకే!

ఉతుకుటకు చేతికనువుగా ఐదు భాగాలు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తమిళనాడులలో దొరుకును.

MCA-TDB-51TEL R

కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ బెంగుళూరు వారి ఒక నాణ్యమయిన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు-560 052

సీరియల్

కాలం కరిగాక

వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

కొంతమందికి ఎదుటివాళ్లు సుఖంగా ఉంటున్నారంటే కడుపుమంట ఏదో అసూయ వాళ్లకు కష్టాలొచ్చిపడితే సంతోషిద్దామని అంతర్గతంగా కోరిక కర్మం చాలక వాళ్లు దెబ్బతింటే ఆ దుర్దశ ప్రాప్తించడానికి కారణాలు వెతకటంలో ఎక్కడలేని కుతూహలం చూపుతారు వాళ్లేడుస్తుంటే వీళ్లకి సరదా — అంత కసి వాళ్లంటే ఏం పైశాచిక ప్రవృత్తో అది

ఇబ్బందిగా కదిలారు కేశవరావుగారు 'ఈవిఘ్నమెభ్యపెట్టగలనా ?' అని సందేహిస్తూనే

''వివాహ తంతు నడిపిస్తేనేగానీ భార్యాభర్తలవరకే నియమం మనబోటివాళ్లకేనే అక్కయ్యా! ఈ తరం వాళ్లకి వెనకటి పద్ధతులు నచ్చవు మనలా ఒక ఏర్పాటుకు కట్టుబడరు వాళ్లవన్నీ కొత్త కొత్త విధానాలు — కలిసి కాపురం చేస్తున్నారు ఫలితంగా పుట్టిన పిల్లలున్నారు అదే అసలయిన పెళ్లి వాళ్ల దృష్టికి'' అన్నారు అటూ ఇటూ గాకుండా

మూడు ముళ్ల బంధమంటూ ఏర్పడలేదూ అని నమ్మించగలిగితే వారి అనుబంధం ఎన్నేళ్లదయినాగానీ, ఎందరు పిల్లలన్నా కలగనీ దానికంత ప్రాధాన్యతా, విలువా ఇవ్వరు సుబ్బాయమ్మబోటివాళ్లు అదీ ఆయన ఆశ

''నా దగ్గిరా నీ కుప్పిగంతులూ — '' అన్నట్టు చూసింది సుబ్బాయమ్మ

అదోలా మొహం పెట్టి, ''అలా అన్నాడా మురళి ? చూశావా ఆ సోఫియా — అదేలే — ఆ అమ్మాయి పేరు అదేనటలే — చెప్పింది మురళి మతం పుచ్చుకున్నాడట 'రిజిస్ట్రారాఫీసులో పెళ్లికూడా చేసుకున్నాం నాలుగేళ్లక్రితం' అంటోందా అమ్మాయి అంతా అబద్ధమేనన్న మాట'' అన్నది ఏమెరుగనట్టుగా

నిలువుగుడ్లు పడ్డాయి కేశవరావుగారికి

'అమ్మ సుబ్బాయమ్మా ఎంత టక్కరిదానివే ! అన్నీ ఆరాతీసే మళ్లీ నన్ను కంగించడానికి వచ్చావా? నీ నక్కబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు!' అనుకున్నారు

''ఏమో ఏది నిజమో ఏది అబద్ధమో ఇక్కడున్నవాళ్లం మనమేమి నిర్ధారించి చెప్పగలం ?'' అంటూనే సుబ్బాయమ్మ చేతులు మరోసారి అందుకున్నారు ''వసంతకా నాలుగక్షింతలు పడేవరకూ ఈ బాగోతాలేవీ బయటపడకుండా కాపాడే భారం నీ మీద మోపుతున్నాను అక్కయ్యా ! ఈ ఇంటి పరువూ ప్రతిష్ట నిలపటమిప్పుడు నీ చేతుల్లోవుంది ఏం చేస్తావో ? ఆ కోకిల— ఆవిడన్నా ఫరవాలేదుగానీ ఆ గుంటనక్క పార్వతీశం వాళ్ళనోళ్ళు ఎవరి దగ్గరా జారకుండా చూడాలి ముందు ఈ ఆపద ఎల్లాగో గడిపి నువ్వే పుణ్యం కట్టుకోవాలి '' అన్నారు ప్రాధేయపూర్వకంగా, దొంగకు తాళాలప్పగించటంలోగల ఔచిత్యాన్ని పాటిస్తూ

''అలారా దారికి'' అనుకున్నది అతిశయంగా సుబ్బాయమ్మ

''ఆ సంగతిసరే అలా పెట్టు ఇంక వీళ్లిక్కడే మకాం చేస్తేమటుకు నేనుగాదు— ఆ బ్రహ్మరుద్రాదులైనా కప్పిపెట్టి వుంచలేరు ముందర వాళ్ళు ప్రయాణం కట్టే ఏర్పాటుచూడు'' చేతులు విడిపించుకుంటూ అన్నది సుబ్బాయమ్మ

నుదుర్రాచుకుంటూ ''మరే—మరే '' అన్నారు గుబులుగా కేశవరావుగారు

నిజమే తక్షణ కర్తవ్యమదే వాళ్లు వెళ్లకపోతే ఎటువంటి పర్యవసానాన్ని చూడవలసివస్తుందో? కానీ సోఫియా వింటుందా? ఎలాగ వదిలించుకోవటం?

ఆయన్నాలోచనల కొదిలేసి సుబ్బాయమ్మ క్రింది కొచ్చేసింది ?

* * *

కామేశ్వరమ్మ ఆదేశానుసారం కోకిలాంబ సోఫియా పిల్లలకు హాల్లో విస్తరవేసి వడ్డన చేసింది

మనస్సులో చివుక్కుమనిపించింది సోఫియాకి

అందుకే అంటారు— అయిన వాళ్లకి ఆకుల్లో కానివాళ్లకి కంచాల్లో అని ఓ పక్క కోకిలాంబ పిల్లలు వంటిట్లో భోంచేస్తూవుంటం కనిపిస్తోంది ఈ ఇంటి వారసులు తన పిల్లలు ఎవరో పై వాళ్లకి పెట్టినట్టు చావిట్లోనా ?

నోరుచేసుకుందామా అనిపించింది సోఫియాకి

''చూశారా ఆ పక్షపాతం ?'' అన్నది మురళితో ఫిర్యాదుగా

మురళి సముదాయించాడు ''ఆ పిల్లలు వంటిల్లంతా గలీజు చేసేసారు— చూస్తున్నావుగా అందుకని ఇక్కడ పెట్టినట్టున్నారు నువ్వేమీ తొందరపడకు'' అన్నాడు

ఆ మాటలమీద నమ్మకం కుదరకపోయినా ఎదురు చెప్పక ఊరుకున్నది సోఫియా మౌనంగా పిల్లలకి అన్నం తినిపించేసింది

ఈ లోపల కోకిలాంబ పిల్లల భోజనాలు కూడా అయినాయి అక్కడ ఎంగిళ్లుఎత్తి కోకిలాంబ శుభ్రం చేసిందికూడా

ఇక భోజనాలగది ఖాళీ ఉనట్టేకదా ! మురళి అన్నదే నిజమయితే తమ ఇద్దరికన్నా అక్కడ వడ్డించాలి మరి

సోఫియా ఓపికపట్టి చూస్తూనే వుంది

ఉహూ — కోకిలాంబ రెండు విస్తరాకులు పట్టుకొచ్చి హాల్లోనే పరవబోతోంది

'ఇప్పుడేం చెబుతారు సాకు ?' అన్నట్టు మగడి వంక వాడిగా చూసి, ''ఏమిటి ఇక్కడ పెడుతున్నారు ?'' అన్నది సోఫియా నొసలు చిట్లించి కటువుగా

కాస్త కంగారుగా అనిపించింది కోకిలాంబకి కామేశ్వరమ్మ కోసం దిక్కులు చూసింది ఆవిడా చుట్టుపక్కలే లేదు

పూర్వం మహారాజులు శత్రువులమీదికి దాడికి వెడలేటప్పుడు చతురంగ బలాన్నీ ముందుకు నడిపి, ఆ వెనగ్గానీ రంగంలోకి అడుగెట్టేవాళ్లు కాదుట అలాగ — కోకిలాంబకి పని అప్పగించి తను మాత్రం ఎక్కడికో తప్పుకున్నది కామేశ్వరమ్మ

కోకిలాంబ జబాబుకోసం వెతుక్కుంటూ నిలుచుండిపోయింది

ఆవిడ అవస్థ కనిపెట్టి, మురళి ''మధ్యన ఆవిణ్ణి గదమాయిస్తావేం ? అయినా పేచీకి కాకపోతే ఎక్కడ పెడితేనేమిటి ? ఎక్కడ తిన్నా వడ్డించేదంతా ఒకటి కాదా'' అని విసుక్కున్నాడు

గయ్యిమన్నది సోఫియా ''అహా అలాగా ! ఇకనేం జోలిపట్టండి ఒక ముద్దపడేస్తారు వీధరుగుమీద తినిపోవచ్చు'' అంటూ రంకెలు వేసింది

మురళిలాగ రాజీ పడిపోవటానికి సోఫియాకి ఏమాత్రం ఇష్టంలేదు తమలో ఏ మాత్రపు లొంగుబాటు ధోరణి కనిపించినా ఆ అత్త తమని

జరిగిన కథ–18 : కేశవరావ్, చిదంబరం ఇద్దరూ కలిసి 'ప్లాస్టిక్ అండ్ కేన్' ఫ్యాక్టరీ పెట్టి బాగా అభివృద్ధి చేస్తారు చిదంబరంగారి అబ్బాయి గోపీకృష్ణకి తమ అమ్మాయి వసంతని ఇచ్చి పెళ్లి చేయాలన్న ఆశ కామేశ్వరమ్మ పడగా కేశవరావ్ తమ వంశానికి మురళి వేసిన మచ్చను గుర్తు చేస్తాడు అదీగాక చిదంబరం తండ్రి పరమ చాదస్తుడు కానీ చిదంబరం గారింట్లోని వాళ్లే వసంతని కోడలిని చేసుకోవటానికి సుముఖత చూపటంతో పెళ్లి ఖాయమవుతుంది అసలే తమ గుట్టు ఎక్కడ రట్టు అవుతుందోనని లోలోపల మథనపడుతున్న కామేశ్వరమ్మ మురళి భార్యాపిల్లలతో రావడంతో షాక్ తింటుంది ఏదో విధంగా వీళ్లని ఇక్కడి నుండి పంపేయటానికి ప్రయత్నించినా సోఫియా అంతంత మాత్రానికే లొంగే ఘటంలా లేదు

లోకువ కట్టేసి; ఇక్కణ్ణించి ఉద్వాసన చేస్తే ఆలోచన ఒదులుకోదేమోనని సోఫియా భయం

వెయ్యటమో మానటమో తెలీని సంకోచంతో నిలబడిపోయిన కోకిలాంబతో,

"ఎవరి పురమాయింపిదీ ?" అని దీర్ఘం తీస్తూ ప్రశ్నించింది

కాస్త వూపిరి తెచ్చుకుని "మా వదినే" అంది కోకిలాంబ తన తప్పేంలేదన్నట్టు

"మాడు కోకిలత్తా వంటగది కాదుగదా— భోజనాల గదిలో మాకు వడ్డిస్తేనేం ? అమ్మనడగ రాదూ—" ఎలాగో ఒకలాగ తగాయిదా లేకుండా సర్దుబాటు చెయ్యమని మురళి తాపత్రయం

ఆ సరస లక్షణం సోఫియా దగ్గర పూజ్యం

"అయ్యో ఖర్మ మీ వాళ్ళని మీరే అలా దేబిరించడానికి మీకు సిగ్గెయ్యటం లేదటండీ?" అంటూ మాటలోనే భర్తని అడ్డుకున్నది

ముందుకు చొచ్చుకునిపోయి హుందాగా వుండాలిసిన మగాడు అర్భకంగా, చచ్చుతనంగా ఉంటే అసహ్యం సోఫియాకి కించతోనూ ఆవేదనతోనూ దీనమైపోయిన మురళి మొహం చూస్తుంటే ఆమెకు ఒళ్లు మండుతోంది

"ఏమిటో అడగాలిట ! ఏమిటండీ అడిగేది ? అడిగితే అదుగుబొడుగే మిగులుస్తారు పదండి — పెట్టుకు తిందాం" అంటూనే రెండడుగులు ముందుకు వేసేసింది సోఫియా

కోకిలాంబ నిశ్చేష్టురాలై చూస్తోంది

అంతకుముందే మేడమెట్లు దిగి జరుగుతున్న గడబిడ నయనానందంగానూ, వీనుల విందుగానూ చూస్తూ వింటూన్న సుబ్బాయమ్మ మటుకు ఏదో అఘాయిత్యం అయిపోతున్నట్టు,

"అయ్యో అయ్యో దేవతార్చన ఎదురుగుండానే కనిపిస్తుందే అమ్మడూ !" అంటూ సణిగింది నట్టునట్టుగా

"ఆగు అక్కడే !" ఎక్కణ్ణించో దూసుకు వస్తూ గద్దించింది కామేశ్వరమ్మ

అదే సమయానికి సోఫియాని వెనక్కి గుంజాడు మురళి, "ఏమిటా దూకుడు ?" అంటూ

"పిలవని పేరంటంగా వచ్చినదానివి పెట్టిన చోటున చచ్చినట్టు తిని సజావుగా వెళ్లు" కామేశ్వరమ్మ హుంకరించింది

నిటారుగా అయింది సోఫియా "వెనక్కి తిరగటమా ! అంత గుండె నిబ్బరం లేనిదాన్నయితే అసలు రావాలనే సంకల్పాన్నే ఒదిలిపెట్టేదాన్ని ఆది తెలుసుకోండి ముందర" అన్నది

"నీ తాతగారి ముల్లె పాతిపెట్టేవనా — ఎందుకు వెళ్లవ్ ?" కామేశ్వరమ్మ నిరసన

"అబ్బే — నాదేమున్నదిక్కడ ! నీ తాతగారి ముల్లె దాచిపెట్టేవటగదా — అది దోచుకుతిందామనీ !" సోఫియా వెటకారం

కామేశ్వరమ్మ మొహం జేవురించింది "నువ్వంటే నువ్వంటావా—జాగ్రత్తగా మాట్లాడు" అంది కోపంలో గొంతు తడబడిపోతుండగా

"ఇచ్చి పుచ్చుకోవటం తెలిసినవాళ్లను గౌరవించాలిగానీ, నాకు మర్యాద ఇవ్వనివాళ్లకి నేనెందుకు మర్యాద ఇవ్వాలి ?

ఏ కోడలూ తాతముల్లె వుందని అత్తవారింటికి రాదు తాతగారి ముల్లె ఉన్నా అది కోడళ్ల హక్కూ కాదు అది మీకూ తెలుసును

ఆ హక్కు వుండేది కొడుకులికి ఆ కొడుక్కు పుట్టిన మనవలికి వాళ్లనిబట్టే మీరు ఇక్కడ వుంటున్నారు వాళ్లనిబట్టే నేనూ ఇక్కడ వుందామని వచ్చాను నిముష నిముషమూ ఫో—ఫో అంటానికి మీరెవరు ?" తల ఎగరేసింది సోఫియా

కామేశ్వరమ్మ పౌరుషంగా ఏదో అనబోయింది

ఆపాటికి ఈ గలభా పైదాకా వినిపించి గావును కేశవరావుగారు క్రిందికి దిగివచ్చారు

భర్తని చూస్తూనే కామేశ్వరమ్మకి డగ్గుత్తిక పడింది


ఏం ప్రారబ్దం ఇది ఏనాడు ఎదురు లేకుండా ఏక ఛత్రంగా ఏలిన తనఇంట్లోనే తనకు ధిక్కారం! ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనక చచ్చినట్టు ఒక పిల్లకాకి చేతిలో పరాభవం !

ఆ ఉలుకులోపాటు ఆ దాడిని ఎదుర్కొతగిన సాధన సంపత్తి లోపించటమొకటి ఆమెను ఎన్నడూ లేనంతగా కృంగదీశాయి కుమలజేశాయి ఆమె స్వాతిశయం మీద గట్టిదెబ్బ తీశాయి

ఇన్నాళ్లూ తగిలినవి పోలీసు దెబ్బల్లాంటివి లోలోపల ఎంత దిగనాసిల్లినా పైకి ఆ బోరు దక్కుతోందన్న తృప్తి వుండేది

ఇప్పుడు జరుగుతోంది నడివీధిలో వివస్త్రను చేయటంలాంటిది తలఎత్తుకోనీయని అవమానమే కాదు ఆ మాయని మచ్చ ముందు జీవితంలో కలిగించబోయే అనర్థకం ఎంతని !

'తన బ్రతుకు అందరి ముందరా ఎంత హీనమయిపోయిందీ !' ఆమె కళ్ల నిండుగా నీరూరింది



ఈ లోపున సోఫియాని మురలి దాదాపు బల వంతాన గదిలోకి నెట్టుకు వెళ్ళాడు

ఆ రాత్రి ఎలాగో బతిమలాడి సోఫియాతోనన్నా తినిపించగలిగేరుగానీ కామేశ్వరమ్మతో మాత్రం ఎంగిలి పడేయించ లేకపోయారు ఎవ్వరూ

కామేశ్వరమ్మ ఆ రాత్రి అభోజనముండటమే కాదు– అశాంతి, ఆందోళనలతో జాగారం కూడా చేసింది

* * *

చీకట్లు పోయి వెలుతురు వచ్చింది యాంత్రికంగా పనులు సాగుతున్నాయి

సోఫియా ''అది ఎక్కడున్నదండీ ?'' ''ఇవి ఏమిటండీ ?'' అని అడుగుతూ ఆ వంకన చొరవగా ఇల్లంతా తిరుగాడాలని ఉబలాటపడుతోంది

అయితే అసలావిణ్ణి గది కదలనీకుండా చైడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు — ఏ టైముకి కావాల్సినవి ఆ టైముకి గదిలోకే సప్లై చేసేస్తూ— సుబ్బాయమ్మా, కోకిలాంబాను

ఆ సేవల అంతరార్థం సోఫియామీద ప్రేమా వల్లకాదూ కాదు– ఆవిడ నడిచినంత మేరా మైల పడిపోతుందనే చాదస్తం

ఇవన్నీ కంటి చివరలనించీ కనిబెడుతూనే వున్నది కామేశ్వరమ్మ కానీ ఏ వాఖ్యానమూ చెయ్యగల ఓపికా, ఉత్సాహమూ లేనట్టు నిర్లిప్తంగా వూరు కుంటున్నది

సమయం గడుస్తోంది సుమారుగా ఎనిమిదీ ఎనిమిదిన్నర అవుతుంది — కేశవరావుగారు ఫలహారం ముగింపులో వున్నారు

ఆదరాబాదరా వంటింట్లోకి వురుకుతున్నట్టు వచ్చింది సుబ్బాయమ్మ ''మీ వియ్యంకుడి ఇంటి నించి మనిషి వస్తున్నాడు కేశవా'' 'బీ ఎలర్ట్' అన్నట్టు హెచ్చరించింది అదే వూపున హాల్లోకి వచ్చి సోఫియా ఉన్న గదిముందు వాలింది ''కాస్సేపు లోపలే వుండమ్మడూ '' అంటో ఒక ఆర్డరు జారీ చేసి తలుపులు దగ్గరగా లాగి గొళ్ళెం పెట్టింది

ఓహో ఎంత చురుకుతనం! ఏమి తెలివి తేటలు!!

కా లం క రి చా క

పెరట్లో పని చేసుకుంటున్నావిడకి గేటు తెరుచుకునొచ్చే మనిషి జాడ ఎట్లా తెలిసిందో! వస్తున్నాడన్నా మాట చెవిని పడంగానే మనశ్శరీరాలు నిశ్చేష్టమయిన తమ మాదిరిగా కాక, దరిశనం నిషేధమయిన వాళ్లని మాయమంత్రం చెయ్యాలని సమయానికి ఎలా తట్టిందో!

సుబ్బాయమ్మ అప్రమత్తతకీ, సమయస్ఫూర్తికీ లోలోపలే అభినందించారు కేశవరావుగారు

వచ్చినతను చిదంబరంగారి గుమాస్తా కేశవరావుగారిని ఉన్నపాటున పిల్చుకురమ్మన్నారన్న వార్త మోసుకొచ్చేడు

''ఎందుకూ ?'' అంటోంది కామేశ్వరమ్మ! అదురు దాచుకుంటూ

''తెలియద''న్నాడతను

''ఫోను వుండగా మనిషిని పంపడమెందుకో ?'' అన్నది ఎవరితోటో అంటున్నట్టు

'తెలిసిపోయిందా అప్పుడే ?' లోపల మథన ఆరంభమయింది

''ఏమోనండి వెంటబెట్టుకు మరీ రమ్మన్నా రండి '' తననే ఆ ప్రశ్న అనుకుని జవాబు అప్పగించా డతను

నడుస్తున్న సంభాషణ వినిపిస్తూనే వుంది కేశవరావుగారికి పళ్లెంలో చేయి కడిగి లేచారు

''వస్తున్నానని చెప్పు '' అన్నారు ఇవతలికి వస్తూ

అతను వెళ్లిపోయేడు

బట్టలు మార్చి తయారయారు కేశవరావు గారు ఆయన గడపదాటుతూ తనవెంట వెంటే తిరుగుతున్న భార్య మొహంకేసి చూశారు ముక్కోటి దేవతలకీ మొక్కుకుంటున్న కామేశ్వరమ్మ గాలిలో దీపం పెట్టినదానిలా వుంది

* * *

రామయ్యగారు అతి ప్రశాంతంగా వున్నారు

తమ జడుపు రజ్జు సర్పభ్రాంతిలా అకారణ మయినదేనా ?

ఇటీవల పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం ఛాప్టర్‌ని మంత్రి శ్రీ రామకృష్ణమరాజు జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం ఛాప్టర్ అధ్యక్షులు శ్రీ టి ఎన్ రథ్, శ్రీ కె ఎం రెడ్డి గార్లని కూడా చిత్రంలో చూడవచ్చు



సోఫియా వృత్తాంతం తామూహించినట్టుగా వీరివరకూ రాలేదా ?

తన పిచ్చిగానీ — ఇంటికి అటూ ఇటూ ఉన్న కిటికీ తలుపులన్నీ మూయించారు సోఫియాని ఇటు పెరట్లోకీ, అటు వాకిట్లోకీ వెళ్లనీకుండా సుబ్బాయమ్మ ఎప్పటికప్పుడు చాకచక్యంగా మళ్లిస్తోనే వుంది పక్కింటికిగూడా అలికిడి వినరాకుండా కట్టు దిట్టం చేశారు ఇంట్లో మనిషి బైటక్కదలలేదు అప్పుడే బైటకుపొక్కే ఆస్కారమెక్కడా!

మరి రామయ్యగారు తన రాకను గుర్తించీ పలకరించడేం ? రమ్మని ఆహ్వానించడేం ? కనీసం నవ్వనైనా నవ్వడేం ?

ఆ శాంతమంతా తుఫాను ముందర సముద్రాని కుండే గాంభీర్యమా ?

చిదంబరం కూడా తన్నిచూసీ చూడనట్టుగా లోపలికి పోతాడేం ?

తండ్రిచేతులో నాకు జరగబోయే పరాభవం చూడలేక ముందే తప్పుకుంటున్నాడా ?

అంతా అనుమానమేగానీ బహుశ తనకు అతిథి మర్యాదల కొరకేమో అతనలా వెళ్లిందీ ?

తను ఇప్పుడీ ఇంట్లో పొందబోయేది సత్కారమా — తిరస్కారమా— ?

ఎటూ తేల్చుకోలేని ద్వంద్వభావ చిత్తంతో అట్టే నిలబడిపోయారు కేశవరావుగారు, రామయ్య గారింటి సింహద్వారం వెలుపల

''నీ కోసమే చూస్తున్నాను '' అన్నారు రామయ్యగారు ''రమ్మన''యినా అనకుండానే

కేశవరావుగారి అడుగు ముందుకు పడింది

''సూటిగా సమాధానం చెప్పు కేశవరావ్ నువ్విప్పుడు నడిచిన చోటు నేను గోమయంతో శుద్ధి చేసుకోవాల్సిన అవుసరం వున్నదంటావా లేదంటావా ?'' తీక్షణంగా చూస్తూ అడిగారు రామయ్యగారు

సోసాకేసి నడవబోతున్న కేశవరావుగారు కాళ్ళు భూమికి అతుక్కుపోయినట్టు ఇక కదల్లేకపోయారు

''ఏమిటి ? పరాచికమాడుతున్నారా ? గోమయ మేమిటి— శుద్ధేమిటి ? మీరంటున్నది నా కర్థం కావటంలేదు '' అన్నారు ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ

''నీతో పరాచికమేమిటి ?'' రామయ్యగారి కను బొమలు ముడిపడ్డాయి ''నేను ఆచారవంతుణ్ణనీ, వంశభ్రష్టులయిన వాళ్ల నీడ పడిన స్థలంకూడా నాకు తాకరానిదేనని, వాళ్ల గాలిసోకినా స్నానం చేయ్యాలిసిందేననీ నీకు తెలీదూ— ?''

''ఎవర్నిగురించి మీరు మాట్లాడుతున్నది ?'' నోటితడి ఆరిపోతోంది కేశవరావుగారికి

''తెలీనట్టు నటించకు నీ కొడుకు కిరస్తానం పుచ్చుకోలేదూ ?'' వేలెత్తి చూపుతూ అన్నారు రామయ్యగారు ''ఆ నలుపు నిన్ను అపవిత్రుణ్ణి మాత్రమే చేసింది— మా కళ్లుగప్పి మాకుగూడా ఆ పాప పంకిలాన్ని అంటించ జూసావే — ఆ ద్రోహానికి నిన్ను ఆ దేవుడుకూడా క్షమించడు నీకు మరి పుట్ట గతులుండవు '' ఆవేశంలో ఆయన సభ్యత మితులు దాటిపోయారు


అయింది అయిపోయింది నిజం నిప్పులాంటి దంటారు ఆ నిప్పుని చేతులతో ముయ్యాలని

ఇప్పుడు! ప్రపంచ ప్రసిద్ధమైన పసిమిఛాయ రహస్యం ఇండియాలో!

క్లియర్-టోన్

ప్రత్యేక దినుసు చర్మానికి తేటను, పసిమిచాయను తెస్తుంది-ప్రకృతి సిద్ధంగా.

శాస్త్రీయమైన సూత్రం మచ్చల్ని, కళంకాల్ని తొలగిస్తుంది.



మేలైన సూర్యకవచం చర్మం నల్లబడటాన్ని అరికట్టుతుంది.

సమృద్ధిగా చెమ్మనిచ్చే పదార్థం చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

పరిపూర్ణమైన పసిమిఛాయ క్రీం

ప్రపంచమంతటా వివిధ దేశాలలో లక్షలాది సుందరులు క్రమంతప్పకుండా వాడుతున్నారు, **క్లియర్-టోన్**.

అంతర్జాతీయ ఔషధ శాస్త్రపరిశోధనా ఫలితమైన ఈ శాస్త్రబద్ధమైన పసిమిచాయ సూత్రీకరణను నికొలాస్ లాబరేటరీస్ ఇండియా లిమిటెడ్ వారు మీకందిస్తున్నారు.

అంతర్జాతీయ స్వీకరణ పొందిన సూత్రం **క్లియర్-టోన్** మీ చర్మానికి తేటను పసిమి-చాయను తెచ్చేందుకు, ఇండియాలో లభించే మరే యితర క్రీంలోనూ లేని ఒక ప్రత్యేక దినుసు కలిగి ఉంది.

క్లియర్-టోన్ క్రీం మీ చర్మానికి మరింత పసిమిచాయను తెచ్చేందుకు, మచ్చల్ని కళంకాల్ని తొలగించేందుకు ప్రకృతి సిద్ధంగా పనిచేస్తుంది. అందులోని శాస్త్రీయ సూత్రీకరణ హాని కలిగించే అల్ట్రావయొలెట్ కిరణాల నుండి మీకు రక్షణ కలిగించి, మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టుతుంది. అంతేకాదు, **క్లియర్-టోన్** మీ చర్మాని కవసరమైన చెమ్మను అతి సున్నితమైన పద్ధతిలో ఇస్తుంది అతేకామీకై మీరే చూడండి. **క్లియర్-టోన్** క్రమం తప్పకుండా వాడండి, మరి 6 వారాల్లో దాని ఫలితాల్ని చూసి వళ్లు పులకరించి పొండి.

ప్రపంచమంతటా ప్రఖ్యాతిచెందింది






మేలైన సూత్రం
మేలైన చర్య

పసిమిచాయ రహస్యం-ప్రకృతి సిద్ధంగా క్లియర్-టోన్

లండన్. పారిస్. న్యూయార్క్.

daCunha/NICL/3/81-TL



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

సి పి — కోవెలకుంట్ల

నాకు గుండె పెద్దది అయింది అని డాక్టరు చెప్పారు రక్తము ఎక్కువ వల్ల అని మాత్రలు, ఇంజక్షన్‌లు వాడమన్నారు ఎనిమిది నెలలనుండి మందులు వాడినా నెప్పి తగ్గలేదు దీనికి ఏమి చెయ్యాలి ?

★ గుండె పెద్దదవటానికి చాలా కారణాలు ఉన్నాయి వాటిలో అనీమియా ముఖ్యమైనది నెత్తురులోని హిమోగ్లోబిన్ ప్రమాణం ఎంత ఉన్నది తెలుసుకోవటం అవసరం ఆ ప్రమాణం మామూలు స్థితికి వచ్చేదాకా చికిత్స తీసుకోవటం అవసరం అనీమియా లేదని నిర్ధారణ అయినప్పుడు ఇతర హృద్రోగాలు ఉన్నదీ లేనిదీ తెలుసుకోవాలి హృదయం మామూలుకన్నా పెద్దదిగా ఉందని అనుమానం వస్తే కార్డియాలజిస్టులచేత పరీక్షింప చేసుకొని తగిన చికిత్స పొందవలసి ఉంటుంది

బి ఎస్ ఆర్. — మాజీవీడు

నాకు 50 సంవత్సరములు దాటినవి నాకు 5 సంవత్సరముల నుండి చాలా ఆయాసము వస్తున్నది చాలా మందులు వాడినాను కాని తగ్గలేదు ?

★ ఆయాసం రావటానికి గల కారణాలను తెలుసుకోవటం అవసరం

ఆయాసం ముఖ్యంగా ఊపిరితిత్తులలోని రోగాల వల్ల, హృద్రోగాల వల్ల, అనీమియా మొదలయిన వాటివల్ల, బ్లడ్ ప్రెషర్ అధికం అవటంవల్ల రావటం జరుగుతుంది కారణాన్ననుసరించి చికిత్స చేయవలసి ఉంటుంది

బ్లడ్ ప్రెషర్ చూపించుకోవటం, నెత్తురు పరీక్ష, ఛాతీ ఎక్స్‌—రే మొదలయిన వాటివల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది

కె. ఎమ్ — అమలాపురం

చేతివ్రేళ్ళ గోళ్ళు పెంచటంవల్ల ఏమైనా నష్టం కలుగుతుందా ?

★ గోళ్ళలో మట్టిచేరి, ఆ మట్టిలోని సూక్ష్మ క్రిములు, వాటి కడుపులో పెరిగే పురుగుల గుడ్లు ఆహారంతోబాటుగా మన కడుపులో చేరి రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది

పైగా గోళ్ళు పెరగటంవల్ల పక్కవాళ్ళ శరీరాలు గీసుకుపోయే ప్రమాదం ఉంటుందిగా !

ఎన్. ఎస్ కె — కాళ్ళపాలెం

నా వయస్సు 17 సంవత్సరములు నాకు సంవత్సరమునుండి నాలుకమీద మచ్చ కొంచెము కొంచెము పెరిగి చింతపిక్కంత అయినది ఇంకా చిన్న చిన్నవి వస్తున్నవి వేసవికాలం వస్తే ముఖము నిండా కురుపులు వేయుచున్నవి ?

★ కొందరికి పుట్టుకలోనే నాలుకమీద నల్లని పిగ్‌మెంటేషన్ ఉండే అవకాశం ఉంటుంది మరి కొందరికి కొంత వయస్సు వచ్చిన తర్వాత మచ్చలు రావటం జరుగుతుంది

కొందరికి మాత్రం కడుపులో హూక్ వర్మ్స్ చేరటం వల్ల నాలుకమీద మచ్చలేర్పడటానికి అవకాశం ఉన్నది మలపరీక్ష చేయించుకొంటే ఈ విషయం తేలుతుంది ఈ క్రిములు ఉన్నప్పుడు ''ఆల్కాపార్'' అనే మందు వాడవలసి ఉంటుంది ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన మచ్చలకి చికిత్స ఏమీ లేదు

ముఖంమీద వచ్చే కురుపులకి సల్ఫా, పెన్సిలిన్, టెట్రాసైక్లిన్ వంటి మందులు వాడవలసి ఉంటుంది ★

కాలం కరిచాక

చూశారు ఇన్నాళ్లూ అది ఈనాడు చేతులు కాలుస్తూ బయట పడనేపడింది ఇక తన్నితాను కాచుకోవట మొక్కటే చేయగలిగింది

''క్షమించండి మిమ్మల్ని మోసగించాలనే యోచన నాకు లేదు నిన్న సాయంత్రం మురళి ఆ అమ్మాయిని వెంటబెట్టుకుని మా గుమ్మం ముందు కొచ్చేవరకూ ఆ విషయంలో మీకెంత తెలుసునో మాకూ అంతే తెలుసును పెళ్ళి అయిందనీ, మతం మారాడనీ ఆమె చెబుతోందే తప్ప మావాడు అవుననటంలేదు ఆ అమ్మాయి తన భద్రత కొరకే ఆ విధంగా చెబుతోందో, నిజంగానే అదే జరిగిందో ఇప్పటిదాకా నిర్ణయించలేక అతలాకుతలమవుతున్నాము మేము మీకెలా చెప్పాలా అని గుంజాటన పడుతూండగానే మీ దగ్గర్నించి కబురు వచ్చింది ఇదీ జరుగుత — ఇందులో నా దోషం ఆవంతయినా లేదు నన్ను నమ్మండి '' అన్నారు కేశవరావుగారు ప్రాధేయతగా

రామయ్యగారి కళ్లు తిరస్కారంగా నవ్వేయి ''ఎప్పుడో నీ కొడుకు ఎడ్రసివ్వకుండా పరారయి, చెప్పాపెట్టకుండా నిన్ననే ప్రత్యక్షమయినట్లు ఏం చెబుతున్నావయ్యా ! మూణ్ణెల్లకోసారి హాజరు వేయించుకు వెళ్లే మీ మురళి పెళ్ళి చేసుకుని ఇద్దరు బిడ్డల తండ్రయిన వైనమే నీకు తెలీదని బుకాయిస్తావ్ ! ఈ నంగనాచి కబుర్లు బోడ్డాడని బుడ్డోళ్లకు చెప్పు కేశవరావూ — నాకుకాదు నా ఒయీ నెత్తిమీది జుట్టు వట్టనే పండలేదోయ్ — నీబోటి దగాకోర్లు నేర్పిన పాఠాలతోనే తెల్లబడింది తెలుసునా ! సరేలే నీతో నాకు వాదమేమిటి ?'' అన్నారు దానికిగూడా తగనివాడవన్నట్టు పెడమొహం చేసి నిర్లక్ష్యంగా

తల కొట్టేసినట్టయింది కేశవరావుగార్కి

సంఘంలో ఒక ఉన్నతమైన పరిణితికి ఎదిగిన మనిషిగా గుర్తించబడినవాడు తను ఆర్థికంగా పై మెట్టునందుకోవటమేకాక సాటివారిలో తవకో ప్రాముఖ్యతా, పలుకుబడీ సంపాదించుకున్నవాడు


తననిలా మాటవరసకైనా కూర్చోమని చెప్పకుండా బోనులో ముద్దాయిలా నిలబెట్టడం, దోషిని నిలవేస్తున్నట్టు చూసే ఆ చూపులు, నేరస్థుణ్ణి విచారిస్తున్నట్టు ప్రశ్నించడం, నిందించడం ఆయనకు చాలా బాధ కలిగించింది తానొక ఆడపిల్లకు తండ్రినన్న అంశమొక్కటే ఆయనను ''నీ గొప్పేమిటని'' చెళ్లున కొట్టినట్టని లేచిపోనీకుండా నిలబెడుతోంది

''కాదు కాదు మావయ్యగారూ '' అంటూ ఏమో చెప్పకోబోయేరుగానీ రామయ్యగారు ''వరుసలు వద్దు'' అంటూ వెంటనే ఖండించారు

''మన మధ్యన ఇకనుండి ఎలాంటి బాంధవ్యాలకూ తావులేదని నీకు చెప్పేటందుకే పిలిపించాను '' అన్నారు దృఢంగా

''అలా అనకండి అన్నీ తెలిసిన వారు మీరు మీకు చెప్పేటంతటి వాడినికాదుగానీ, ఏ కట్టెకున్న నిప్పు ఆ కట్టెనే కాలుస్తుందని అంటారు మీరంటున్నట్టు మురళి చేసింది పాపమే అయితే వాడి చేతులారా చేసుకున్న ఖర్మని వాడినే అనుభవించనీయండి అది వాడికే పరిమితం కానీయండి అంతేకానీ తప్పచేయని వాళ్లకు శిక్షవేయటం ధర్మం కాదు మీరు పెద్ద మనసుతో ఆలోచించండి నా బిడ్డ వసంత మంచు బొట్టంత స్వచ్ఛమయింది పవిత్రమయిన తమ లోగిలి మెట్టే అర్హతలేదని వధువుగా దానిని కాదని నిరాకరించటం మీకు ఉచితం కాదు అంతగా కాదంటే ఆ వివాహం అయిన క్షణం నించీ మమ్మల్ని మీ కుటుంబాన్నించి దూరంగా వుంచండి మీ ఛాయలకి రానీకండి అంతేగానీ నోటి దగ్గర కూడు పడగొట్టినట్టుగా రేపు మాపట్లోకి వచ్చిన ముహూర్తాన్ని కాకుండా చేయకండి '' అప్రయత్నంగా చేతులు జోడించి వేడుకున్నారు కేశవరావుగారు అభిమానం వదిలేసి ఆ చివరి మాటలంటున్నప్పుడు కళ్లేకాక ఆయన గొంతుకూడా చెమ్మగిల్లింది

(ఇంకా వుంది)





విమల్ హాలిడే షర్ట్లు




హాలిడేలకి, జాలిడేలకి ప్రత్యేకంగా
తయారు చేయబడిన విమల్ షర్టింగ్ శ్రేణిలో
మీరు మెచ్చే పలురకాల షర్టింగ్స్ లభిస్తాయి.
ప్రింట్స్, ప్లెయిన్స్, చెక్స్,
పేనల్స్, స్ట్రైప్స్...1600 కు పైగా.

మీ విమల్ రిటైలర్‌ను వీటికోసం అడగండి:
హాలిడే మూడ్; స్మైల్స్; సండే స్పెషల్స్;
జాయ్ రైడ్; యంగ్ [illegible]; హ్యాపీ డేస్


షర్టింగ్‌లు
సరిక్రొత్త శ్రేణి
భారతదేశపు అత్యంత ఆధునాతనమైన
టెక్స్‌టైల్ ప్లాంట్ సమర్పణ
Mudra/RTI/694 TEL

సినిమా



'మేఘ సందేశం'లో జయప్రద

యమకింకరుడులో తొందరపాటు

మద్యం సేవిస్తూన్న మేజర్ (సత్యనారాయణ), కిశోర్ (శరత్‌బాబు)కు ఒక గ్లాసు చూపించాడు "నో, సర్ !" అన్నాడు కిశోర్.

మేజర్ నవ్వుతూ, "ఈ కాలపు కుర్రాళ్ళంతా ఇంతే. ఎందుకూ పనికిరారు," అన్నాడు.

"దేనికైనా మీలాగా కలేజా ఉండాలి, సార్ !"

"నేనూ అదే చెప్పేది. నీలాగే ప్రతి పోలీసాఫీసరూ ప్రమాదాలకు భయపడితే, దేశం గతేమిటి ? యూనిఫామ్‌లో ఉన్న ఉత్సాహం, ధ్రిల్లూ ఇప్పుడు వాకెక్కడున్నాయ్ ? రేపట్నుంచీ నీ బ్రతుక్కూడా అంతే. నువ్వు రిజైన్ చేసినందుకు నేను చాలా ఫీలవుతున్నాను. ఐ హేట్ యువర్ ఆక్ట్. ఒక పనికిరాని పిరికిపంద చేయాల్సిన పని చేశావ్. మొదట్లో నిన్ను చూసినప్పుడు – చావే నిన్ను చూసి భయపడి పారిపోతుందనుకున్నాను. కాని, నువ్వే చావుకి భయపడి పారిపోతావని నేనెప్పుడూ అనుకోలేదు. పిరికివాడు బ్రతికున్నంత కాలం చస్తూ చస్తూ బ్రతుకుతాడు. ధైర్యవంతుడు చచ్చికూడా బ్రతుకుతాడు"

"సార్ ! నన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నారు"

"లేదు నిన్ను బాగా అర్థం చేసుకున్నాను యు ఆర్ ఎన్ ఔట్‌రైట్ కవర్డ్ ఐ యామ్ అషేమ్డ్ ఆఫ్ యు."

"స్టాపిట్, సార్ ! జరిగిందేమిటో తెలుసుకోకుండా మీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడ్తే, ఐ కాన్ట్ టాలరేట్ .. ఐ యామ్ సారీ, సార్ .. జరిగిందేమిటంటే .. రాధ పోరు భరించలేక ఒకనాడు నేను ఎ. సి.గారి దగ్గరికి వెళ్ళాను – " అంటూ కిశోర్ ఆగాడు.

డైరెక్టర్ రాజభరత్‌ను, సంగీత దర్శకుడు చంద్రశేఖర్‌ను, సంభాషణలకర్తగా బాబూరావును నిర్మాత అల్లు అరవింద్ పరిచయం చేసే గీతా క్రియేటివ్ ఆర్ట్స "యమకింకరుడు" చిత్రంలో చిరంజీవి, రాధిక, శరత్‌బాబు, సత్యనారాయణ, జగ్గయ్య, అల్లురామలింగయ్య, జయమాలిని, స్మిత, కన్నడ విలన్ సుదర్శన్ పాల్గొన్నారు. వేటూరి గీతాలు, లోక్‌సింగ్ ఛాయ, వేలు శిల్పం, ఎం. స్వామి కూర్పు తెరవెనుక హంగులు.

నమోదుచేయబడిన చిత్రాల పేర్లు

కళ్యాణి ఆర్ట్ ఫిలిమ్స్ "చిరునవ్వులు," అజయ్ ఆర్ట్ క్రియేషన్స్ "దేశానికొక్కడు," రాజా ఆర్ట్ క్రియేషన్స్ "ఆడదాని సవాల్," క్రియేటివ్ కమర్షియల్స్ "అభిలాష", కె. కె. పిక్చర్స్ "అరుణోదయం", శ్రీ బాబా మూవీ మేకర్స్ "ఎవరీబాబా", జి. వి. కె. ఆర్. క్రియేషన్స్ "మిస్టర్ రమేష్", సెవన్ స్టార్స్ ఫిలిమ్స్ "రాగమాలిక".



'ప్రేమకు పాదాభిషేకం'లో పూర్ణిమా జయరాం

విశేషాలు

-జి. వి. జి.

మాదాల ప్రజాశక్తి

"కూపస్థ మండూకాలకు కనువిప్పు కలిగించే చిత్రం. 'ఈ గాలి ఈ భూమి, ఈ నీరూ మాది' అని విర్రవీగే స్వార్థపరుల, చీకటి రాక్షసుల వీర విహారానికి గొడ్డలిపెట్టు ఈ చిత్రం. గాలి, నీరుతో పాటు ఈ పుడమితల్లి కూడా అందరిదీ అని చాటుతూ 'ప్రజాశక్తి'ని విప్లవోన్ముఖం చేసే ఈ విప్లవ చిత్రం కళాత్మకంగా రూపొందడం మరో విశేషం," అన్నారు నవతరం పిక్చర్స్ "ప్రజాశక్తి" చిత్రానికి కధకుడు, నిర్మాణసారధి, ప్రధాన పాత్రధారి మాదాల రంగారావు. ఈ చిత్రంలో ఇంకా నర్రా వెంకటేశ్వరరావు, చలపతిరావు, బాబూరావు, ఎం. పి. ప్రసాద్, పి. జె. శర్మ, టి కృష్ణ, మిరాయి చిట్టి, ప్రతిభ, కె. విజయ, సురేఖ, మాధురి, సుశీలతో పాటు వందలాది కళాకారులు పాల్గొన్నారు. నవతరం యూనిట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలో విడుదలవుతుంది. ఎం. జి. రామారావు సంభాషణలు, చక్రవర్తి సంగీతం, ఆర్. రామారావు ఛాయ, ఉర్చి శిల్పం, సి. హెచ్ సుబ్బారావు కూర్పు నిర్వహించారు

హరివిల్లు

"ప్రేమించి పెళ్ళి చేసుకున్న జంట, పెద్దల ఆమోదంతో పెళ్ళి చేసుకున్న మరో జంట ... వీళ్ళ వైవాహిక జీవితాలలో ఏర్పడే పరిణామాలు ... సెంటిమెంట్‌తోపాటు సున్నితమైన హాస్యాన్ని మేళవించి ఈ చిత్రాన్ని రూపొందించాం. భార్యా భర్తల మధ్య అవగాహన, అవసరమైతే త్యాగానికి కూడా సిద్ధపడాలన్న సందేశాన్నికూడా ఈ చిత్రం ఇస్తుంది," అన్నారు డైరెక్టర్ కె. వాసు. ఎడిటర్ నాయని మహేశ్వరరావు నిర్మించిన శ్రీ మహాలక్ష్మి ప్రొడక్షన్స్ "హరివిల్లు' చిత్రంలో నరేష్—పూర్ణిమ,



'నా దేశం'లో ఎన్. టి. రామారావు, జయసుధ

'సకల కళాప్రియుడు'లో స్మిత, మోహన్



సుధాకర్—తులసి, సాక్షి రంగారావు, రావి కొండలరావు, వల్లం నరసింహారావు, భీమేశ్వరరావు, జానకి, అన్నపూర్ణ పాల్గొన్నారు. వెంకట్ కధకు సత్యానంద్ సంభాషణలకర్త. చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు ఎం. వి. రఘు ఛాయ, తోట యాదవ్ శిల్పం నిర్వహించారు. "రెండు పాటలు తప్ప దాదాపు షూటింగ్ అంతా పూర్తయినట్లే," అన్నారు నిర్మాణ సారధి వుయ్యూరు రామకృష్ణ.

ఎస్. వి. జి. ఆర్ట్ ప్రొడక్షన్స్

"డైరెక్టర్ కె రాఘవేంద్రరావుగారి శిష్యుడు ఎస్. ఎస్. రావును కధకుడు, దర్శకుడుగా పరిచయం చేస్తున్నాం," అన్నారు ఎస్. పి. వెంకన్నబాబు. ఈయన ఆధ్వర్యంలో ఎస్. వి. గోపాలరావు సమర్పించే పై సంస్థ చిత్రానికి ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. కె. వి. మహదేవన్, ఎస్. గోపాలరెడ్డి భాస్కరరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ కోటేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గం. అక్టోబర్‌లో పాటలు రికార్డవుతాయనీ, నవంబర్‌నుంచి షూటింగ్ ఉంటుందనీ నిర్మాతలు ఎస్. వెంకట్రావు, ఎస్ సూర్యనారాయణ తెలిపారు



"ఆడదాని సవాల్"లో మురళీమోహన్, విజయశాంతి



"ఫైటింగ్ సీన్లో నటిస్తాగానీ
కడుపులో గుద్దే సన్నివేశాలు వద్దని చెప్పు!"




దేవి మూగాంబిక

కర్నాటక రాష్ట్రంలోని మంగుళూరు సమీపాన అడవిలో శక్తి స్వరూపిణి దేవి మూగాంబిక జగద్గురువు శ్రీ శంకరాచార్యుల వారిచే ప్రతిష్ఠింపబడినది సకల జీవరాసులను రక్షించేందుకు, భక్తుల కోర్కెలు తీర్చేందుకే గంగ దివినుండి భువికి దిగి వచ్చినట్లు హిమాలయాల నుండి మంగుళూరుకు వచ్చిచేరిందని ప్రతీతి మూగకుమాట, దీర్ఘరోగులకు ఆరోగ్యం, ఆపదలో ఉన్నవారికి ప్రాణరక్షణ కల్పించే అనేక మహిమలుగల "దేవిమూగాంబిక" చరిత్రను విజయ అదిత్య క్రియేషన్స్ పతాకంలో స్వర్ణసుందరి నిర్మించారు కె. ఆర్. విజయ, సుజాత, సరిత, పూర్ణిమా జయరాం, మనోరమ, శివకుమార్, తేంగాయ్ శ్రీనివాసన్, మేజర్ సుందరరాజన్ పాల్గొన్నారు. రాజశ్రీ మాటలు, పాటలు రాశారు ఇళయరాజా సంగీత దర్శకుడు. పి. మధు నిర్వహణలో కె. శంకర్ దర్శకుడు.

వేజెళ్ల దర్శకత్వంలో ఇదికాదుముగింపు

"గుంటూరులో సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 14 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగిస్తాం," అన్నారు వేజెళ్ళ సత్యనారాయణ "ఈ చరిత్ర ఏ సిరాతో" అనంతరం వేజెళ్ళ కధ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. సాంబశివరావు, పి. వి. వి. ప్రసాద్ నిర్మించే యురేఖ సినీ ఎంటర్‌ప్రైసెస్ "ఇదికాదుముగింపు" చిత్రంలో సత్యనారాయణ, శివకృష్ణ, నరసింహరాజు, రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివప్రసాద్, రమణారెడ్డి, వల్లం నరసింహారావు, ఉపేంద్ర, టెక్కం సూర్యనారాయణ, రాళ్ళబండి కామేశ్వరరావు, కర్నాటి లక్ష్మీనరసయ్య, జ్యోతి, గీత, రాజ్యలక్ష్మి, తాతినేని రాజేశ్వరి, జానకి, బిందు మాధవి, శేషబాబు, కిరణ్ బాబు, రాజ్‌వర్మ, గెస్ట్‌గా పి ఎల్. నారాయణ పాల్గొంటున్నారు పరుచూరి గోపాలకృష్ణ సంభాషణలు, కోవల్లె శివరాం, డాక్టర్ నెల్లుట్ల గీతాలు, శివాజీరాజా సంగీతం, ఆర్. కె. రాజు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం తెరవెనుక హంగులు.


విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, నటరత్న
డా॥ యన్.టి.రామారావు నటించిన
పల్లవి దేవీ ప్రొడక్షన్స్
నాదేశం
నిర్మాతలు:
యస్.వెంకటరత్నం
కె.దేవీవరప్రసాద్
దర్శకత్వం:
కె.బాపయ్య
సంగీతం చక్రవర్తి
ఫోటోగ్రఫీ ఎస్.వెంకటరత్నం
సీడెడ్: నవభారత్. నైజాం: రామకృష్ణ.

హిందీ చిత్ర విశేషాలు

★ ఎక్కువ 70 ఎం. ఎం. చిత్రాల్లో నటించాడు హీరో ధర్మేంద్ర. ఆ చిత్రాలు "షోలే, షాలిమార్, బర్నింగ్ ట్రెయిన్, ఆలీబాబా ఔర్ చాలీస్ చోర్, బద్లేకి ఆగ్". రమానంద్‌సాగర్ చిత్రం "భగవత్"లో ధర్మేంద్రతో కలిసి హేమమాలిని ఒక కొలనులో జలక్రీడలాడే సన్నివేశం చిత్రీకరింపబడిందిటీవల. హేమ పారదర్శకం లాంటి చీర ధరించి ఇదివరకెన్నడూ కనిపించనంత మేని సొగసుతో కనిపిస్తుందట. ధర్మేంద్ర "ఖయామత్" అనే చిత్రంలో తొలిసారిగా రేప్ సీన్‌లో పాల్గొన్నాడు. ఇతనికి బలి అయిన అబలగా పూనమ్‌ధిల్లాన్ నటించింది.

★ ద్విపాత్రధారణ ప్రధానాంశంగా మూడు చిత్రాలు ఆగస్ట్ మొదటి వారంలో ఒకే రోజు విడుదలయ్యాయి. అవి – "ఫర్జ్ ఔర్ కానూన్" (జితేంద్ర), "ధరమ్‌కాంతా" (అమ్జద్‌ఖాన్), "రాఖ్ ఔర్ చింగారీ" (విద్యాసిన్హా).

★ రైల్వే స్టేషన్‌లలో ప్రదర్శింపబడే ఆరు షీట్ల పోస్టర్ల నెలసరి అద్దెను రూ 150 నుంచి రూ 200 కు సెంట్రల్ రైల్వే పెంచింది

★ ఫ్రాన్స్, యు. కె, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, అర్జెంటైనా వగైరా దేశాలలో "36 చౌరంగీలేన్" పంపిణీ హక్కులను విక్రయించడం ద్వారా ఆ చిత్ర నిర్మాణానికయిన వ్యయాన్ని శశికపూర్ రాబట్టుకోగలిగాడు.

★ అమెరికాలో మన చిత్రాలను దర్శించే వీక్షకులకు నిరాశ ఎదురైంది. అక్కడ భారతీయ చిత్రాలను ప్రదర్శించే న్యూయార్క్‌లోని 'బాంబే సినిమా', లాస్ ఏంజిల్స్‌లోని 'పిక్‌ఫేర్ సినిమా' థియేటర్లు ఇటీవల మూతపడ్డాయి.

★ "దర్ద్ కా రిష్టా" షూటింగ్‌లో పాల్గొనడానికి అమెరికా వచ్చిన సునీల్‌దత్‌ను మన ప్రధాని ఇందిరాగాంధీ గౌరవార్థం ఇచ్చిన విందుకు అమెరికా అధ్యక్షుడు రీగాన్ ఆహ్వానించారు.

★ కమల్ అమ్రోహి చిత్రం "రజియా సుల్తానా" పాటలను 25 లక్షల డిస్క్‌లుగా, కేసెట్లుగా హెచ్. ఎం వి. సంస్థ విడుదల చేయబోతోంది కేవలం వీటి రాయల్టీగా నిర్మాతకు 2.80 లక్షల రాబడి లభించవచ్చు.

★ కొన్ని చిత్రాలలో అమితాబ్‌కు డూప్‌గా నటించే వలియత్‌ఖాన్, రేఖకు డూప్‌గా నటించే పూజ కలిసి ఓ చిత్రంలో నాయకా నాయికులుగా నటించబోతున్నారు.

★ మోహన్‌కుమార్ చిత్రం "అదత్ సే మజ్బూర్" చివరన నాయిక తాళ్ళూరి రామేశ్వరి మరణించినట్లు చూపబడింది. 'కాని, నాయిక మరణించవలసిన అవసరం అంతగా కనిపించడంలేదు', అని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పడ్డ విమర్శను చూసి నిర్మాత వెంటనే ఒక గంటలో మళ్ళీ షూట్ చేసి, సుఖాంతంగా మార్చి, అన్ని ప్రింట్‌లలోనూ చివరన అతికించి, మార్పుదల చేశాడట.

★ జీనత్ అమన్ స్వంత చిత్ర నిర్మాణానికి ఉపక్రమించబోతోంది.

★ నటి సిమి ఒక చిత్రానికి కథ రాసి, స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తోంది. ఆమె వైవాహిక జీవితం ఎంతో విషాదకరమైనది. అభిప్రాయభేదాలొచ్చి భర్త నుంచి విడిపోయినా – వివాహం రద్దు చేసుకోలేదు

★ షబ్బీర్ గాత్రం మహ్మద్ రఫీ గాత్రంలా ఉంటుంది. షబ్బీర్ రికార్డింగ్ కార్యక్రమాలలో పాల్గొనేటప్పుడు అతని చేతిలో రఫీ ఫోటోను ఉంచుకుని మరీ పాడుతాడట.

'మగాళ్లకో నమస్కారం' లో నూతన్ ప్రసాద్, ప్రభ





'పూల పల్లకీ' లో అరుణ

సినిమా

కలవారి సంసారంలో కలసిన మనసులు

సుజాత (శ్రీదేవి) ఒక బుక్ అందించింది

"ఏమిటి ! మళ్ళీ ప్రేమలేఖల పోటీయా ?" అన్నాడు విష్ణు (కృష్ణ)

"లేదండి పేద విద్యార్థుల సహాయార్థం నాటకం వేస్తున్నాం."

"నాటకం వేసేది విద్యార్థులా, విద్యార్థినులా ?"

"ఇద్దరూ ఒక్క టిక్కెట్టు తీసుకోండి ప్లీస్ !"

"ఎంత టిక్కెట్టు ?"

"పదిరూపాయలు."

"ఆ బుక్‌లో ఎన్ని టిక్కెట్స్ ఉన్నాయ్ ?"

"ఇరవై."

"అయితే, మొత్తం ఇవ్వండి," అంటూ విష్ణు వాటి ఖరీదు చెల్లించాడు.

టిక్కెట్ బుక్‌ను అందిస్తూ, "చాలా థాంక్సండి మీరు ఎంత మంచివారండీ మీ హృదయం నవనీతం," అంది సుజాత.

"నీకెలా తెలుసు ?"


"లేకపోతే–ఇన్ని టిక్కెట్లు ఎలాకొంటారు?"


"బికాస్ ఐ లైక్ యు !"

"ఐ టూ !" అంటూ సుజాత తుర్రుమంది.

విష్ణు తన చెవులను తానే నమ్మలేకపోయాడు.

కె. ఎస్ రామిరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. పి. వెంకన్నబాబు సమర్పించే మహేశ్వరి కంబైన్స్ "కలవారి సంసారం" చిత్రానికి దోనేపూడి బ్రహ్మయ్య నిర్మాత.


The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును
1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు: శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్ కొల్లం-కేరళ
ఫోన్: ఆఫీస్ 2244, 4484, మిల్లు: 2266, 4611.



సినిమా

మంచు పల్లకీలో అప్పుల వాసు

ఆఫీసులో అందరి వద్దా అప్పులు చేస్తూ, కష్టాలను నవ్వులతో కప్పివేసే తత్త్వం వాసు (నారాయణరావు)ది. ఒకరోజతను ఓ కవర్‌ను టైపిస్టు (జయలత)కు అందిస్తూ, "ఇదిగోండి, సరస్వతిగారూ, క్రితం నెల మీ వద్ద తీసుకున్న ఇరవై రూపాయలు. అనుకున్న టైమ్‌కు అప్పు తీర్చడం నా అలవాటు," అన్నాడు నవ్వుతూ

"నాకు తెల్సుగా, వాసుగారూ!" అంది టైపిస్టు కవర్‌లోని నోట్లవంక చూసుకుంటూ

"మీరేం అనుకోకపోతే – ఈ నెల ఓ ముప్ఫై సర్దగలరా?"




'ప్రజాశక్తి'లో సురేఖ


సరస్వతి తృళిపడింది. "ఇదేంటండీ! ముందు నెల పది తీసుకున్నారు. క్రితం నెల ఇరవై. ఈ నెల ముప్ఫై అడుగుతున్నారు. ఇలా పెంచుకుంటూ పోతే, చివరికి నా కట్టుబట్టలు కూడా మిగిల్చేట్టు లేరే!"

"ఆ రూపంలో కూడా మీరు ఆఫీసుకు రావడం మానెయ్యకండేం?" అంటూ వాసు జోక్ వేశాడు.

టైపిస్టు ముందు చిన్నబుచ్చుకున్నా – వాసు నవ్వడంతో తానూ నవ్వేసింది.

వంశీ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వేమూరి సత్యనారాయణ సమర్పించే గోదావరి చిత్రవారి "మంచు పల్లకీ" చిత్రానికి ఎం. ఆర్. ప్రసాదరావు నిర్మాత. ★


భారతదేశమంతటా డీలర్ల
విశ్వాసాన్ని పొందిన చిహ్నం
neelam® STAINLESS STEEL TABLEWARE
ANJALI® Kitchenware
RAMA STAINLESS STEEL WARE
SWAN ELECTRICAL APPLIANCES
MAJESTIC® Kitchenware
Vaishali NOVELTIES & FEEDING BOTTLE WARMER
amar GASLITER AND MUSICAL TOY
MAJESTIC® Pressure Cooker
Hawkins® PRESSURE COOKER
Ajanta KWALITY KITCHENWARE
Supercook GAS TANDOOR
flora® KITCHEN AIDS
Bindal's THERMAL TEA JAR
NIRLEP NON-STICK COOKWARE
Priya ICE PAIL & HOT CASE
Kitchenmate COOK 'N' SERVE WARE
CRYSTAL® ELECTRONIC GAS LIGHTER
vinsan
MAJESTIC® WATER FILTER
ఆంధ్రప్రదేశ్‌లోనే 650 మందికి పైగా డీలర్లు విశేష లాభాలకు దానిని చిహ్నంగా కనుగొన్నారు ఎందుకంటే,
అతి ఎక్కువగా అమ్మకమయేవి • వంట పాత్రలు • స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు • ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్
అప్లయన్సెస్ • బహుమతులివ్వడానికి పనికివచ్చే కొత్త కొత్త రకాలు దానికింద పంపిణీ అవుతున్నాయి.
అంటే భారీగా మరియు తేలికగా అమ్మకాలు-కాబట్టి లాభాలు ఎక్కువ
మంచి వ్యాపారం కోసం మీరు నిరీక్షిస్తున్నట్లయితే, డీలర్‌షిప్ కొరకు రాయండి. ఆంధ్రప్రదేశ్
అంతటినుండి డీలర్‌షిప్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
allied
ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
PH : 221198/34819
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్, తిలక్ రోడ్, హైద్రాబాద్-1


ఈ రోజు
మంచి రోజనే
భావనలో
మధుర స్వప్నాలేవో
మఫత్‌లాల్
బట్టలతో
అనుక్షణం
తీరేను తీయని
కోరికలవేవో.
సరదాగా, సున్నితంగా హాయిని గొల్పేలా
బట్టలు—పాలిమెస్టర్, పాలియెస్టర్
బ్లెండ్‌లలోనే గాక కాటన్‌లలో కూడా—
క్షణక్షణం, అనుక్షణం, రోజూ, ప్రతిరోజూ
మిమ్మల్ని మరింత అందంగా రూపొందించ
గల రంగుల్లో, నేతలలో, డిజైన్లలో.
మఫత్‌లాల్
ఫ్యాబ్రిక్స్
MF-123 TEL

సీరియల్

ధర్మో రక్షతి రక్షితః

ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ

5

(గత సంచిక తరువాయి)

విశాలంగా విస్తరించి ఉన్న మర్రి చెట్టు క్రింద కనులు మూసుకుని కూర్చున్నాడు గౌతమ్. 'శివోహం' అతి మెల్లగా అతని పెదవులు కదులుతున్నాయి. కను చీకటి పడుతోంది.

అరగంటనుంచి అతని ముందు నిలబడి "గౌతమ్... గౌతమ్..." పదే పదే పిలుస్తున్నారు పరమేశ్వరుడు, మీనాక్షి, శ్రీరామ్

గౌతమ్ కనులు విప్పలేదు.

దగ్గరకెళ్ళి భుజంమీద చేయి వేయబోయేడు శ్రీరామ్.

"శివోహం..." ఉచ్చారణ... తీవ్రమైంది. అతనాగిపోయేడు.

చుట్టూ జనం మూగి ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఆ నోటినించి ...ఆ నోటికి ప్రాకిపోవటంతో తీర్థ ప్రజల్లా వచ్చిపడుతున్నారు జనం. విడ్డూరంగా చెప్పుకుంటున్నారు.

"మూడు రోజులుగా అలాగే కూర్చున్నాడట."

"మల మూత్రాదులు లేవు, అన్న పానీయాలు లేవు."

"ఆరు అన్నగార్లు... ఆవిడ అక్క..."

"ఎంత పుణ్యమో."

రకరకాల కబుర్లు వినపడుతున్నాయి. గౌతమ్‌లో చలనంలేదు.

దూరంగా నిలబడిన సుబ్బరాజు ధైర్యంచేసి ముందుకు అడుగువేశాడు.

"గౌతమ్ ... మీ కిష్టమైతే... ఇక్కడే ఉండండి. కనీసం మీరీ ... పండ్లు అయినా తీసుకోండి." అంటూ ఫలాన్ని అతని ముందుంచేడు.

గౌతమ్ కళ్ళు విప్పలేదు. సుబ్బరాజు వెనక్కి తగ్గేడు.

"ఈ పండ్లు ఆరగించండి బాబూ" మరొకడు పండ్లు ముందుంచేడు. కెవ్వున కేకపెట్టేడు.

"అయ్య బాబోయి. చీమలు...పుట్టపోసేశాయి కరిచేత్తున్నాయో ... ఏంటో."

అంతా ముందుకు వంగి చూశారు.

చీమలు పుట్టపోశాయి అతని ఎడంకాలు దగ్గర ఒంటినికూడా చీమలు పాకుతున్నాయి. అతనిలో చలనంలేదు. అంతా బాధతో విలవిలలాడేరు అక్కడనించి లేచి మరోచోట కూర్చోమని హెచ్చరించేరు. ప్రయోజనంలేదు. ఒకళ్ళిద్దరు చొరవచేసి గౌతమ్‌ని లేపి మరొకచోట కూర్చోబెట్టడానికి ముందుకురికేరు.

"శివోహం" గర్జనలాంటి స్వరం వెలువడింది ఆగిపోయేరు వాళ్ళు.

అంతా వాళ్ళలో వాళ్ళు చర్చించుకున్నారు ఏం చేయాలా ... ఆలోచించేరు.

సుబ్బరాజు చెట్టుకొమ్మలు ఆకులుతో చిన్న చీపురు కట్టలా కట్టేడు. దానిని చేతితోపట్టుకుని—

"తుడవమంటారా ?" అడిగేడు.

"శివోహం ..." మందహాసంలా మెల్లిగా వెలువడింది.

అంగీకారమా ? ఏమో ... అనుమానంగా ముందుకెళ్ళి తుడవటం మొదలుపెట్టాడు. చలనంలేదు. అంగీకరించినట్లా ... భయంగానే అతని ఎడమకాలి క్రింధనున్న పుట్టని తోసేడు. ఎన్నో చీమలు.

అతని ధ్యానంకి భంగం కల్గించకుండా పరిసరాల్ని శుభ్రపరచేడు.

మీనాక్షి, కొంతమంది ఆడవాళ్ళు ముందుకొచ్చి మిగిలిన భాగం శుభ్రపరిచేరు.

జరిగిన కథ—9 యజ్ఞన్న దీక్షితులు సనాతనుడు. ఆయన భార్య లలితాంబ. వారి సంతానం పరమేశ్వరశాస్త్రి, శ్రీరాముడు,గౌతమ శాస్త్రి, మీనాక్షిలు. పరమేశ్వరశాస్త్రి తండ్రివద్దనే వేదాధ్యయనం చేస్తుంటాడు. పరమేశ్వరశాస్త్రికి, సుబ్బలక్ష్మికి బాల్య వివాహం జరిపిస్తారు. తన చదువు అయ్యేవరకూ పెళ్లిచేసుకోనని తండ్రితో ఖచ్చితంగా చెప్పేస్తాడు శ్రీరామ్. శ్రీరామ్ చదువు పూర్తయినా రికమెండేషన్, డబ్బూ లేకపోవడంతో పాటు కులం పెద్దదవడంవలన వుద్యోగం రాదు. కృష్ణశాస్త్రి కూతురు వివాహ విషయమై దీక్షితులు తమ ఇంటిని భైరవమూర్తికి స్వాధీనవు తనఖా ఇచ్చి శర్మగారింట్లో అద్దెకుంటుంటారు. చాలాకాలం తర్వాత గౌతమశాస్త్రి కృష్ణానందులవారితో ఆ వూరు వస్తాడు అక్కడ ప్రసంగాలు అయిపోయిన తరువాత కృష్ణానందులవారితోపాటుగా వెళ్లిపోకుండా వూరి చివరనున్న మర్రిచెట్టు కింద జపం ప్రారంభిస్తాడు గౌతమ్.

ఎవరో స్త్రీ కడవతో నీరుతెచ్చి చల్లింది మరో స్త్రీ ముగ్గువేసింది.

జనం చీకటిపడేవేళ వరకు అసంఖ్యాంగా వస్తూనే ఉన్నారు. కొంతమంది భక్తిగా చేతులు జోడిస్తున్నారు. కొందరు విడ్డూరంగా చూస్తున్నారు. పండో కాయో ఉంచి వెళ్తున్నారు

చీకటి పడింది. జనప్రవాహం తగ్గింది. మళ్ళా సూర్యోదయం ఒకటి అరాతో మొదలయి జనం తండోప తండాలుగా వస్తూనే ఉన్నారు.

సుబ్బరాజు ఊరుకోలేక నెమ్మదిగా పరిసరాల్ని మాత్రం శుభ్రంచేసి వెళ్తున్నాడు. ఎవరైనా ఉంచి వెళ్ళిన పండో కాయో చిలకలు కొరికి ... పురుగులు పుట్టి అతన్ని కుట్టి బాధిస్తున్నాయి అందువల్ల శుభ్రపరచక తప్పటంలేదు.

గౌతమ్ కనులు విప్పటంలేదు. అదే దీక్ష . నెమ్మదిగా పెదవుల మధ్యనించి వెలువడుతున్న 'శివోహం' అనే నాదం. ఎండలో అదే ధ్యానంతో ఉండటం వల్ల నల్లబడుతున్నాడు. గడ్డం వికృతమైంది. రోజులు దొర్లుతున్నకొద్దీ జనం రావటం ఎక్కువవుతోంది.

యజ్ఞన్న దీక్షితులుగారు, లలితాంబ కొడుకును పలకరించడానికి ప్రయత్నం చేశారు. కాని గౌతమ్ ప్రత్యుత్తరమివ్వలేదు. లలితాంబ కళ్ళ నీళ్ళు పెట్టుకుని ప్రాధేయపడినా ప్రయోజనం లేకపోయింది. ఆ దంపతులు నిరాశతో వెనుదిరిగేరు

ఎండ విపరీతంగా ఉన్నదల్లా ఒక్కసారి మేఘావృతమయింది ఆకాశం. కుండపోతగా వర్షం కురవటం మొదలెట్టింది.

"క్షణం క్రితం ఎండ. ఇప్పుడీవాన" జనం ఆశ్చర్యపోయేరు.

"గౌతమ్ వర్షంలోకూడా...అలాగే తుడుస్తూనే ఉన్నాడా ?"

"పదండి చూద్దాం" కొంతమంది గొడుగు లేసుకుని బయల్దేరుతున్నారు.

"ఎక్కడికిరా గుంపుగా పోతున్నారు" అరుగు మీద కూర్చుని చుట్ట కాల్చుకుంటున్న శేషాద్రి అడిగేడు.

"గౌతమ్ దగ్గరకు.."

"ఏమోయ్ ... మీ స్నేహితుడిని చూసివద్దామా..." అడిగేడు పక్కనే కూర్చున్న సుబ్బరాజుని.

"మీరింతవరకు చూడలేదా ?"

"లేదోయ్ ... పచ్చిగంగ ముట్టకుండా ... మలమూత్రాదులకైనా లేవకుండా ఆ బ్రాహ్మడెలా కూర్చున్నాడయ్యా... పద... ఈ పిడుగుల వర్షంలో అలాగే కూర్చుంటే... కష్టం... పైన ఒక షెడ్డు వేయిద్దామా ?" అడిగేడు.

"పదండి చూసొద్దాం."

ఇద్దరూ చెరో గొడుగేసుకుని గుంపును అనుసరించేరు.

ఈ గుంపుని చూసి ఆసక్తితో మరికొందరు, వాళ్ళని చూసి మరికొందరు. చాలామందే అక్కడకు చేరుకుని... తమ కళ్ళను తామే నమ్మనట్టు చూస్తూ ఉండిపోయేరు.

వర్షం కుండపోతగా పడుతూనే ఉంది.

మర్రిచెట్టు ఊడలన్ని ముద్దగా తడిసి ఉన్నాయి. కాని చుక్కనీరు అతని ఒంటిమీద పడటంలేదు. అతని ఒంటిని వర్షం ముందు గాలి వీచినప్పుడు పడిన ఆకులు, కొన్నికొమ్మలు మాత్రం అంటిపెట్టుకుని ఉన్నాయి. అతని వస్త్రాలు పొడిగా ఉన్నాయి.

అదే చెట్టుక్రింద నిలబడి చూస్తున్నవాళ్ళమీద వర్షం పడుతోంది.

జనం వాళ్ళ కళ్ళను వాళ్ళే నమ్మలేనట్లు చూశారు. భక్తి భావంతో వాళ్ళ శరీరాలు పులకరించేయి. నిశ్చలంగా తపస్సులో ఉన్నాడు గౌతమ్. కళ్ళు విప్పలేదు.

"గౌతమ్‌కి జై ... " ఎవరో అరిచేరు.

మిగిలిన కంఠాలు వంతపాడేయి.

"గౌతమ్‌కి జై .. "

"శివోహం" తీవ్రమైన గర్జన ఆకాశంలో ఉరుముతోపాటు ఉరిమింది. వాళ్ళని భయభ్రాంతుల్ని చేసింది.

కంఠం పెగలలేదు.

నిశ్శబ్దం.

టప్ . టప్ . వర్షం పడుతున్న శబ్దం

సన్నగా గాలి రొద.

"శివోహం .. " స్వరం అలుముకుందా వాతావరణానికి.

అంతా నిలబడి చూస్తున్నారు వాళ్ళకి విసుగు విరామంలేదు

6

ప్రజావాహినితోపాటు దీక్షితులుగారి కుటుంబ సభ్యులు గౌతమ్‌ని చూసి వెళ్తున్నారు. దీక్షితులు గారు మాత్రం మళ్ళీరాలేదు. రోజు.. రోజుకీ వచ్చే జనం ఎక్కువవుతున్నారు. వాళ్ళందరికి భక్తిభావం ఇనుమడించే సంఘటన ఒకటి జరిగింది

గౌతమ్ కూర్చుని ఉన్న స్థలానికి దగ్గరలో పశువులు మేసే బీడు ఉంది. పశువుల కాపర్లు మందల్ని తోలుకొచ్చి బీడులో వదిలి పక్కనే ఉన్న చెట్టుక్రింద ఆటలు పాటలు కానిచ్చి విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు

ఒకరోజు అలాగే ఆటలు, పాటలు కానిచ్చి విశ్రాంతి తీసుకుంటున్న కుర్రాళ్ళలో ఒకణ్ణి పాము ముట్టిందట బారెడు పొడుగున్న ఆ నల్ల త్రాచుని మిగిలిన వాళ్ళు భయపడుతూనే కొట్టి చంపేశారు

పాని గిలగిలలాడుతున్న ఆ కుర్రాణ్ణి ఏం చేయాలో వాళ్ళకి తోచలేదు వాడి ప్రాణాన్ని ఎలా కాపాడాలో వాళ్ళకి అర్థకాలేదు కొందరు ఊరికేసి, కొందరు పొరుగూర్లో ఉన్న మంత్రగాడి దగ్గరకు పరుగెత్తారు



కొందరు ఆ కుర్రాడి దగ్గరే ఉండిపోయేరు. కుర్రాడు ఎగిసెగిసి పడుతున్నాడు.

"పక్కనున్న సాధువు దగ్గరకు తీసుకెళ్ళి" ఎవరో అన్నారు.

చేతులమీద ఆ కుర్రాణ్ణి ఎత్తుకొచ్చి గౌతమ్ ముందు పడేశారు.

అరుపులు .. కేకలు పెట్టేరు.

గౌతమ్ కళ్ళు విప్పలేదు.

"బాబూ ... కుర్రాడు సచ్చిపోతున్నాడు" పొలికేక పెట్టేడు.

గౌతమ్ చేయి ఎత్తి "శివోహం" అన్నాడు నిమీలిత నేత్రుడై.

ఆ కుర్రాడు గిలగిలా తన్నుకోవటం ఆగిపోయింది. ఊళ్ళో చాలామంది పరుగెత్తుకొచ్చేరు. చచ్చిన పాముని ... లేచిన కుర్రాణ్ణి చూసి ఆశ్చర్యపోయేరు. పొరుగూరెళ్ళిన కుర్రాళ్ళు మంత్రగాడు లేడని తిరిగొచ్చేరు.

ఆపదలో ఊరి కుర్రాణ్ణి కాపాడినందుకు అంతా గౌతమ్‌ని వేనోళ్ళ కొనియాడేరు. అతని మహత్యాన్ని ఎంతో ప్రచారం చేశారు. కుర్రాడి తల్లీ, తండ్రి గౌతమ్‌కి సాష్టాంగా దండప్రమాణాలు చేశారు.

ముప్పయితొమ్మిది రోజులుగా 'శివోహం' అనే నాదం సర్వకాలమందు అతని నోటివెంట వెలువడుతూనే ఉంది. కధలు . . కధలుగా గౌతమ్ తపః ప్రభావం...ఆ నోట...ఆ నోట పొరుగూర్లకి ప్రాకుతోంది.

ఎన్నిరోజులు కూర్చుంటాడూ ?

ఎన్ని సంవత్సరాలు కూర్చుంటాడూ ?

ప్రశ్న ... సమాధానం లేదు. అతని ముందు కొంత చిల్లర గుట్టగా ఉంది ఎవరోతెచ్చి కుంకుమ పోసినట్లున్నారు. ఆ కుంకుమ పెట్టుకుని ధనాన్ని అతని ముందు ఉంచుతున్నారు జనం అయితే దాన్ని ముట్టినవారెవరు లేరు. పండ్లు, కాయలు అలాగే వాడిపోతున్నాయి.

ఆ రోజు మహా శివరాత్రి జనం ..ఉపవాసాలు... నదీస్నానాలు. కొన్నివేలమంది ఊరువారు, పొరుగూరి వారు... 'శివోహం' అంటూ మండలంగా దీక్షలో కూర్చున్న గౌతమ్‌ని చూసి వెళ్ళేరు. వేణుగోపాల స్వామి గుడికొచ్చిన అశేష జనం ... దగ్గరలోనే ఉన్న గౌతమ్‌ని దర్శిస్తున్నారు.

ధర్మో రక్షతి రక్షితః

శివరాత్రి... ఊరంతా జాగరణ... ఆలయంలో 'శివలీల' హరికథా ... కాలక్షేపం జరుగుతోంది. ఎందరో భక్తులు గంగా ఝరిలా ప్రవహిస్తున్న హరి కధాగానాన్ని గ్రోలి తన్మయులవుతున్నారు. గాలి మెల్లగా వీస్తోంది

ఎముకలు కొరికే చలి ... జనం చలిగాలికి ముడుచుకుని కూర్చున్నారు. అక్కడోటి .. అక్కడోటి వానచినుకు.

"ఇదేమిటీ ? ... శివరాత్రినాడు వర్షమా..." మెల్లిగా... ఉధృతమైంది. కొన్ని నిమిషాల్లో గాలి హోరు... ఎక్కువైంది. విద్యుత్ ప్రసారం ఆగి పోయింది. అకాలవర్షం ... ఏమిటిదీ ? జనం ముడుచుకుని కూర్చున్నారు. చిన్న ప్రమిదలో దీపం దాసుగారి ముందు వెలుగుతోంది.

చీకటి... గాలిహోరు... వానజోరు.

దాసుగారు శివనామ సంకీర్తన గానిస్తున్నారు భక్తులు వంత పాడుతున్నారు.

భయంకరమైన పిడుగు . .

పన్నెండు కావొస్తోంది. లింగోద్భవ కాల మయింది.

ఆకాశం ఉరిమింది.

'ఏమిటీ ప్రకృతి విలయతాండవం . . శివనామ సంకీర్తనకు ఉప్పొంగిన నటరాజు ప్రళయ నృత్యమా?'

మరో పిడుగు నేలను చేరిన శబ్దం.

'శివోహం . ఆకాశాన్ని చీలుస్తున్నట్లు పెనుకేక.

"ఎక్కడిదా ... కేక తోటలోంచా ... గౌతమ్ కేకలా ఉందే ... " ఎవరి ఆలోచన వారిది.

'శివోహం' అదే కేక.

అంతా ఒకరి మొఖాలొకరు చూస్తూ ఊపిరి విడవటం మర్చినట్లు ఉండిపోయేరు.

'పిడుగు గౌతమ్‌మీద వాలిందా ?'

'ఏమిటా భయంకర శబ్దం ... "

ఇళ్ళల్లో పక్కమీద పడుక్కున్న కొద్దిమంది ఉలిక్కిపడి లేచారు.

"ఎక్కడిదా శబ్దం ... "

దాసుగారు ప్రజలతోపాటు భయంకపింతులైనా మనోధైర్యాన్ని ప్రసాదించగల నాధుడు సర్వేశ్వరుడే నని భావించినట్లున్నారు. శివనామ సంకీర్తన కొనసాగించేరు. ఒక్కొక్కరే గొంతు కలుపుతున్నారు భయంనించి భక్తికి తర్జుమా అవుతున్నారు

వర్షం ... మరో గంటకు తగ్గింది. విద్యుత్ ప్రసారం జరిగింది. కథా కాలక్షేపం కొనసాగింది

అందరి మనసుల్లో ఆలోచనలే.

తోటలో శబ్దం ఏంటీ ? ఆ 'శివోహం' కేక ఏంటీ ?

7

'ఏమిటి తోటలోనా ?'

'ఏమిటీ. మండలంగా తపస్సు చేస్తున్న గౌతముని ముందా ?'

'రాత్రి శివోహం అనేకేక గౌతమునిదేనా ?'

'ఆ శివ భక్తునిదా ?'

'రాత్రి భూమి విడిన శబ్దమైంది'

'ప్రళయ మనుకున్నాను. కలియుగాంతమను కున్నానోయ్ శాస్త్రీ '

"హర...హర మహాదేవ శంభోశంకర"

"ఆహా ! ఏం ... అదృష్టవంతులయ్యా దీక్షితులుగారు. వారి జన్మ చరితార్ధమైంది

'నమః పార్వతీపతే నమః !'


'హరహర మహాదేవ శంభోశంకర '


'శివోహం. '

భక్తులు రకరకాల వాఖ్యలు. అక్కడ నేల ఈనినట్లు జన సమూహం.


మండలం తర్వాత గౌతముడు కళ్ళు విప్పి చూస్తున్నాడు అఖండమైన తేజస్సుతో వెలుగు తున్నాడు. అతని నేత్రాలు జ్ఞానధారల్ని వర్షిస్తు న్నట్లున్నాయి. ముఖ భంగిమ నిశ్చలంగా ఉంది.

అతని ముందు భూమిలోంచి లింగాకారం కనపడుతోంది. భూమిని పెల్లగించుకుని బయట కొచ్చి సగం మాత్రం కనపడుతోంది.





5 కిలోల బరువుగల పుస్తకాలను స్కూలుకు మోసు కెళ్ళటం
ఒక్కటే ఈనాడు పిల్లలకు అతి తేలిక పనిగా కనబడుతోంది.



ఈరోజుల్లో పిల్లల జీవితాలు కూడా కఠినంగా తయారయ్యాయి.

అందుచేత మీ పిల్లలకు ఉత్తమ మైనవి లభించాలి.
దీనికోసమే వారికోసం తయారైంది బూస్ట్.
మీ పిల్లలకు ఉదయమే ఒక కప్పు రుచికర మైన బూస్ట్ ఇవ్వండి. రోజంతా అత్యంత ఉత్సాహంగా, చురుగ్గా పని చేసేందుకు కావలసిన శక్తి ఇంధనం వారికి లభిస్తుంది. ఎందుచేత నంటే, బూస్ట్ అతి నాణ్యమైన పదార్థాల మేలిమితో నిండి ఉంది- మీగడ పాలు, గోధుమ, బార్లీమాల్ట్, కోకో.
ఉత్తమ మైనవి ఎన్నడూ చవకగా దొరకవు. బూస్ట్ కూడా అంతే.
కాని మీరు ఖర్చు తక్కువని



చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం

HTD-HMM-7232 AA

ధర్మో రక్షతి రక్షితః

'శివోద్భవం ! హరహర మహాదేవ శంభో శంకర...' శివనామ సంకీర్తనతో దిక్కులు మారు మ్రోగుతున్నాయి.

"గౌతమానందులుకు జై.. "

"జై..."

"హరహర మహాదేవ శంభోశంకర" భక్త పరవశులై పులకితలగుతున్నారు భక్తకోటి.

ఊరుఊరంతా అక్కడేవుంది. వాళ్ళంతా శివ దర్శనాభిలాషులై ఉన్నారు.

దీక్షితులుగారు కుటుంబ సభ్యులతోసహా అక్కడే ఉన్నారు ఆయన ఆనందానికి అంతులేదు.

'తనెంత అదృష్టవంతుడూ . చిరకాల వేద తపస్సుకు ఫలితంగా .. గౌతముని .. తమకు సంతానంగా ప్రసాదించేడా . పరాత్పరుడు. తన ఉద్భవంతో . ఆ సర్వేశ్వరుడు . ఊరిని . తరింప చేశాడు.'

శేషాద్రి ముందుకొచ్చేడు. గౌతమ్ ముందు కెళ్ళి వినయంగా ప్రశ్నించేడు పాదాభివందన చేసిన తర్వాత.

"లింగాన్ని వెలుపలికి తీయమని సెలవా ?"

గౌతమ్.. కనులువిప్పి చూస్తున్నా మాట్లాడ లేదు.

అదే ప్రశ్న ... వివిధ రకాలుగా ముందుకొచ్చి అడిగేరు. సమాధానం లేదు.

ఒక పండితుడు ముందుకొచ్చి — "దానిని యధావిధిగా మంత్రోచ్ఛారణతో బయటకు తీయమంటారా .. " అడిగేడు.

'శివోహం' పెదవులు మెల్లిగా కదిలేయి.

శేషాద్రి దీక్షితులుగారి దగ్గరకువచ్చి — "మీరు దగ్గరుండి యధావిధిగా లింగాన్ని బయటకు తీస్తే బాగుంటుంది" అన్నాడు.

"మహాప్రసాదం .. "

"హరహర మహాదేవ శంభో శంకరా "

"శ్రీ.గౌతమానందులకు జై "

"నమః పార్వతీపతే నమః"

భక్తులు పరవశంతో, పలుకుతుంటే విప్రోత్తముల మంత్రోచ్చారణతో లింగాన్ని పూర్తిగా బయటకు తెచ్చేరు

మూడడుగుల ఎత్తున్న ఆ శివలింగాన్ని చూసి భక్తులు తన్మయులయ్యేరు

హరహర మహాదేవ శంభో శంకర . సంకీర్తన మిన్నుముడుతుండగా శివదర్శనాభిలాషులైన భక్తులు ముందుకు తోసుకొచ్చేరు కొందరు గౌతమ్‌కేసి రాబోయేరు. 'గౌతమానందులకు జై.. ' అంటూ పాదాభివందనం చేయటం మొదలెట్టారు

అంతా గందరగోళం

శేషాద్రి, బుచ్చిరాజు, శ్రీరామ్, సుబ్బరాజు మొదలైన వాళ్ళంతా ముందుకొచ్చి భక్తుల్ని వరుసలో నిలబెట్టి . ఆవిర్భవించిన శివమూర్తిని, గౌతమానందుని దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

ఎప్పుడు కబురు అందిందో . మధ్యాహ్నంకి బళ్ళమీద జనం రావటం మొదలుపెట్టారు ఆడ, మగ వచ్చేస్తున్నారు. జనాన్ని అదుపులో ఉంచడ మన్నది పెద్ద సమస్య అన్న విషయం పెద్దలకు అర్థమయింది

అప్పటికప్పుడు లింగం చుట్టూ వెదుళ్ళతో దడి కట్టేరు అలాగే జనప్రవాహం గౌతమానందుల కేసి ఉరుకుతుంటే అక్కడా ఒక దడిని ఏర్పాటు చేశారు.

గౌతమానందులు నీళ్ళతో ఏం పట్టనట్లు చూస్తూ ఉండిపోయేరు

"లింగోద్భవం అయింది కదా ఇకమీరు లేస్తారా ?"

సమాధానంలేదు

"పాలు పళ్ళు . స్వీకరిస్తారా ?"

సమాధానం లేదు.


"మీరిలా దీక్షలోనే ఉంటారా "

"శివోహం"

"పోనీ . ఇక్కడే పాక ఒకటి వేయమంటారా?"

చాలాసేపటి తర్వాత 'శివోహం' పెదవులు కదిలేయి. గౌతమానందులు కూర్చుండగానే పాక వేసే ఏర్పాట్లు జరిగేయి. అనంతంగా భక్తకోటి వస్తూనే ఉన్నారు. వాళ్ళని క్రమబద్దంగా దర్శనం చేయించడం గ్రామపెద్దలకు ఊపిరి తిరగని పనే అవుతోంది.

(ఇంకా వుంది)


స్త్రీజీవితంలో
ఎంతో అందమైన క్షణాలలో
ఒకభాగం ఖటావ్
ఖటావ్‌వారి టెర్కోసా చీరలు
Rediffusion/K/1620e/TL

సక్సెస్



రావినూతల సువర్ణాకన్నన్

అది ఊరికి కాస్త దూరంగా ఉన్న కొండపక్క ఖాళీ స్థలం అందులో ఓ పాతిక పైన చిన్న చిన్న "గుడెశలు" ఉన్నాయ్ వాటిని "గుడిశలు" అనేకన్నా "గూళ్ళు" అంటేనే బావుంటుందేమో!

వాటి యజమాన్లు ఆ చుట్టుపక్కల ముష్టెత్తి బ్రతికే ముష్టివాళ్ళు. పైకి ముష్టివారిలా ఉన్నా వారి వృత్తి మాత్రం అదొక్కటే కాదు!

అడుక్కోవడానికొచ్చి అవకాశం దొరికితే అందింది పట్టుకుపోయి జల్సాచేసే ప్రబుద్ధులు, ఆడతనమే పెట్టుబడిగా పెట్టి అడ్డమైన తిరుగుళ్ళు తిరిగి అంటురోగాలతో "అలో లక్ష్మణా!" అని ఆక్రోసించే అతివలు, జాతరలు, ఉత్సవాలు జరిగే చోట్ల తప్పనిసరిగా హాజరై అదను చూసుకుని పసిబిడ్డల్ని కైంకర్యంచేసే వృద్ధస్త్రీలు, రకరకాలుగా జీవితాన్ని గడిపేస్తూ తమ తమ రహస్యాల్ని పదిలంగా దాచుకుంటూ కేవలం ముష్టివారిలా మనుగడ సాగిస్తున్నారు!

ఊళ్ళోనివారంతా దాన్ని "ముష్టిగూడెం" అంటారు. ఆ గూడెంలో దాదాపు యాభై, అరవై మంది జనాభా వుండచ్చు కానీ కుంటీ, గుడ్డీ, మూగా, చెవిటీ లాంటి అవకరాలు ఉన్నవారు తప్ప సర్వాంగాలూ సవ్యంగా ఉన్నవారు ఒక్కరూ లేరు! వాళ్ళ కుక్కలు మాత్రం ఏ అవకరం లేకుండా వాళ్ళు పడేసే ముష్టితిండికే తెగబలిసి, ఆ ప్రాంతాలకి బైటివార్ని రానీకుండా కాపలా కాసి తమ యజమానులపై విశ్వాసం ప్రకటించుకుంటాయి

ఎండకి ఎండి, వానకి తడిసి ఆ మురికికూపమే ఇంద్ర భవనంలా భావిస్తూ కనిపించిన ఆహారాన్నే పరమాన్నంలా భుజిస్తూ, సిగ్గు, లజ్జల్లాంటిది ఆమడదూరాన నెట్టేసి ఆ గుడిశల చాటునో, లేదా నిండా మూడు గజాలు లేని ఆ గుడిశల్లోపలో తమ కామదాహాన్ని తీర్చుకుంటూ జీవించే ఆ జీవుల్ని చూస్తూంటే మురుగులో ఈదుతున్న లోక పురుగులు గుర్తొస్తాయి.

అయితే అందరికీ ఓటు హక్కుంది! ఉట్టి రోజుల్లో పట్టెడు మెతుకులుగానీ, గుప్పెడు గింజలుగానీ విదిలించని ప్రభుద్దులు ఎలక్షన్స్ ముందు మాత్రం పాపం!... చాలా జాలిపడతారు.

ముష్టివారందరికీ కూడా స్వంత ఇళ్ళు, వృత్తులు చేసుకోవడానికి ధనసహాయం ఇచ్చితీరుతామని వాగ్దానాలు చేసేస్తారు. అంతర్జాతీయ అంగవైకల్యుల సంవత్సరం కనుక... ఇంకా అనేక సదుపాయాలు చేయిస్తామని ప్రమాణాలు చేసేస్తారు.

అలాంటి గూడేనికి మకుటంలేని మహారాజా పోలిగాడు. వాడికి దాదాపు ముప్ఫయి సంవత్సరాలుంటాయి. భీమసేనుణ్ణి సైతం చిత్తుగా ఓడించ గలనన్న కండబలం, గుండెబలం ఉన్నాయి. వాడి మాటకి ఎదురులేదు. ఎవరేవైపు అడుక్కోవడానికి వెళ్ళాల్సింది వాడే నిర్ణయించాలి

వాడికి చాలా తెలివుంది, ఆరోగ్యం వుంది, అన్నింటికీ మించిన తెగింపు వుంది. లేనిదల్లా ఓ కన్ను, ఓ కాలు. అయినా అందరికీ వాడంటే భయభక్తులున్నాయి కుక్కలిక్కూడ తెలుసు వాడి ప్రజ్ఞ.

వాడి చంకలో కర్రలు టకటకలాడించుకుంటూ వస్తూంటే, చక్రవర్తి పంచకళ్యాణి అధిరోహించి ఠీవిగా వస్తున్నట్టుండేది కాదు! అలా అనిపించేది వారికి

ఆ రోజు గూడెంలో పిల్లా, పెద్దా అంతా చాలా హడావిడిగా ఉన్నారు. మగవాళ్ళు అంతా అడుక్కోడానికి వెళ్ళిపోయారు ఒక్క పోలిగాడు తప్ప ఆడవారంతా ఇళ్ళల్లోనే ఉండిపోయారు కారణం —

పోలిగాడి భార్య లచ్చి కాన్పునొప్పులు పడుతోంది పెళ్ళయి పదేళ్ళు దాటినా సంతానం కలగని ఆమెకీ కాన్పు అపురూపంగా వుంది.

గుడిసెలోంచి లచ్చి కేకలు రాను రాను పెద్దవవుతున్నాయి. "ముసిలీ!... ఏందే? దీనికింకా కానుపు కానేదు?" భార్య అరుపులు వింటున్న పోలిగాడు బైట్నుంచే అరిచాడు ఆదుర్దాగా గుడిసెలో లచ్చి దగ్గరున్న ముసలమ్మతో.

"ఓరి నీ సోద్దెం గూలా! నీ కన్నీతొందరేరా! అసలిది కానుపనుకున్నావా, నేక కడుపునిండా గెంజి తాగినా 'ఆకలమ్మో!' అంటూ అరిసే అరుపనుకున్నావా?" చనువుగా మందలించిందామె.

"అదికాదే! కానుపు గదా. కష్టమైతే..."

"అరె పోలీ! నువ్వాకాడికి పో! అసలు నువ్వెందుకున్నావ్‌రా ఈడ?" తల్లి గదిమింది.

పోలీగాడు బుర్రగోక్కుని కర్రలు టకటక కొట్టుకుంటూ వెళ్ళిపోయాడు

*   *   *

ఆ మర్నాడు.

గూడెమంతా విచారంగా, మౌనంగా ఉంది.

ఉండి ఉండి పోలిగాడి తల్లి తీసే బుడిబుడి దీర్ఘాలు, "నీయమ్మ నువ్ నోరు మూస్తావా నేదా?" అన్న కొడుకు గద్దింపులు తప్ప మరే శబ్దం లేదు

"అరి బగమంతుడా!.. ఈ నలుసుమీన ఎన్నో ఆశలు పెట్టుకున్నరా!. మాకింత అన్యాయం సేస్తావని కన్లోకూడా అనుకోనేదురా తండిరీ!..." ముక్కు చీదేస్తూనే వుంది ముసల్ది.

"ఇదో ముసిల్దానా!. నువ్వొల్లకు! మనసక్సెస్ కిష్టిగోడితో సెప్పినాను. అడు ఈల్జూసుకుని వస్తా నన్నాడు. నువ్వినోగా గొంతు చించుకోమాక!..." కాస్త అనునయంగానూ కాస్త కోపంగానూ చెప్పాడు పోలిగాడు.

గుడిశలో గోనెపట్టామీద పడుకున్న లచ్చి కళ్ళల్లోంచి నీరు ధారగా ప్రవహించి జుట్టును

తడిపేస్తోంది. భర్తమాటలు విన్న ఆమె ఒణికి పోయింది. అప్రయత్నంగా పక్కలోని బిడ్డను చూసుకుంది. వాడు ఈ లోకంతో ఏమీ సంబంధం లేనట్టు అమ్మ డొక్కలో ఒదిగి హాయిగా నిద్ర పోతున్నాడు.

మూడురోజులు గడిచిపోయాయి.

అందరూ తలో జోలె, బొచ్చా వుచ్చుకుని వూరికేసి వెళ్ళిపోయారు. ముసల్ది, లచ్చి ఇంటి పట్టునే ఉండిపోయారు. ముసల్ది ఏదో గొణుగుతూనే ఉంది కోడలికి పుట్టిన బిడ్డ గురించి. ''నాకు తోడంటూ వుండకుండా ఈ ముసిల్దికూడా పోతే బాగుండేది !'' అనుకుంది లచ్చి.

కాని టైములో పోలిగాడు తూలుకుంటూ వచ్చాడు. ''ఏందిరా పోలీ ?'' ఆదుర్దాగా అడిగింది.

''కూసంత జొరం కాసినాదే !... కూసేపు తొంగుంటే అదే పోతది'' అంటూ ఆ గుడిశలోనే ఇరుక్కున్నట్టు భార్య పక్కనే నడుంవాల్చాడు పోలిగాడు. ముసిల్ది ఏదో గొణుక్కుంటూ బైట దూరంగా కూర్చుని ఈతాకుల చాప అల్లుతోంది.

''మాఁవాఁ !''

''ఏందే ?'' మూసిన కళ్ళు తెరిచి నిరసంగా అన్నాడు పోలిగాడు.

''కూసంత టీ నీల్లు తాగనేక పోయావా ?'' అంది లచ్చి భర్త తల నిమురుతూ.

''తాగినానే ! ... ఓ మందు బిల్లకూడా ఏసుకున్నా'' తిరిగి కళ్ళుమూసుకున్నాడు.

''మాఁవాఁ...''

''ఏందే. ?'' వింతగా చూశాడు పోలిగాడు.

''నేనో మాట అంటాను కోప్పడవుగా ?'' ఇంతకన్న మంచి సమయం రాదనుకున్న లచ్చి మనసులోని మాట బైటపెట్టాలని తహతహలాడి పోతోంది.

''కోప్పడతానా ? . ఏందే అది...?'' భార్యకేసి తిరిగి ప్రేమగా మీద చెయ్యి వేశాడు పోలిగాడు.

''మన. . బాబుని సూసినావా. ఆ శంద్రుల్లా నేడూ ?'' ప్రేమగా పసివాణ్ణి చూస్తూ అంది.

''నిజమేనే లచ్చీ ! .. ఆ సందమామకన్న అందంగా ఉన్నాడు నా కొడుకు.''

''నిజం ?'' ఆశతో తళుక్కుమన్నాయి లచ్చి కళ్ళు.

''అవును !... ఆ సందమామకి మచ్చుంది. మరి నా కొడుక్కి ?... మచ్చనేదు !'' గర్వంగా నవ్వేడు పోలిగాడు.

''మ...రి... అత్త...''

''ఛ ! దాని మాటలు పట్టించుకోమాక !'' ఓదార్పుగా అన్నాడు పోలిగాడు.

''మాఁ...వా... అయితే...'' మెల్లగా అంది లచ్చి.

''అయితే ?...''

''మనం... బాబుని... ఆ కుష్టు కిష్టిగోడికి సూపించద్దు మాఁవా !... నీ కాల్లట్టుకుంటా !'' లచ్చి కంఠం వణికింది.

''లచ్చీ !...''

''అవును... మాఁవాఁ !... మన బాబు మచ్చనేని సందమామ !'' బాబు తల నిమురుతూ అంది లచ్చి.

''సరి ! సరి !... నువ్వు తొంగో !... నా కపనే ఒల్లు బానేదు !'' తీవ్రంగా అన్నాడు పోలిగాడు.

అతని కంఠంలో వచ్చిన మార్పుకి వుసూరు మంది లచ్చి. సంవత్సరం క్రిందట జరిగిన సంఘటన ఆమె కళ్ళెదుట వికటాట్టహాసం చేసింది.

తమ గుడిశ పక్క గుడిశలో వుండే గుడ్డి మంగమ్మకి కవల పిల్లలు పుట్టారు. ఇద్దరు పుట్టినందుకు ఆనందించినా ఏ అవకరం లేకుండా పుట్టినందుకు కాస్సేపు బాధపడి ఈ సక్సస్ కిష్టిగాడిచేత ఓ పిల్లకి కళ్ళూ, ఓ పిల్లకి కాళ్ళూ తీయించేసి వారిమీద సంపాదించిన డబ్బుతో హాయిగా బ్రతికేస్తున్నారు. అడపాదడపా ఓ పిల్లని మరో పేట ముష్టివారికి అద్దెకివ్వడం కూడ కద్దు.

సమస్త రోగాలు వున్నవారికి సవ్యమైన బిడ్డలు పుట్టడం అరుదే ! కానీ వారి అదృష్టమో, దురదృష్టమో ఒకరిద్దరికి మంచి పిల్లలు పుట్టినా ఈ పెద్దలు సవ్యంగా బ్రతకనీయరు.

ఆ రోజు ఆ కవలల దుస్థితి చూసిన లచ్చి హృదయం ద్రవించిపోయింది. వారి ఆర్తనాదాలు ఏ దైవానికీ వినిపించలేదు. చెయ్యని నేరానికి శిక్ష అనుభవిస్తున్న ఆ పసివార్ని కాపాడటానికి ఏ చట్టం ముందుకు రాలేదు. ఏ జాలిగుండె ఆ దారుణాన్ని ఆపలేదు !

ఆ పసివాళ్ళు, కళ్ళులేక, కాళ్ళులేక అల్లాడి పోతూంటే ఆ తల్లి సంగతి ఏమోగానీ లచ్చి మాత్రం విలవిల్లాడిపోయింది.

అదంతా గుర్తొచ్చిన లచ్చి ఒణికిపోయింది. ''ఎలా ? నా బిడ్డని కాపాడుకోవడం ఎలా ? తను కుంటిది, కాలు కాస్త ఈడుస్తున్నా, ఎడం చెయ్యి అసలు పని చెయ్యదు. వేలాడిపోతుంది'' కుమిలి పోయింది.

ఆమె యెంతో అందంగా వుంటుంది. ఎవరికి, ఎప్పుడు ఎక్కడ పుట్టిందో తెలియదు. ముసల్ది చెప్పడం నాలుగేళ్ళ వయసులో ఎక్కడో తిరునాళ్ళలో దొరికిందని. కానీ తనే ఎత్తుకొచ్చి చెయ్యి విరిపిం చేసిందని లచ్చి నమ్మకం.

ఇన్నాళ్ళూ ముష్టిదానిలానే బ్రతికింది. ముష్టిదాని కొడుకుని కట్టుకుంది. కానీ చాలా మందిలా ఆమె పరాయి మగాడివంక చూసైనా ఎరగదు. బహుశా అది ఆమె రక్తంలోనే వుందేమో!

ముసల్ది, పోలిగాడు కూడా కొన్నిసార్లు ఆమెని అడ్డం పెట్టుకుని సొమ్ము చేసుకోవాలని చూసినా ఆమె చావనన్నా చస్తానుగానీ ఈ ఘోరం చెయ్య ననడంతో విధిలేక ఊరుకున్నారు.

ఇన్నాళ్ళకి కడుపు పండినందుకు ఆమె పడ్డ సంతోషమంతా ఆవిరైపోయింది. తన బంగారు బాబుని రక్షించడానికి మార్గం లేని లచ్చి అల్లాడి పోయింది.

''ఎలా ? ఈ బాబుని ఆ కిష్టిగాడి కళ్ళ బడకుండా చెయ్యడం ఎలా ?'' రాత్రింబవళ్ళు ఇదే ఆలోచన ! ఆ కుష్టు కిష్టయ్య పేరెత్తితేనే ఆమెకి పరమ అసహ్యం ! భయంతో కోపంతో ఒళ్ళు వణికి పోతుంది. అలాంటిది వాడు తన బాబుని చూసి 'అమ్మో !' భయంతో ఆమె గుండె వేగంగా కొట్టుకుంటూంది.

వాడిపేరు కిష్టయ్య ! వాడికి కుష్టు ముదిరి పోయి వళ్ళంతా పుళ్ళతో ల.

వాడికి లచ్చిమీద తెగమోజు.

ఎప్పుడు ఎలా మొదలు పెట్టా

గానీ కన్నుతీసినందుకోరేటు, కాలుకోరేటు,

రేటు. ఇలా అప్పుడప్పుడు కన్సషన్ ఒ

ఇస్తూంటాడు

కర్మజాలక ఎవరైనా ''ఇదేమిటి ఇది మహా పాపం గదూ'' అంటే పెళ్ళున నవ్వేసి, ''పాపం ! ఏది పాపం ? . అనుకుంటే అన్నీ పాపాలే ! .. ఎవరి వృత్తి వారిది ! కటికోడి వృత్తి కటికోడిది ఆ మాటకొస్తే మీరంతా ఈ పాపాన్ని నా చేత ఎందుకు చేయిస్తున్నారు ? . . అది నా వృత్తి కాబట్టి !... మీరుచేస్తే పాపం అనుకుని. అంతెందుకు వురేసేవోడిదీ ఉద్యోగమే ! అమ్మో ! అంతమందిని చంపుతావు పాపంగాదూ ?'' అంటే ఆ పనెవురు సేస్తారు ?'' అంటూ పెద్దలెక్చర్ ఇస్తూంటాడు

అన్నింటికన్న వాడిమాట తమాషాగా వుంటుంది. వీళ్ళందరికన్న కాస్త స్వచ్ఛంగా మాట్లాడతాడు వాడి ఊతపదం సక్సస్ !... ఏది మాట్లాడినా సక్సస్ అనేమాట రాకుండా మాట్లాడడు. అతని రేట్లు, బేరాలుచూస్తే అతనితల పగలగొట్టాలన్నంత కోపం వస్తుంది లచ్చికి. ''సక్సస్ సచ్చినోడు !'' గొణుక్కుంటుంది.

ఈ రోజు ఆ విషఘడియ ఆమెకే వచ్చింది. ''చంద్రునిలో మచ్చలా తన బాబుక్కూడా ఓ మచ్చ వుండకూడదూ' అనుకుంది బేలగా తెల్లవార్లూ ఏడుస్తూనేవుంది లచ్చి.

కాస్త కునుకుపడితే చాలు తన బాబు కళ్ళు, కాళ్ళు లేక ''అమ్మ ! అమ్మ !'' అని తడుము కుంటూ హృదయవిదారకంగా ఏడుస్తున్నట్టు కలలు!

* * *

''సక్సస్ !... మనం ఏ పని ముట్టుకున్నా సక్సస్ !'' ఠీవిగా నవ్వాడు కిష్టయ్య.

''ఇదిగో కిష్టయ్యా ! ఆడిగ్గానీ రెండు కల్లు తీసేస్తివా నీ రునం ఉంచుకోం. చక్కదనాల ఈ మొగానికి ఆ కల్లుగనా లేకుంటే పతిదొరకీ పుట్టేడు జాలి ! ఇంక అంతా బంగారవేఁ !'' వ్యూచర్ తల్చుకుని తన్మయత్వంగా అంది ముసల్ది.

''అలాగే !... నేనట్టుకున్న పని ఏనాడన్నా కాకుండా పోయిందా ? ఆఁ. రేపు సాయంత్రం వస్తాను. ఇయ్యాల ఇలాంటిదే మరో కేసుంది.'' పెద్ద సర్జన్‌లా పోజు పెట్టి, గర్వంగా కాలరెత్తు కుంటూ నిష్క్రమించాడు కుష్టు కిష్టయ్య.

అతను వెళ్ళగానే భర్తతోనూ, అత్తతోనూ పోట్లాడింది లచ్చి ''నేను కష్టపడి అణ్ణి, మిమ్మల్ని కూడా పోసిస్తా'' అంది. కాళ్ళు పట్టుకుంది.

అన్నింటికీ పోలిగాడు పడీపడీ నవ్వాడు.

''ఎంత పిచ్చిదానివే లచ్చీ !... అవిటోల్లదేనే ఈ రోజులు ! అసలు నీకు తెల్సా ? ఇది... ఇకలాంగుల సమ్మత్సరమంట ! అంటే మనం ఏదడిగితే అదే ఇచ్చేత్తుందంట పెబుత్వం !

మనం ఇలా బతుకుతున్నావంటే ఏటి ? మనకున్న ఈ నోపాలు గదూ ? దుక్కలాగున్నోడు ముష్టడిగితే ''నయ్యాల !... యద్దునాగున్నావ్ కష్టం జేసుకోక అడుక్కుంతవ్‌రా ?'' అని మెడట్టు గ్గెంటుతారు.

మనకలాగాదే!... ఓ అమ్మగాపోతే ఓ అమ్మ జాలదుతుంది." జీవిత సత్యం కాచి వడబోసినట్టు చెప్పాడు పోలిగాడు.

ఎన్ని విధాల చెప్పినా వినని భర్తని చూసి ఖిన్నురాలైపోయింది లచ్చి. "ఈ రాత్రి తెల్లవార కుండా వుంటే ఎంత బాగుండు?" అనుకుంది.

"రేపు నా బాబు గుడ్డోడై పోతాడు! కన్నుగానక భయంతో ఏడుస్తాడు! ఎలా... ఎలా ఆపాలి? పోనీ.. పోలీసోళ్ళతో సెపితే? కానీ... తను కదిలేదెలా? అడుగేస్తే వంద కల్లు సూస్తాయే!... అయితే మరేటి దారి?. నా బిడ్డ గుడ్డోడై పోవాల్సిందేనా?

నేదు!.. ఈన్నేదు! ఈ ముష్టిబతుకు నా బిడ్డని బతకనీను! ఎలాగైనా సరే ఈ గుడ్డి జీవితాన్నించి ఆణ్ణి బైటికి నాగితీరుతాను!

అవును! . ఈసారి సక్సెస్ ఆ కిష్టిగోడిది కాదు! .. నాది! .. నాదే గెలుపు! అంత సేతకా పోతే ఆణ్ణి సంపి నేను సస్తానుగానీ గుడ్డోడిగా మాత్రం సూడను!" దృఢ నిశ్చయం చేసుకున్న లచ్చి ఈ వలయంలోంచి ఎలా బయటపడాలో ఆలోచించి, ఆలోచించి ఓ పథకం తయారు చేసుకుంది.

అర్ధరాత్రి ఒంటిగంట దాటింది. వేసవి వేడిని భరించలేనివారంతా ఆరుబైటే చాపలు, చింకిగోనెలు వేసుకుని ఆదమరిచి నిద్రపోతున్నారు. ఎంత ఉక్కగా వున్నా బాలెంతరాలైన లచ్చిని మాత్రం గుడిశ దాటి రానీలేదు

మెల్లగా లేచింది లచ్చి. సిద్దంగా ఉంచుకున్న ఓ చీరముక్కని మెలితిప్పి తన ఎడం ముంజేతికి కుడిచేత్తో, నోటి సహాయంతో గట్టిగా బిగించింది. పసివాణ్ణి ఎదమీదికి లాక్కుని ముంజేతికి కట్టిన గుడ్డని చుట్టు తిప్పి మళ్ళీ అదే చేతి జబ్బమీద కట్టింది అంటే ఆమె చలనంలేని చేతిలో బాబు బంధితుడైనాడన్నమాట!

వాడికి తల్లి ఎదమీద మరీ హాయిగా వుందేమో ఆదమరచి పడుకున్నాడు.

మెల్లగా నిల్చుని మూలనున్న చిన్న కర్ర అందుకుని మెల్లగా గుడిసెనుండి బయటపడి తల వంచుకుని చకచక అడుగులు వేస్తోంది.

వెన్నెల పిండారబోసినట్టుంది. ఎందుకో హఠాత్తుగా కళ్ళు తెరిచిన ముసల్ది దూరంగా పరుగులాంటి నడకతో ఎవరో వెడుతున్నట్లు కనిపించి కీచుగా అరిచింది.

ఆ అరుపుకి త్రుళ్ళిపడ్డ కుక్కలు గొల్లు మన్నాయి.

"ఏందదన్!" చిరాగ్గా అన్నాడు పోలిగాడు ఆవలిస్తూ.

"అరె! పోలీ!"

"ఏందే? నియ్యమ్మ .. నువ్ నిదరోవు. మమ్మల్ని పడుకోనీవ్!" చిరాగ్గా అని మరోవైపు వత్తిగిలాడు పోలిగాడు. తల్లి అప్పుడప్పుడు అలా రాత్రిపూట లేచి ఏదో చప్పుడైంది అనడం కద్దు. అందుకే వాడంతగా పట్టించుకోలేదు.

"అరి సచ్చినోడా! నెగరా! అటో పాలి సూడు. దొంగో(డా!" వాణ్ణి కుదిపి కూర్చోపెట్టింది ముసల్ది.

సక్సెస్

పోలిగాడి నిద్ర ఎగిరి చక్కాపోయింది క్షణాల్లో అందరూ లేచారు. అప్పటికే లచ్చి చాలా దూరం వెళ్ళింది. వూరికీ గూడేనికీ మధ్య ఓ బ్రిడ్జి వుంది. దానికింద పొంగులు పారే నీరు చూసేవారికి భయభ్రాంతుల్ని చేస్తుంది.

"ఎవురది?" అరుస్తూ వెంటబడ్డారు గూడెంవారు మొత్తం.

వెనక తనని తరుముకొస్తున్నట్టు వస్తున్న వాళ్ళని చూసి గుండె ఝల్లుమంది లచ్చికి. ఎక్కడ లేని ఓపిక తెచ్చుకుని పరుగు ప్రారంభించింది.

అంతవరకు ఎవరో దొంగ అనుకున్న వారందరికీ ఆ పారిపోయేది లచ్చేనని స్పష్టమైపోయింది

"నయ్యాల! దొంగనంజ! ఎంత దయిర్నమే నీకు? నా కెరకనేకుండా పారిపోయి నువ్ బతుకు దావనే?" నిప్పులు కురిపిస్తూ కర్ర సాయంతో పరుగు ప్రారంభించాడు పోలిగాడు

"అవునోరేయ్! మన పెంటిపిల్లగోడికి కాలు దీపిస్తే పోలీసోలకి జెప్పమందంట!" అగ్నిలో ఆజ్యం పోసింది ముసల్ది.

నా కవిత!

ఎదలో ఉబుకుతుందొక భావం
హృదయ స్పందన దానికి జీవం
అప్పుడే అవుతుందది కవితా గానం
ప్రజాదరణే దానికి నిజమైన ప్రాణం!

— వీయస్సెస్పీ కవిత

"ఏందీ? ... పోలీసోల్లకి జెప్పాలా? నయ్యాల! దీనికే పోలీసోడు అడ్డవడతాడో సూస్తాను" కోపంతో రెచ్చిపోయిన పోలిగాడు చేతిలోని కర్ర బలంగా లచ్చికేసి విసిరాడు.

అందరిలోను ఆవేశం పెరిగిపోయింది. దొరికితే ఏ కీలుకాకీలు విరిచి పారేసేలా వున్నారు.

పోలిగాడు విసిరిన కర్ర కాలికి తగిలి తూలి పడబోయి నిలదొక్కుకున్న లచ్చి ఆయాసంతో ఒగురుస్తూనే పరుగువేగం పెంచింది.

కాలికి తగిలిన దెబ్బ ప్రాణభీతిముందు తలవంచి నెప్పి అనే పదాన్ని వెనక్కి నెట్టేసింది.

ఈ వత్తిడికి చిరాకు కలిగినబాబు ఏడుపు ప్రారంభమై అది వెంటనే గుక్కలా మారింది. మెలకువ వాడి ఆకలిని రెచ్చగొట్టింది.

బాబు ఏడుపు ఆపడానికి స్తనం తీసి నోటికందించాలనే ప్రయత్నాన్ని విరమించి, ఏ క్షణాన వారి కర్రలు తననెత్తి పగలగొడతాయో అన్న భీతాహంతో వాడి ఏడుపుని లక్ష్యపెట్టకుండా పరుగు సాగించింది లచ్చి.

ఆమె అవిటిఅవయవాలు స్వాధీనతప్పుతున్నాయి. ఒళ్ళంతా చమటలు!... బాబు ఏడుపు!... ఎలాగైనా బ్రిడ్జి దాటేస్తే తన ధ్యేయం తీరినట్టే ఆ పై ఎవరూ ఏం చెయ్యలేరు. తన ధ్యేయమల్లా ఆ బ్రిడ్జి దాటెయ్యాలి! అవయవాల్ని స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి బ్రహ్మ ప్రయత్నం చేస్తోంది

హఠాత్తుగా పోలిగాడు కసితో విసిరిన రాయి తలకి తగిలి శివుని తలమీదినుంచి ప్రవహించే గంగలా రక్తం ప్రవహించింది.

క్షణాల్లో రక్తం వరదలై ప్రవహించి లచ్చి బట్టలన్నీ తడిసిపోయాయి పసివాడి ముఖమంతా రక్తమే!.

కళ్ళు బైర్లు కమ్ముతున్న లచ్చి అలాగే తూలుతూ బ్రిడ్జిమీదికి వచ్చేసింది

అవిటి చేతిలో, బందితుడై గుక్కపెట్టి ఏడుస్తున్న పసివాడు టక్కున ఏడుపు మానేశాడు

అంతవరకు ఆకలితో తల్లి స్తనాలకోసం ఆతృతగా వెతుక్కుంటున్న వాడి నోటో రక్తధార పడింది. ఆకలి చల్లార్చుకోవడానికి అవకాశం లభించింది.

అది అమ్మ స్తనంలోని క్షీరమో, కాక తల్లి తలమీద నుంచి ప్రవహించే రుధిరమో వాడికి తెలియదు వాడికి తెలిసిందల్లా ఆకలి!

రక్తంతో ఒళ్ళు, ముఖం తడిసిపోయినా వాడు ఆ రక్తాన్ని చప్పరించడం మానలేదు!

ఎంత చిత్రం! పుట్టిన మరుక్షణం నుంచి ఆహారం కోసం ఎంత ఆరాటం! ఆకలి తీర్చుకోవడాని కెంత తపన! ప్రతి ప్రాణి లేచినది మొదలు ఎన్ని విన్యాసాలు చేసినా ఈ జానెడు పొట్టనింపుకోవడానికే కదా!

"ఆగు!" బ్రిడ్జిమీదికొచ్చేసిన జనం అరిచారు

ఒక్కసారి వెనుతిరిగి చూసింది లచ్చి. లేడిపిల్ల మీదికి దూకడానికి సిద్దంగా ఉన్న తోడేళ్ళమందలా కనిపించారామె కళ్ళకి. ఆమెకీ వారికీ ఇరవైగజాల దూరం మాత్రమే ఉంది అప్పటికింకా బ్రిడ్జి మధ్యనే వుంది లచ్చి.

"అయిపోయింది! ఇంక నడిచే శక్తిలేదు!" అనుకున్న లచ్చి ఓసారి పసివాణ్ణి చూసుకుంది పరిస్థితి ఊహించి పిచ్చిగా నవ్వింది పసివాణ్ణి ఎడాపెడా ముద్దులతో ఉక్కిరిబిక్కిరి చేసింది. వాణ్ణి గట్టిగా హృదయానికి హత్తుకుంది.

"అయిపోయింది! నేనే గెలిశాను! గెలుపు నాదే! ఆ కుష్టు కిష్టయ్యది ఓటమి! నా కొడుకు గుడ్డోడు కాదు!" పిచ్చిగా అరిచింది. దాని అరుపుకి పరిసరాలు ప్రతిధ్వనించాయి.

లచ్చి ప్రవర్తనకి బిత్తరబోయిన జనం ఓ క్షణం ఆగారు. "లచ్చీ!" అరిచాడు పోలిగాడు అయోమయంగా.

వికృతంగా నవ్వింది లచ్చి.

"అవున్రా! గెలుపునాది! సక్సెస్! నాదే సక్సెస్! ముసిల్దానిది ఓటమి! కాదు! ఆ భగవంతుడిదే ఓటమి! నాది కాదు! నాది.. నాది... సక్సెస్!" ఆమె అరుపులు గాల్లో కలిసిపోయాయి. లచ్చిని, ఆమె బిడ్డని పొంగులువారి ప్రవహిస్తున్న కృష్ణమ్మతల్లి తన కౌగిలిలోకి ఆప్యాయంగా తీసుకుంది.

"సక్సెస్! సక్సెస్! సక్సెస్!"

కిష్టిగాడి నోట పదేపదే విన్న 'సక్సెస్' అన్న పదం లచ్చినోట స్పష్టంగా పలికి ఆ పరిసరాల్లో ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉంది!

ఫాలాక్షుని డైరీ

లాటరీ పిచ్చి !

భారత దేశంలో లాటరీల పిచ్చి ఎక్కువయిపోతోందట. ఈ పిచ్చి ప్రజలకన్నా ప్రభుత్వాలకే ఎక్కువగా ఉందట. రాన్రానూ ఏ రాష్ట్ర ప్రభుత్వమూ లాట్రీలు నడపకుండా వుండటంలేదు. దేశం మొత్తం మీద ఇరవైయ్యొక్క కోటి రూపాయల లాటరీ టిక్కట్లు అమ్ముడు పోతున్నాయట. ఇందులో పద్నాలుగు కోట్ల రూపాయల టిక్కట్లు కేవలం తమిళనాడులోనే అమ్ముడవుతున్నాయట.

దెబ్బలు తినే భర్తలు !

బొంబాయికి చెందిన సురేష్ చోప్రా అనే వో వుత్సాహవంతుడు వో వింత విషయాన్ని బయట పెట్టారట. భార్యని చితకబాదేభర్తల విషయం అలా ఉంచి భర్తని చావబాదే భార్యలు యీ పవిత్ర భూమిలో ఎంత శాతంలో వున్నారని వో వెయ్యి జంటలను ఇంటర్వ్యూ చేశారట. భార్య నోటికి దడిసి, తమ పరువు వీధిలోకి రాడంకన్నా ఆమెకే యస్సంటే పోలా అని నిర్ణయించుకుని సుఖ జీవితంవంటిదాన్ని స్థిరపరుచుకున్న భర్తలు 25.5 శాతం వున్నారట. కొంచెం తమ అభిప్రాయాన్ని నిలుపుకుందామని, దెబ్బలవరకూ వెళ్లే భర్తలు 14.1 శాతం వున్నారట. అలనాడు త్యాగరాజేమనెను ? ఎంతవారలైనా...కాంత దాసులేగా...

ఎలుక పడితే అదృష్టం !

ఆగ్రాకు సమీపంలో కార్నైమా అనే వో గుడివున్నదట. ఈ గుడిలో ఎలుక దైవమట. భక్తులు ఆ కోవెలకు వెళ్లి "శిరన్" శిరన్" అని వుచ్చరిస్తూ ప్రార్థనలు సలుపుతారట. ఆ గుళ్లో వుండే ఎలుకలు లబక్కునెగిరి ఎవరి మీదయినా పడితే వారి జాతకం అనాటి నుంచీ చాలా అదృష్ట జాతకంగా మారిపోతుందని వో నమ్మకంట. ఆ కోవెలలో బాహాటంగా తిరిగే ఎలుకలు తమమీదకు దూకితే బాగుణ్ను దేవుడా ! అని భక్తులు పడిగాపులు పడుతూ వుంటారట. ఆశయా బధ్యతే లోక:

అనర్థానికి దారితీసిన అక్రమ సంబంధం !

పెద్దాపురానికి చెందిన దువ్వా చందర రావు అనే అతనికి, అదే వూరుకు చెందిన వెంకట రమణి అనే అమ్మాయికి అక్రమ సంబంధం వున్నదట. ఇంతతో సంతృప్తి చెందనట్టు ఆ వెంకటరమణ అదే వూరిలో మరొకతనితో కూడా అదేరకపు సంబధం పెట్టుకున్నదట. ఈ విషయంతెలిసిన చంద్రరావామెను కసిగా కత్తితో కసుక్కున పొడిచి చంపి తానూ అదే కత్తితో పొడుచుకు చనిపోయాడట.

దొరికిన తల, మొండెం—దొరకని కాళ్లు !

విజయవాడ నిడమానూరు రైల్వే కేబిన్ ప్రాంతంలో 20వ తేదీన ఉదయం వో మానవ శిరస్సు పడుందట. వెతగ్గా మొండెం మరో కొంతదూరంలో దొరికిందట. కాళ్లు మాత్రం దొరకనే లేదుట. ఇంతకీ యీ శరీర భాగాలు బహుశా గద్దే వెంకట సుబ్బయ్యా అనే ఆయన వేమోనసుకుంటున్నారట. పోలీసులు విజృంభించారట.

వజ్రానికి నల్లత్రాచు కాపలా !


లండన్ కామన్ వెల్త్ ఇన్స్టిట్యూట్‌లో సెఫయిర్ అనే 393 క్యారీటు అపురూపమైన వజ్రం వున్నదట. ఈ వజ్రానిక్కాపలా కోసం అన్ని ఏర్పాట్లూచేసి, అంతతో ఆగక ఒకటిన్నర మీటరు పొడుగున్న నల్ల తాచు పామును కూడా కాపలా పెట్టారట. ఈ పాము ఎప్పుడూ ఆ వజ్రాన్ని చూసేవారిని చూస్తుంటుందట. స్వామి భక్తా? లేక దాని నైజమా !

దొంగని పట్టడానికి వెళ్లి దొరికిపోయిన యస్. ఐ. !

సాగర్‌కు చెందిన వో పోలీసు సబ్ఇనస్పెక్టరు వో దొంగను పట్టుకోడంకోసం రీవా అనే వూరికి వెళ్లి అతనులేనందువల్ల ఆరాత్రి అతని ఇంట్లోనే మకాంచేసి స్థిరపడ్డాక, తనకు బుడ్డి కావాలనీ, అది యిచ్చాక దాని మైకంలో బుడ్డది కావాలనీ అడిగారట. దాంతో మొదటిది ఇవ్వడమే తప్పని ఆ ఇంటివారనేసరికాతను నిషాలో బూతులు తిట్టనారంభించాడట. ఇహ భరించలేకనే వారు పోలీసు రిపోర్టిస్తే రీవా పోలీసు లొచ్చి సాగర్ సబిన్స్పెక్టరుగార్ని అరెస్టుచేశారట. ఇలాంటివి జరగడం సాధారణమైపోయింది కదా !

విదేశాల్లో ఆయుర్వేదానికి గుర్తింపు !

ఆయుర్వేదం మందు లెవడు వాడ్తాడోయ్ చెవలాయీ అనేకాలం, అవి వాడటం అనాగరికమనేకాలం, అవి వాడితే విదేశీయులు ఏమైనా అనుకుంటారేమేనని అనుకునేకాలం, ఫ్యాషనుకోసం, సొసైటీ ఫీలింగ్‌కోసం ఇంగ్లీషు మందులే వాడాలనుకునే కాలం పోయిందట. పాశ్చాత్య దేశాలు యీ ఆయుర్వేదాన్ని గుర్తించి ఆహా అంటున్నారట. వెస్ట్ జర్మనీకి చెందిన వో మందుల కంపెనీ భారత దేశపు ఆయుర్వేద కంపెనీలతో సంప్రదింపులతో కొన్ని కొత్త మందులు కనిపెట్టిందట. అంతేగాకుండా విదేశ డాక్టర్ చదువుల విభాగంలో ఆయుర్వేదాన్ని కూడా పాఠ్య భాగంగా చేర్చాలని చాలా దేశాలు అనుకుంటున్నాయట. బల్గేరియా విశ్వ విద్యాలయం అప్పుడే మన ఆయుర్వేద వైద్యాన్ని పాఠ్య భాగంగా ప్రవేశ పెట్టేసిందట.



వెన్నెలకాసిన చీకటి బతుకు!

భం.ఇ.వి. వెంకటేశ్వర్లు



డైరక్టర్ రామచంద్రయ్యతో ఢిల్లీ కాన్ఫరెన్సుకు వెళ్ళిన ఆయన స్టెనో గ్రాఫరు సంధ్యారాణికి, హైదరాబాదు నుంచి ఆమె భర్త చక్రవర్తి పనిచేసే ఆఫీసు నుంచి టెలిఫోన్ వచ్చింది– "ఆమె భర్తకు చాలా సీరియస్‌గా వుంది" అని

ఆమె గుండె క్షణంపాటు ఆగినట్లనిపించింది. "నిజంగా సీరియస్‌గా వుందో లేక..." ఆపైన ఆలోచించలేకపోయింది తను.

కొన్ని నెలల్నుంచి ఆ భార్యాభర్తల మధ్య సంసార సంబంధాలు లేవు... అయినంత మాత్రాన, భర్త గురించి తను నిర్లక్ష్యంగా ప్రవర్తించలేదు కదా! తనకు తాళి కట్టిన వాడు... తనలోని మాతృత్వాన్ని వెలికి తీసిన వాడు... ఓ కొడుక్కి తండ్రి అనిపించుకొన్నవాడు .. అతనెటువంటివాడైనా, తన బతుకులో అశాంతి, చీకటిని కల్పించినప్పటికి ...భర్త కాకుండా పోడు!

*   *   *

ఆ రోజు చక్రవర్తి ఆఫీసుకు పదకొండు గంటలకు వెళ్ళాడు. ఆఫీసుకు వచ్చేముందర ఓ బాటిలు బీరు తాగటం అతనికి అలవాటు. అటెండెన్సు రిజిష్టరులో సంతకంచేయటం, ప్యూను సాంబయ్య కాఫీతోపాటు సిగరెట్ పెట్టె అందివ్వటం అయిదేళ్ళ నుంచి జరుగుతున్నదే!

అతను కాఫీ తాగి, సిగరెట్ వెలిగించాడు. పది నిముషాలు గడిచాయి. "ఫ్యాను వెయ్యి సాంబయ్యా!" అన్నాడు.

కాని ఫ్యాను ఫుల్ స్పీడులోనే తిరుగుతోంది

అతనికి బాగా ఉక్కబోతగా వుండి, చెమటలు పోస్తున్నాయి. ఎందుకో ఒక్కసారి అనాలోచితంగా అరిచి పడిపోయాడు... చక్రవర్తి.

నోటో వున్న సిగరెట్ క్రిందకు జారటం, టేబుల్‌పై కాఫీగ్లాసు నేలమీద పడటం, రక్తం టేబుల్‌పైనా, బట్టలపైనా వాంతి చేసుకోవటం... అంతా ఓ నిముషం లోపలే జరిగిపోయాయి.

ఆ దృశ్యం చూసిన సహోద్యోగులు, వెంటనే అతన్ని ఆఫీసు ఆవరణలోనే వున్న డిస్పెన్సరీకి తీసుకు వెడుతుంటేనే, ప్రాణాలు వదలటం ఎవరూ గుర్తించలేదు.

డాక్టరు చక్రవర్తి నాడి, గుండె పరీక్షించాడు. అతను చనిపోయినట్లుగా ప్రకటించాడు.

డిస్పెన్సరి అధికారులు, యితర ఉద్యోగులతో నిండిపోయింది.

ఈ విషయాన్ని ఆ వూళ్ళోనే వున్న అతని తల్లిదండ్రులకు, అత్తమామలకు తెలియబరిచారు. సంధ్యారాణికి మాత్రం "సీరియస్"గా వున్నటు ఫోనుచేసి చెప్పారు.

చక్రవర్తి అంత్యక్రియలు అతని తల్లిదండ్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అధికారుల సమక్షంలో జరిగాయి. అతని శరీరం రక్తానికి బదులు ఆల్కహాలుతో నిండి వుండటంతో, శవం కాలేందుకు కేవలం ఇరవై నిముషాల కంటే ఎక్కువ పట్టలేదు.

సంధ్యారాణి మూడో రోజుకు హైదరాబాదు చేరింది.

*   *   *

చక్రవర్తి పదేళ్ళ క్రిందట ఉద్యోగంలో చేరాడు. మొదట్లో మా యిద్దరి సెక్షన్లు పక్కపక్కనే ఉండటంతో, అతనితో సెక్షను పనికి సంబంధించిన విషయాల్లో పరిచయం కలిగింది. తరువాత మా సెక్షనులో ఓ ఖాళీ ఏర్పడితే, అతన్ని మా సెక్షనుకు ట్రాన్సఫరు చేయటం జరిగింది.

కొద్ది రోజుల్లో మా పరిచయం స్నేహంగా మారిపోయింది.

అతని వయస్సు ముప్ఫై రెండు. ఆరున్నర అడుగుల ఎత్తు హిప్పీ కాపు. రొయ్య మీసాలు... అతను ఓ చైన్ స్మోకర్. దాదాపు అయిదారు రకాల సిగరెట్లు, ఎప్పుడూ డ్రాయర్లో నిలవ వుంటాయి.

చక్రవర్తికి మూడేళ్ళ క్రిందటే వివాహం అయింది అతని భార్య సంధ్యారాణి, ఓ ప్రభుత్వ సంస్థ డైరక్టరు దగ్గర స్టెనోగా పనిచేస్తోంది వారిద్దరిదీ ప్రేమ వివాహం కాదు .. పెద్దలు నిర్ణయిందీ కాదు

తాము 'సరే' అనుకోగానే పెద్దలు 'ఓ,కే' చేసారు, అంతే!

* * *

చక్రవర్తి ఎకౌంట్సు సెక్షనులో యుడిసి! జీతాల బిల్లులు తప్ప మిగిలిన ఏ బిల్లయినా 'బరువు' పెట్టందే చూడడు. ఓవర్ టైము, ఇంక్రిమెంట్సు, ప్రావిడెంటుఫండు, యితర ఆర్థిక బిల్లులు– పార్టీలు వచ్చి డబ్బు యివ్వందే, ఫైల్లోంచి బయటకు తీయడు.

అయితే పార్టీలు అతనికిచ్చే మామూలు తమకొచ్చే 'లాభం'తో ముడిపడి వుంటుంది.

వచ్చిన కాగితాలు చూసి, పార్టీలకు వివరించేందుకు 'సంప్రదింపుల ఫీజు' అంటూ కనీసం అరవై, డెబ్బై కళ్ళ చూడందే సీట్లోంచి కదలడు. ఏ రోజు వసూళ్ళు ఆ రోజే, ఆఫీసరు అప్పలస్వామితో కలిసి బారులో ఖర్చు చేసేస్తాడు పాపపు డబ్బు యింటి అవసరాలకు ఖర్చు చేయరాదనే నియామకానికి వారిద్దరూ కట్టుబడి వుంటారు.

చక్రవర్తికి కాలేజీ చదువులనుంచే అమ్మాయిల వేటలో అనుభవం వుంది. దాన్ని ఓ కళగా ఆరాధిస్తూ, ప్రావీణ్యం పొందేడు. కేవలం చూపులతోటే " కేసు " అని నిర్ణయించి, దగ్గరవుతాడు. అతని కౌగిట్లో ఎందరో అందమైన కాలేజీ అమ్మాయిలు కరిగిపోయారు.

ఓ హాబీగా ప్రారంభమైన ఆ కళ, ఉద్యోగం వచ్చాక, చేతిలో డబ్బు కనబడేసరికి —అది నిత్యకృత్యమైపోయింది. సరిగ్గా అటువంటి సమయంలోనే, ఓ సందర్భంలో ఆఫీసరు అప్పలస్వామితో పరిచయం ఏర్పడింది.

ఇద్దరిదీ ఒకేవిధమైన అభిరుచిఅవటంతో, చక్రవర్తిని ఎకౌంట్సు సెక్షనుకు ట్రాన్సఫరు చేయించుకొన్నాడు అప్పలస్వామి, తమ అవసరాలు తీర్చుకునేందుకు పార్టీల నుంచి బిల్లులకు ''రేటు'' నిర్ణయిస్తూ చక్రవర్తికి సూచనలిచ్చేవాడు అప్పలస్వామి.

అప్పలస్వామి వయస్సు ఏభైకి చేరుతున్నా బయటి ''ఆడగాలి'' కోసం కొట్టుకుపోయే వాడు. చక్రవర్తి వచ్చాక, ఆయన పని తేలికయింది.

అయితే వారిద్దరిమధ్యా ''ఆఫీసరు – యుడిసి'' అనే భేదం ఎప్పుడూ రాలేదు. ఈ వ్యవహారాలన్నీ హోటల్ ''అభిసారిక'' లో జరిగేవి.

చక్రవర్తి తరచు అమ్మాయిలను వెంట బెట్టుకొని షికార్లు, సినిమాలు, బారులు మొదలైన చోటులకు తిరిగేవాడు. శరీర సుఖం కోసమో, డబ్బు అవసరంతోటో, అమ్మాయిలు అతన్ని ఆశ్రయించేవారు.

* * *

ఓ రోజు చక్రవర్తి నన్ను హోటల్ లేపాక్షికి తీసుకెళ్ళాడు. అందులో పదిహేడో నెంబరు గదిలో ఓ అజంతా సుందరి అతని కోసం ఎదురు చూస్తోంది.

ఆమెను చూడగానే నాకు కళ్ళు బైర్లు కమ్మాయి, గుండె వేగం హెచ్చింది... కాళ్ళు వణకసాగాయి.

నన్ను లోపలికెళ్ళమన్నాడు చక్రవర్తి.

''నా కవసరంలేదు ... నేనలా బయట రిసెప్షను కౌంటరు దగ్గర కూర్చుంటాను ...నీ పని ముగించుకొని రా !''

మర్నాడు పదకొండు గంటలకు చక్రవర్తి నా దగ్గరికి వచ్చాడు.

''ఏమయ్యా! దాన్ని చూడగానే అలా అయిపోయావేమిటి ? జీవితంలో అన్నిరకాల అనుభవాలు రుచిచూడాలి... నీకు తెలియనిది కాదు– ఈ రోజుల్లో డబ్బు సంపాదించటం, బోడిగుండును విగ్గుతో కవర్ చేసుకోడం, మంత్రిపదవికోసం ఢిల్లీలో బైఠాయింపు చేయటం, వేసక్టమీ ఆపరేషనును 'రీకానలైజేషను' ద్వారా తిరిగి సంతానం పొందడం .. మామూలే! కాని వయస్సు, యవ్వనం పోతేమాత్రం తిరిగి పొందలేం! అందుకే వయసును, యవ్వనాన్ని ఆరాధించా లంటే, అప్పుడప్పుడు యిలా ' సుఖం ' పొందాలి...'' అంటూ త్రిబుల్ ఫైవ్ సిగరెట్ వెలిగించి, పొగను ధారాళంగా గాలి లోకి వదిలాడు చక్రవర్తి.

అతని తెలివితేటలకు, మాటకారితనానికి నాకాశ్చర్యం వేసింది.

''ఇంతకీ ఆ సుందరితో వింతసేపు న్నావ్ ? ఏమిచ్చావ్ ?'' అని అడిగాను.

ఆ మాటలకు అతను నవ్వాడు.

''ఆటోలో కూర్చుని, ఊరంతా తిప్పమన్నా తిప్పుతాడు ఆటోడ్రైవరు ... మన జేబులో డబ్బులుండాలేగాని. అటువంటి వాళ్ళని మనలాంటి 'యుడిసీ'లు ఓ గంట కన్నా ఎక్కువసేపు ఆరాధించలేం! రెండు వందలు యిచ్చాను ... మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు ? ఓ ముద్దు 'డిస్కౌంటు'గా యిస్తూ అడిగింది...' అని చెప్పాడు.

''గంట సుఖానికి రెండువందలు ఖర్చు చేసే వాడుంటాడా ?'' కాకతాళీయంగా ఆ మాటలు నోటినుంచి వచ్చేసాయి.

''నువ్వవర్ఠి పిచ్చివాడివయ్యా! ... '' అంటూ ఏదో చెప్పబోయాడు...ఆ రామాయణాన్ని పొడిగించటం యిష్టంలేదు. ఎంత సేపయినా వినుగు, బోర్ కలిగించకుండా చెప్పుకుపోయే తత్వం అతనిది.

''నాకు అర్జంటుగా వెయ్యిరూపాయలు కావాలి'' అడిగాడు చక్రవర్తి. నాకాశ్చర్యం వేసింది. అతనికి జీతం ఎనిమిదివందలు దాకా వస్తుంది...అప్పుడప్పుడు తండ్రి రెండు, మూడు వందలు యిచ్చి వెడుతుంటాడు. పార్టీల ద్వారా అరవై, డెబ్బైదాకా రోజు సంపాదిస్తాడు...అయినా అప్పు ఎందుకో ?'' అర్థంకాలేదు.

''అతనేం చేసుకొంటే నాకెందుకు ?'' ఓ తెలిసిన స్నేహితుడి దగ్గర ' నోటు' రాయించి, అయిదురూపాయల వడ్డీ మీద యిప్పించాను.

ఆ తరువాత మరో నాలుగయిదుసార్లు యిప్పించటం జరిగింది.

* * *

ఒకరోజు టాంక్‌బండ్ బస్టాపుదగ్గర — సంధ్యారాణి బస్సుకోసం ఎదురు చూస్తోంది. చక్రవర్తి కూడా ఆమెకు సమీపంలోనే నిలబడ్డాడు. పావుగంట నుంచి ఆమెనే గమనిస్తున్నాడు. తన ఆలోచన సరియైనదే అనుకోగానే, దగ్గరకెళ్ళి సంభాషణ ప్రారంభించాడు.

''మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుందే!'' అని.

అయిదు నిముషాలు యిద్దరి మధ్య ఏవో

కబుర్లు దొర్లాయి. అతనిలోని కోరిక, ఉద్రేకం అంతకంతకూ ఎక్కువ కాసాగాయి.

"మీకేమీ అభ్యంతరం లేకపోతే అలా లిబర్టీ థియేటరుకు వెడదాం..." అన్నాడు.

"క్షమించండి... నేను మీరనుకొనేదాన్ని గాను... దయచేసి లోకంలో ఆడవాళ్ళందరూ మీ మగవాళ్ళ కోరికలు తీర్చేందుకు సిద్ధంగా వుంటారని అపోహ పడకండి!" సున్నితంగా మందలించిన ధోరణిలో అంది ఆమె.

చక్రవర్తి ఆ మాటలకు ఆశ్చర్యపోయాడు. తన అంచనా ఈ రోజు ఎందుకిలా తప్పయింది? కొన్నేళ్ళగా 'వేట'లో అనుభవం తనకుంది చూసినదాన్ని కదిలించటం, రెండు నిముషాల్లో అనుకూలంగా సిగ్నల్ రావటం, ఈలోపల ఓ ఆటో రావటం, మరో పది నిముషాల్లో దగ్గర్లో వున్న ఓ మంచి హోటలు గదిలో కెళ్ళటం, ఓ గంటసేపు వచ్చిన స్త్రీతో 'రాసలీల' సాగించటం, అలవాటుగా జరుగుతోంది. అటువంటిది తను ఓడిపోయాడు.

ఇంతలో సంధ్యారాణి ఎక్కవలసిన బస్సు వస్తే, ఆమె వెళ్ళిపోయింది. చక్రవర్తి ఆలోచనలో పడ్డాడు.

*   *   *

రెండు నెలల తరువాత ఓ రోజు—

సంధ్యారాణి చక్రవర్తి పనిచేసే ఆఫీసులోనే పనిచేస్తున్న స్నేహితురాలు శోభాదేవిని కలిసేందుకు వెళ్ళింది. తన తండ్రికి రావలసిన ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీ, ఇన్సూరెన్సుల విషయమై విచారించేందుకు ఆమె శోభాదేవితో కదిపింది.

నాలుగు నెలల క్రితం సంధ్య తండ్రి రిటైరయ్యాడు.

శోభ విచారిస్తే, ఆ కాగితాలు చక్రవర్తి దగ్గరే నిద్రిస్తున్నాయని... ఆమె తండ్రి కోసం ఎదురు చూస్తున్నాయని చెప్పింది.

సంధ్య తండ్రి చక్రవర్తిని కలిసి అయిదు వందలు సమర్పించుకొని, తనకింక శక్తిలేదని, బిల్లు ప్యాసు చెయ్యమని అర్థించేడు.

ఇరవై రోజుల తరువాత కాగితాలు నడిచేందుకు వీలు కలిగింది.

*   *   *

ఒకరోజు చక్రవర్తి, సంధ్యారాణి రేడియో స్టేషను దగ్గర బస్టాపులో యాదృచ్ఛికంగా కలిసారు. ఈసారి ఆమె, అతని కోరిక ననుసరించి, 'కాఫీ'కి 'హోటల్ అభిసారిక'కు వెళ్ళింది.

మాటల మధ్యలో చక్రవర్తి "మిస్. సంధ్యారాణి! నాదో చిన్న రిక్వెస్టు" అంటూ ప్రస్తావించాడు.

ఆమె అతనివైపు పరిశీలగా చూసింది.

"నేను మిమ్మల్ని వివాహం చేసుకోవాలనుకొంటున్నాను."

ఈసారి ఆమె ఆశ్చర్యపోయింది. తన వయస్సు పాతికకు చేరుకుంటున్నా, తనకటువంటి ఆలోచన కలగలేదు. తన అక్కకు ముందర పెళ్ళి కావాలి. ఆ తరువాతే తనకి! అనుకొందిప్పటివరకూ.

ఆమెను వివాహం చేసుకోవాలనుకోడంలో, చక్రవర్తి ఆలోచన వేరు, సంధ్యారాణి సంసారపక్షంగా వుండే అందగత్తె! పైగా పోస్టు గ్రాడ్యుయేట్... అందచందాలు, ఒంపుసొంపులుతో యున్నాళ్ళూ తనని కవ్వించింది. పైగా ఉద్యోగిని. అంతకన్నా ఏం కావాలి?

తన అంగీకారాన్ని కళ్ళతోనే తెలియబరచిందామె. చక్రవర్తి మనసెంతో తేలికయింది.

చక్రవర్తి తన ఉద్దేశాన్ని తండ్రికి తెలిపాడు, ఆయన కూడా ఆశ్చర్యపోయాడు. తను అయిదేళ నుంచి వివాహ ప్రయత్నాలు చేస్తున్నప్పటికి, కొడుకు ఏదో కారణాలు చెప్తూ దాటేస్తున్నాడు.

తన కొడుకెందుకిలా చేస్తున్నాడో, తండ్రికి అర్థం కాలేదు పెళ్ళిగాం ద్వారా ఓసారి యింటికి పిలిచి, అక్షింతలు వేసాడు.

సన్నివేశం పతాక స్థాయిని చేరింది.

"పెళ్ళంటూ చేసుకొంటే ఆమెనే చేసుకొంటాను... నాకు శాఖ, గోత్రంతో పనిలేదు..." అంటూ సంధ్యారాణికున్న ప్లస్ పాయింట్లు వివరించాడు చక్రవర్తి.

నెల తిరిగేసరికి చక్రవర్తి తండ్రి, సంధ్యారాణి తండ్రితో మాటలాడి, వారిద్దరికి వివాహం జరిపించేరు.

*   *   *

సంధ్యారాణి కాపురానికి వచ్చి ఎనిమిది నెలలయింది. ఆమె యిప్పుడు అయిదోనెల గర్భవతి. ఆమె తల్లిదండ్రులు అదేవూరిలో వుండటంవల్ల, అయిదో నెలలోనే సీమంతం జరిపించి, పుట్టింటికి తీసుకువెళ్ళారు వాళ్ళు.

ఇన్నాళ్ళూ పంజరంలోవున్న చక్రవర్తికి, యిప్పుడు స్వేచ్ఛ లభించింది. ఆఫీసులో ఆదాయం పెరిగింది. అప్పలస్వామిని ఢిల్లీ ట్రాన్స్‌ఫరు చేయటంతో, ఆయన వాటా కూడ యిప్పుడు తనకే మిగుల్తోంది.

తనకోసం యింట్లో ఎదురుచూసేవారు, అడిగేవారు లేకపోయేసరికి చక్రవర్తి,

అమ్మాయిలను సరాసరి తన యింటికే తెచ్చుకొని వారితో విదేశీపానీయాలు, సిగరెట్ల మధ్య ఖుషీ చేయసాగాడు.

అమ్మాయిల వ్యామోహంలో చక్రవర్తి పిచ్చిగా ప్రవర్తిస్తూ, భార్య నగలు మారువాడీ దుకాణంలో తాకట్టు పెట్టి, అప్పులు చేయసాగాడు ... అయితే యీ విషయాలన్నీ సంధ్యకు తెలియకపోలేదు ... రెండుమూడుసార్లు హెచ్చరించింది, వారించింది, అలవాటయిపోయింది.

ఆమె పట్ల నిర్లక్ష్యం, చులకన, హేళన బయలుదేరాయి.

చక్రవర్తికి యిప్పుడు అప్పులు లభించడంలేదు. అతని సీటు మారిపోయింది. ఆదాయంలేదు దీనికి కారణం తన భార్యే అని అతనికి తెలియదు.

ఖరీదైన అమ్మాయిల సుఖం, పానీయాలు, సిగరెట్లు కరువయ్యాక చక్రవర్తి చిల్లర సుఖాలకు అలవాటయిపోయి ఆరోగ్యం పాడుచేసుకొందుకు ఎంతోకాలం పట్టలేదు.

* * *

సంధ్యారాణికి కొడుకు పుట్టాడు. వాడికి మూడునెలలు వచ్చేవరకు చక్రవర్తికి కొడుకుని చూసేందుకు తీరుబడే దొరకలేదు.

తండ్రిపోరు పడలేక, ఓరోజు అత్తవారింటికి వెళ్ళి భార్యని, కొడుకును చూసినట్టుగా అటెండెన్సు వేయించుకు వచ్చాడు. అల్లుడని చూడగానే, మావగారికేదో అనుమానం కలిగింది ... ఏదో అనారోగ్యం అతన్ని పీడిస్తున్నట్లు ఆయన పసిగట్టారు.

సంధ్యారాణికి యిదివరకున్న అనుమానం, యిప్పుడు భర్తని చూడగానే మరింత ధృవపడింది.

బాబుకు ఆరోనెల వచ్చినా, చక్రవర్తి భార్యని పంపించమని చెప్పలేదు ... అతని తండ్రి కూడా కోడలును పంపించమని వియ్యాలవారితో అనలేదు. కాని బాధ్యతగల ఉద్యోగంచేస్తూ, తను 'చక్రవర్తి భార్య' అనిపించుకోవడం యిష్టంగా వుండదు సంధ్యక్కూడా!

అటువంటి భర్త దగ్గరకు వెళ్ళేందుకు, అభిమానవున్న ఏ భార్యా అంగికరించదేమో!

రోజులు...నెలలు...దొర్లిపోతున్నాయి.

సంధ్యారాణి ఆలోచనలకు తెరిపి వుండేది కాదు. అనుకోని పరిస్థితుల్లో తను చక్రవర్తిని కలియటం, వివాహం అవటం జరిగిపోయాయి... తను అనవసరంగా తొందరపడ్డానేమోనని ఆలస్యంగా అనుకొంటే ఏం ప్రయోజనం ? భర్త ఆరోగ్యాన్ని గురించి ఎన్నో సార్లు హెచ్చరించింది ... అతనే నిర్లక్ష్యంగా వుంటున్నట్లు అభిప్రాయపడింది.

తన ఖర్మను ఎవరుమాత్రం సరిదిద్దగలరు ? ఎలా వ్రాసివుందో అలాగే జరుగుతుందని, వేదాంతధోరణిలో ఆలోచిస్తోంది సంధ్యారాణి.

ఏ రెండుమూడు నెలలకో చక్రవర్తి భార్యని, కొడుకుని చూసేందుకు వెళ్ళేవాడు. అంతే !

* * *

భర్త మరణం సంధ్యారాణిని కొంత వరకు కుంగదీసింది. కాని అదంతా స్వయంకృతం ! తన అత్త మామలు కూడా, కొడుకుని ఎందుకు వారించేవారుకాదో ఆమెకు అర్థమయేది కాదు.

కాని అతను అడ్డాల్లో పెరిగే పసివాడు కాదుగదా ?

చక్రవర్తికి ఆఫీసునుంచి, సహకార బ్యాంకు నుంచి రావలసిన డబ్బు—గ్రాట్యుటీ, ప్రావిడెంటుఫండు. ఇన్సూరెన్సు వగైరా ... సిద్ధమయ్యాయి. ఆ విషయం ఆమెతో చెప్పేందుకు వెళ్ళాను నేను. సరిగ్గా అదే సమయానికి సంధ్యారాణి మరిది కూడా రావటం జరిగింది.

అతను లోపలికెళ్ళి వదినగారితో ఏదో చెప్పి వెళ్ళిపోయాడు.

పదిహేనురోజుల తరువాత—


చక్రవర్తి తండ్రి, తల్లి కోడలు యింటికి వెళ్ళారు...తను మరిదితో చెప్పిన మాటలను బట్టి, వారు వచ్చివుంటారని భావించింది ఆమె.

కాసేపు బాబుగురించి తన గురించి యోగక్షేమ సమాచారాలు తెలుసుకొన్నారు. మాటలమధ్యలో ఆయన వచ్చిన విషయం తెలిపారు.

ఆ మాటలకు సంధ్యారాణికి కోపం కలిగిన మాట నిజమే ! కాని తన కోపాన్ని ప్రదర్శించడం యిష్టంలేక ఆమె యీ విధంగా చెప్పింది—

"మీ అబ్బాయిని తన అలవాట్ల నుంచి తప్పించలేకపోయినా, ఆయన ఆరోగ్యం గురించి పట్టించుకోపోయినా ... తనకు రావలసిన డబ్బుకోసం వచ్చినందుకు నాకెంతో సంతోషంగా వుంది ... బహుశా నేను ఉద్యోగిని కాబట్టి మా జీవితాలకి నా జీవితం సరిపోతుందని మీరు అనుకొన్నారేమో! కన్న కొడుకు పాడైపోతుంటే, కన్నతండ్రిగా మీరు ఆయన్ని ఎప్పుడైనా మందలించారా, కనీసం వారించారా ? కట్నంలో మిగిలిన డబ్బుని ఆయన చేతిలో పెడితే, ఆయనేం చేసారో తెలుసా మీకు? తన పడక గదిని సిగరెట్టు పెట్టెలు, బీరు, విస్కీ సీసాలతో అలంకరించారు.

సంధ్యారాణి అత్తగార్ని పిలిచి, "నేను ఆయన్ని ఎక్కోసార్లు వారించాను. ఆయన వినలేదు సరికదా... యిలా చూడండి..."



వెన్నెలకాసిన చీకటి బతుకు!

అంటూ ఆమె తన 'బ్రా' తొలగించి కుడి వక్షంపై కాల్చిన సిగరెట్టు మచ్చని చూపించింది.

"ఇంతకన్నా రాక్షసత్వం ఇంకేమన్నా వుంటుందా?

ఆయనకుండే కోరికలు, ఆశలు, సరదాలు నాకు మాత్రం వుండవా? వాటిని తను నా ద్వారా తీర్చుకోకుండా బజారు స్త్రీలపై ఆధారపడడం ఏన్నైనా బాగుందా? మరి నేను వాటిని అలాగే అణుచుకోవలసిందేనా? నాకు మాత్రం దాంపత్య సుఖం అవసరం లేదా? నే నాశించే వసంతరాత్రులు, శోభనం రాత్రులు అన్నీ నిద్రాదేవికే జోలపాడాలా?"

సంధ్యారాణి ఆవేశంతో మాట్లాడుతోంది చక్రవర్తి తండ్రి విచారంతో ఏమీ మాట్లాడలేక పోయారు ఆయన భార్య కంట నీరు పెట్టుకొంది. అంతలో ఆమె ఓ పత్రిక ప్రకటన చూపింది, మావగారికి. ఆ ప్రకటనలో సారాంశం యిలా వుంది.

"ఆయన ఒక ఉపాధ్యాయుడు. ఆయనకు సంతానం నలుగురు. ఇద్దరబ్బాయిలు, యిద్దరమ్మాయిలు ఎన్నో ఆర్థిక యిబ్బందులతో బాధపడుతున్నాడు. ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలి.

పెద్ద కొడుకు హిందీ మేష్టరు రెండో కొడుకు బ్యాంకులో అటెండరు. వారి దురదృష్టం వల్ల రెండో కొడుక్కి కడుపులో "ట్యూమరు" బయలుదేరింది. అప్పులుచేసి వైద్యం చేయించాడు. కాకినాడలో ఓ నిపుణుడికి చూపిస్తే, కేన్సరు లక్షణాలుగా కనబడుతున్నట్టుగా చెప్పాడు. బొంబాయి అమెరికన్ హాస్పిటలుకు తీస్కెళ్ళమన్నాడు—

ఆ వ్యాధి పేరు వినగానే, ఆ కన్నతండ్రి భయపడి పోయాడు. వెంటనే బొంబాయి ప్రయాణమయ్యాడు అన్నిపరీక్షలు అయ్యాక ఆసుపత్రి వైద్యులు కేన్సరుగా నిర్ధారించి, ప్రారంభదశలో తొలగిస్తే ప్రాణందక్కేందుకు అవకాశాలున్నట్లు చెప్పారు. "—ఇట్లు దీక్షితులు... చిరునామా."

అందుకుగాను పన్నెండు వేలకు ఖర్చు చూపించారు.

ఆయన డిపాజిట్టుగా వెయ్యి రూపాయలు కట్టి, పైకం గురించి సహాయపడమని తెలుగు పాఠకులను కోరేడు.

ఆ ప్రకటన చూడగానే చక్రవర్తి తండ్రి కంటో నీళ్లు తిరిగాయి.

చక్రవర్తికి వచ్చిన సొమ్ములో నుంచి, పన్నెండు వేలకు డ్రాఫ్టు తీసుకొని ఆ కన్న తండ్రికి పంపించింది, వైద్యం నిమిత్తం సంధ్యారాణి

"నా కోరికలు తీర్చకపోయినా, కట్టుకొన్న భార్యను భార్యగా చూడకపోయినా. మీకొడుకు క్షేమం కోరి మీరేమీ చేయకపోయినా, కనీసం ఆయన ఆత్మ శాంతించాలని యీ విధంగా చేసాను. ఈ సొమ్ము ఎటూ ఆయన సంపాదించింది కాదు... అందుకే ధైర్యం చేసి ఓ ప్రాణం అయినా దక్కితే చాలనిపించి సహాయ పడ్డాను."

దుఃఖం దిగమింగుతూ అన్న మాటలకు, అత్త మామలు చలించి పోయారు. ఆమె ఔదార్యానికెంతో సంతోషించారు.

మిగిలిన ఆరువేలు సంధ్యారాణి మామగారి చేతిలో పెట్టింది. కాని ఆ సొమ్ము ఆయన మనవడి చేతిలో పెట్టి వెళ్లిపోయారు.

*　　*　　*

ఆరు నెలల తరువాత—

దీక్షితులు, ఆయన భార్య, కొడుకు రాఘవేంద్ర సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపేందుకు హైదరాబాదు వెళ్లారు.

వాళ్లు వెళ్లేసరికి సంధ్యారాణి వళ్లో కూర్చుని బాబు అన్నం తింటున్నాడు. వాళ్ల వైపు ప్రశ్నార్థంగా చూసింది తను.

పరిచయాలు అయ్యాయి...

"భగవంతుడి దయకు, మీ సహాయం తోడై నా కొడుకు ఆరోగ్యం కుదుటబడింది. ఇప్పుడు వాడు సంపూర్ణ ఆరోగ్యవంతుడయ్యాడు మీరు నాకన్నా చిన్నవారు, లేకపోతే కాళ్లకు నమస్కరించేవాడిని. మీలాంటి వారు లోకంలో వుండబట్టే, యింకా నీతి, ఔదార్యం జీవించగలుగుతున్నాయి" అన్నారు దీక్షితులుగారు.

మరికొన్ని మాటల తరువాత వారు చక్రవర్తి గురించి అడిగారు. విషయంతెలిసేక ఎంతో విచారించారు.

వారికి భోజనాలు ఏర్పాటు చేసేందుకు సంధ్యారాణి వంటింటివైపు నడిచింది.

*　　*　　*

దీక్షితులుగారిభార్యఅనసూయమ్మ,సంధ్యారాణి పరిస్థితికి ఎంతో బాధపడుతుండగా,

వెన్నెలకాసిన చీకటి బతుకు!

ఆవిడకో ఆలోచన వచ్చింది. భర్తని పిలిచి, యిలా చెప్పసాగింది—

"చూడండి ... ఆ అమ్మాయికి కలిగిన కష్టం.. మనవాడికి ప్రాణదానం చేసింది ... చిన్నవయస్సులోనే ఏ ముచ్చట, సరదా లేకుండానే పాపం భర్త పోయాడు ... తన ఋణం ఎలా తీర్చుకోగలం ... అందుకే ఓ పని చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం."

ఆ మాటలకు దీక్షితులుగారు కొంచెం కలవరపడా రు... భార్య ఏం చెప్పబోతున్నదో గ్రహించలేకపోయారు వెంటనే!

"ఆ అమ్మాయి చక్కగావుంది...వయస్సు కూడ ఏమంత అయిపోయిందని? బాబు చక్కగావున్నాడు... అభిమానం, ఆత్మీయత కనబడుతోంది...అందుకు ఆమెని నా పెద్ద కోడలుగా చేసుకోవాలని వుందండీ!" అన్నదావిడ.

దీక్షితులు ఆశ్చర్యపోయారు. నిజానికి ఆయన వుద్దేశం అదే అయినప్పటికి, భార్య ఏం చెప్పాలనుకుంటున్నదో ఎదురుచూసారు. అందుకే —

భయం!

శాంతికి అశాంతి భయం!
కాంతికి విక్రాంతి భయం!
నవ సమాజ సభ్యుల కిల
అవగుణ సభికులుర భయం!

నీతికి అవినీతి భయం!
నిస్వార్థికి స్వార్థ భయం!
సర్వ స్వామ్య స్వతంత్రతకు
నిరంకుశుల నిరతి భయం!

సంసారపు వొడుదుడుకుల
సంఘపు అపవాద భయం!
నూతన గిలిగింతలకు
యాతన సంతాన భయం!

కలిమికి లేమన్న భయం!
కామికి నిష్కామి భయం!
రాజకీయ పరితాపం
అరాజకుల పరిహాసం!

— "శ్రీవత్సస"

"నీ కేమయినా మతిపోయిందా? విధవరాలిని కోడలుగా చేస్తానంటావేంటి? మన ఆచారాలు, సాంప్రదాయాలు, వంశం, గోత్రం...ఏమయిపోతాయి? చూసినవాళ్లం దరూ ఏమంటారు? నా కిష్టంలేదు ... ఆమె ఆర్థిక సహాయం చేసిందని యిలా అంటే నేనొప్పుకోను...అంతగా కావాలంటే రేపు రిటైరయ్యాక గ్రాట్యుటీ డబ్బు రాగానే తిరిగిచ్చేద్దాం..."

ఇంకా ఏదో అనబోయేలోపలే, అనసూయమ్మ అందుకొంది — "ఏవిటండీ మీ చాదస్తం? ఎవరో ఏదో అంటారని, కాదంటారా? వాళ్లేమైనా మీ కొడుకు వైద్యంకోసం సహాయపడ్డారా? అయినా భార్యపోతే, మగవాడు పెళ్లాడటంలేదా? ఆడదానికేం ఖర్మ పట్టింది ... అయినా రోజులు మారుతున్నాయి... మన పద్ధతులు, ఆచారాలుకూడా కాలాన్నిబట్టి మార్చుకోవాలి. నేను మాత్రం తనని నా కోడలుగా చేసుకొనేందుకు వెనుకాడను."

దీక్షితులుగారు 'రివర్సు గేరు'లో వస్తున్నారు. ఆయనే తన ఆలోచన, అభిప్రాయం చెప్తే భార్య ఒప్పుకోకపోవచ్చు. ఆడవాళ్ల అభిరుచులు ఎలా వుంటాయో? వాళ్ళు సర్దుకోగలిగితే, మగవాళ్ళకే మీ యిబ్బంది వుండదు.

అయినా భర్తపోతే, స్త్రీ పునర్వివాహం చేసుకోకూడదన్న రూలు ఎవరు పెట్టారు? పరిస్థితులు, రోజులు, అభిరుచులనిబట్టి మార్పు అందరిలోనూ రావాలి ... మంచిని అందరూ ఆదరించవలసిందే!

భోజనాలయ్యాయి. అనసూయమ్మ సంధ్యారాణితో తన అభిప్రాయం చెప్పింది.

రెండు నిముషాలు "తను మాయా లోకంలో లేనుకదా?" అనుకొంది. కాని ఆ ఆనందాన్ని బయటకు ఎలా చెప్పగలదు?

అనసూయమ్మ, సంధ్యారాణి నుదుట చెరిగిన కుంకుమను తిలకంతో దిద్దింది ... మాసిన జీవితానికి కొత్త జీవితం అందించింది. ఆ చీకటి జీవితంలో వెన్నెల కురిసేందుకు కొత్త చందుడు ప్రవేశించబోతున్నాడు.

దీక్షితులుగారు, భార్య, ఆయన కొడుకు ఆమెనుంచి సెలవు తీసుకొన్నారు.

ముద్దు పెట్టిన తడిబుగ్గలను బాబు తల్లికి చూపిస్తున్నాడు

అవీ... ఇవీ... అన్నీ...

స్వేచ్ఛాగానం

వచన గేయ సంపుటి. రచన : శ్రీ కాణిపాకం లింగన్న. 76 పేజీలు. వెల 10 రూపాయలు. ప్రతులకు రచయిత పేర 15.7.173, జాన్ గార్డెన్స్, చిత్తూరు—2 లేదా విశ్వప్రభ పబ్లిషింగ్ హవుస్, నేంద్రగుంట, చిత్తూరు జిల్లాకి వ్రాయాలి.

గోరుముద్దలు

బాల గేయాలు : సంకలనకర్త డాక్టర్ కుమారి ఎం. కె. దేవకి 24 పేజీలు వెల 3రూపాయలు. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ 34,4 ఆర్. టి.బర్కత్‌పురా, హైదరాబాద్ — 500027.

మల్లెల మందారాలు

బాల గేయాలు. ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ ప్రచురణ. సంకలనకర్త శ్రీ బి.వి. నరసింహారావు. పరిశీలకులు శ్రీజి.వి. సుబ్రహ్మణ్యం. 64 పేజీలు గల ఈ పుస్తకం వెల 5 రూపాయలు .ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ, 34,4 ఆర్‌టి. బర్కత్‌పురా క్వార్టర్స్,హైదరాబాదు—500027.

ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు

1980 అక్టోబరు నుంచి 1981సెప్టెంబరు వరకు జరిగిన సారస్వత వేదిక ఉపన్యాసాల సంకలనం. శ్రీ కె. కె. రంగనాధాచార్యులు సంపాదకత్వంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు వారు ప్రచురించిన 244 పేజీలు గల ఈ పుస్తకం వెల పది రూపాయలు. ప్రతులకు : ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, హైదరాబాదు.

తందాన తాన

బుర్రకథలు. సంకలనకర్త శ్రీ పాలడుగు నాగయ్య. 58 పేజీలు .వెల3రూపాయలు. ప్రతులకు: ఆంధ్ర ప్రదేశ్ బాలల ఎకాడమీ, బర్కత్‌పురా, హైదరాబాదు— 500027.

మి రా సి

నవలిక. రచన శ్రీ శివకవి. 28 పేజీలు. వెల రెండు రూపాయలు. ప్రతులకు : శ్రీ శివకవి వీర నాగయ్య, కేరాఫ్ శ్రీ పర్వతనేని లక్ష్మీనారాయణ, పార్ట్‌నర్, పరమేశ్వర పిక్చర్స్, గాంధినగరం, విజయవాడ— 520003.

శ్రీమద్భాగవత రహస్యము

ప్రధమ భాగం : భాగవతోద్దేశ్య మాహాత్మ్యములు. పూజ్యపాద శ్రీ రామచంద్రకేశవడోంగరేజీ మహరాజ్ వారి గుజరాతీ మూలం నుంచి చేయబడిన హిందీ అనువాదానికి ఆంధ్రానువాదం. అనువాదకుడు శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి. 48 పేజీలు. వెల 5 రూపాయలు. ప్రతులకు అనువాదకుని పేర 29.6.13 డి, జయశ్రీ టాకీస్ రోడ్డు, రాజమండ్రి—4.

వర్ధమాన

ఆధునిక సాహిత్య వేదిక వర్తమాన రచయితల సంఘం, భీమునిపట్నంవారు శ్రీ పి. వి. డి. ఎస్. ప్రకాష్, శ్రీ పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మల సంపాదకత్వంలో వెలువరించిన లిఖిపత్రిక ప్రారంభ సంచిక, 12 పేజీలు, వెల : రూపాయి. ప్రతులకు, వివరాలకు కార్యదర్శి, వర్ధమాన రచయితల సంఘం, నెహ్రూ స్కూలు వద్ద, భీమునిపట్నం—531163 కి వ్రాయాలి.

గోదావరిలోయ

కవితలు, పాటలు, రచన "నమ్మి". 72 పేజీలు. వెల రు. 3.50. ప్రతులకు నవయుగ బుక్‌హవుస్, సుల్తాన్‌బజారు, హైదరాబాదు, లేదా పీస్ బుక్ సెంటర్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్, లేదా సి. 85, వనస్థలిపురం, హైదరాబాదు.

తారంగం-తారంగం

బాల గేయాలు. సంకలనకర్త : డా. కుమారి ఎం. కె. దేవకి. 24 పేజీలు వెల మూడు రూపాయలు. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ,బర్కత్‌పురా,హైదరాబాదు — 500)27.

వేణుగోపాల శతకము

రచన : శ్రీ మోరా వామనాచార్యులు. 26 పేజీలు. వెల 1 రూపాయి. ప్రతులకు రచయిత పేర, తెలుగు పండితుడు, రాజన్నగూడెం, మిర్యాలగూడెం తాలూకా, నల్గొండ జిల్లాకి వ్రాయాలి.

యాదవ చంద్రిక

యాదవుల చరిత్ర,రచన శ్రీ మత్స్యాల దేవీప్రసాద్ యాదవ్. 84 పేజీలు, వెల:మూడు రూపాయలు. ప్రతులకు తెలుగు భూమి, గాంధిభవన్, హైదరాబాదు—1.

జీవనకాంతి

రచన : దివ్యగురు శ్రీ విశ్వశాంతి జ్యోతి. 108 పేజీలు. వెల 8 రూపాయలు. ప్రతులకు : శ్రీ విశ్వశాంతిజ్యోతి ప్రచార సమితి, జ్యోతిస్థాన్—శాంతిగిరి, దివ్యద్వార్, పెద్దాపురం 533 437.

తెలుగు బాల

నీతి పద్యాలు : రచన: శ్రీ మోరా వామనాచార్యులు, 24 పేజీలు. వెల 0—75 పైసలు. ప్రతులకు శ్రీ వామన పబ్లికేషన్స్, రాజన్నగూడెం, మిర్యాలగూడెం తాలూకా, నల్గొండ జిల్లా. *

వంటలు



"ములగాకు కూర"

కావలసినవి : ములగాకు — నాలుగు కప్పులు, పెసరపప్పు – ఒక కప్పు, కారం – రెండు చెంచాలు, జీలక్ర్ర – ఒక చెంచాడు, ఉప్పు – తగినంత, ఆవాలు – ఒక చెంచాడు, మినప్పప్పు — రెండు చెంచాలు, కొబ్బరి – అరచెక్క, వెల్లుల్లి — ఆరు రెక్కలు, పసుపు — చిటికెడు, ఎండుమిర్చి–మూడు

తయారు జేయుట : మొదట ములగాకు సన్నగా తరిగి, బాగా కడిగి, ఉడకబెట్టి వార్చాలి. ఉడికిన ములగాకు పొడిపొడిగా వస్తుంది. అప్పుడు పెసరపప్పు వేయించి ఒకసారి, ఆ తర్వాత ఉడకబెట్టాలి. పెసరపప్పు ఉడుకుతున్నప్పుడే అందులో పసుపు, ఉడికించిన ములగాకు, ఉప్పూ, కారం, వెల్లుల్లిముద్ద వెయ్యాలి. ఉడికాక బాగా కలిపి దింపేయాలి. ఆ తర్వాత బాణలిలో ఎండుమిర్చి, ఆవాలు, మినప్పప్పు, జీలక్ర్ర, పోపు వేయించి, పోపు వేగాక అందులో ఈ ములగాకు కూరని వేసి బాగా కలిపి, పొడి పొడిగా పొరోళిలా ఉడికేక (వేగేక) అప్పుడు కొబ్బరికోరు వేసి తిరగమోత కలిపి దింపేయాలి. ఈ కూర తిన్నకొద్దీ యింకా తినాలనిపిస్తూంటుంది! ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది కూడా!! చేయుటం చాలా సులభం !!

— జి. రామలక్ష్మి

కేరెట్ పాయసము

కావలసిన వస్తువులు : కేరెట్ దుంపలు – పావు కె.జి., పాలు — పావు లీటరు, జీడిపప్పులు — 15, యాలకులు — 10, చక్కెర — 150 గ్రా., కిస్‌మిస్ — 15.

తయారు చేయు విధానము : కేరెట్ శుభ్రంగా కడిగి తుడిచి చెక్కు తీసుకోవాలి. తరువాత చిన్న ముక్కలుగా తరిగి బాగా ఉడికించుకోవాలి. పాలు శుభ్రంగా మీగడ కట్టేవరకు కాచుకోవాలి. కేరెట్ ముక్కలను జీడిపప్పును కలిపి బాగా మెత్తగా రుబ్బి వుంచుకోవాలి. ఈ రుబ్బి వుంచిన ముద్దను కాగిన పాలలో వేసి కలపాలి. తరువాత చక్కెర వేసి కొంచెముగా వేడి చేయాలి. యాలకులను పొట్టుతీసి పొడి కొట్టుకొని దించే ముందుగా వేయాలి, కిస్‌మిస్‌తో పాటుగా.

జీడిపప్పులను ముక్కలుగా వుండాలి అనుకొనేవారు టీ స్పూను నేతితో వేయించి వేసుకొన్న చాలా రుచిగా వుంటుంది. శ్రమ తక్కువకి తోడు కేరెట్ దుంపలలో వుండే విటమినులతో పిల్లలకి, పెద్దలకి శక్తిని కలిగిస్తుంది.


— పూర్ణా కశ్యప

సేమ్యా కిచిడీ

కావలసిన సరుకులు : సేమ్యాలు — 2 గ్లాసులు, నూనె — 50 గ్రా., శనగపప్పు — 10 గ్రా., మిరపకాయలు — 5, ఆవాలు — 2 స్పూన్లు. జీలక్ర్ర — 2 స్పూన్లు, పచ్చిమిర్చి — 5, కరివేపాకు, పెద్దనిమ్మకాయ— ఒకటి, ఉప్పు — తగినంత.

చేసే విధానం : ముందు కొంచెం నేతిలో సేమ్యాలు దోరగా వేయించి ఉంచుకోవాలి. తదుపరి ఒక దళసరి గిన్నె స్టౌమీద పెట్టి నూనెవేసి కాగనివ్వాలి. నూనె కాగాక మిరపకాయ ముక్కలు, శనగపప్పువేసి కదపాలి. శనగపప్పు వేగాక ఆవాలు, జీలక్ర్ర, పచ్చిమిర్చి (ముక్కలు), కరివేపాకు వేయాలి. ఆవాలు చిటపట మనగానే నాలుగు గ్లాసులు నీళ్లుపోసి... తగినంత ఉప్పువేసి మూత పెట్టాలి. నీళ్లు మరుగుతున్నపుడు వేయించి ఉంచుకున్న సేమ్యాలువేసి బాగా కదపాలి. అడుగంటకుండా కదిపి, మూతపెట్టి కొంచెం స్టౌమంట తగ్గించాలి. ఐదు నిముషాలు ఉంచి క్రిందకు దించాలి. సేమ్యా బాగా ఉడికాక... దానిలో నిమ్మరసం పిండుకొని తింటే బాగుంటుంది. ఈ కిచిడీ ఎవరయినా స్నేహితులు అతిథులు వచ్చినప్పుడు చేసి పెడితే వెరైటీగా ఉంటుంది.

— అంగర స్వర్ణలత ★





ఉపోద్ఘాతం :

ఊరుకో ఇంజినీరింగ్‌కాలేజీ ఉద్భవిస్తోంది. కొన్ని ఊళ్లలో ఒకటి పెడ్తే సంతృప్తి పడి ఊరుకోక రెండు మూడు పెట్టించుకొంటున్నారు. ఆ మధ్య తీసిన లెక్కల ప్రకారం ఏడాదికి 16,500 మంది బి. య్యులు, 2700 మంది ఎమ్. ఇలు, 150 మంది డాక్టరేట్లు మనదేశంలో తయారవుతున్నారు. 140 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి బయటపడుతున్నారు. గత రెండు సంవత్సరాలలో తెలుగు నాట కొత్త కాలేజీలు పది వెలిసాయి. కర్‌నాట మరికొన్ని వెలిసాయి. దేశంలో ఉన్న "ఇంజినీరింగ్ మేష్టర్లు" కొందరు కొత్త కాలేజీల్లో సర్దుకొన్నారు కొత్త కాలేజీల్లో ఖాళీలు నిండలేదు గాని పాత కాలేజీల్లో ఖాళీలేర్పడ్డాయి. కాలేజీలు పుట్టుకు వచ్చినంత వేగంగా దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగలేదు. ప్రయోగశాలలకి కావలసిన పరికరాలు పనిముట్లు తయారుచేసే కంపెనీలు కొద్దే ఉండి "లెక్" చూపిస్తున్నాయి. ఒకటి క్షుద్ర సంతానంలాగా బిల బిలా పుట్టుకు వస్తుంటే రెండవ వర్గం వినుత సంతానంలాగా తాపీగా వాటి పైముని తీసుకొంటున్నాయి.

ఈ విషయం నా దృష్టికి తెచ్చిన ఆంధ్రాయూనివర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్లకి జమిలి గాను, సహోధ్యాయుడు వారణాసి సీతారామ్‌కి ప్రత్యేకంగాను నా కృతజ్ఞత. శతకోటి దరిద్రాలకి అనంతకోటి ఉపాయాలుంటాయిట. ఈ సంచార పరిశోధనాలయం సీతారామ్ సూచించిన అటువంటి ఉపాయం !

కథ :

సిద్ధయ్య వచ్చి ఆరుబయట అల్లుడికెదురుగా పడక్కుర్చీలో కూర్చుని చుట్ట తీసి వాసన చూసి ముట్టించాడు.

"ఏంట్రా అల్లుడూ మనూరేమన్నా మారిందా ?" అని అడిగాడు.

"నా పెళ్లికెల్లా ఉందో ఇంకా అల్లాగే ఉంది. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు" అన్నాడు సదరు అల్లుడు గోపన్న.

గోపన్న అసలు పేరు గోపాల్రావ్. ఆఫీసులో అందరు డాక్టర్ గోపాల్ అంటారు. భార్యమణి మాత్రం, అందర్లోను "గోపీ డియర్," "డార్లింగ్ గోపీ"అనీ, ఏకాంతంలో "నా పిచ్చి గోపీ" అని పిలుస్తుంది. ఆ పిల్ల అతగాడితో అమెరికా వెళ్లి వచ్చినప్పటి నుంచి రంగూ వాసనా రుచి లేని "ఏమండి" అన్న పిలుపు పిలవటం మానేసింది. ఇండియాలో అక్కడక్కడ పూర్తి అమెరికా నాగరకతతో విలసిల్లే భూ భాగాలున్నాయి. అటువంటి ఓ ఉత్తర భూ భాగంలో గోపాల్రావ్ సైంటిస్టుసిగా ఉన్నాడు.

మణి పుట్టి పెరిగిన ఊర్లో మాత్రం, ఎంత మేనరికమైనా మరీ మొగుడంటే ఇంత అలుసు పనికిరాదని మణిని మందలించే జనాలు బతికుండటంచేత, భర్తని కాస్త మన్నించి మాట్లాడూ ఉంటుంది.

"ఆయనకి మునూరు నచ్చదు నాన్నా ! ఏ అల్లుడికి అత్తారి ఊరు నచ్చుతుంది కనక" అంది మణి, అరుగు మీద కూర్చుని మల్లెపూల దండ గుచ్చుకొంటూ.

"అల్లుడికీ పూర్నచ్చ లేదంటే తప్పేటుంది ? మనూళ్లో నచ్చడానికేటుంది ? ఓ

మెడికల్ కాలేజీనా! ఓ ఇంజనీరింగ్ కాలేజీనా! ఇయ్యి ఏయీ లేకుండా మంచి ఓటల్స్, సినిమా ఆళ్ళు ఎట్టా వస్తాయి? అవి లేనూరు నచ్చమంటే ఎట్టా నచ్చుద్దే!" అన్నాడు సిద్దయ్య. ఆ మాటల్లో నిస్పృహ కంటే ఆ విషయంలో ఏదో చెయ్యాలన్న తపన ఉంది.

"ఊరెల్లా ఉందని నువ్వంటే ఎదుగూ బొదుగూ లేదన్నాను కానీ ఇక్కడ హోటళ్ళూ సినిమా హాళ్ళూ లేవన్నానా? అయినా మా ఊళ్ళో లేవని వాటికోసం ఇంతదూరం మేము రాలేదు కదా! నీ కోసం వచ్చాం" అన్నాడు నొచ్చుకొంటూ గోపన్న.

"నువ్వాటి కోసం రాలేదు లేవోయ్. కాని వచ్చాక అయ్యుండుంటే కాస్త కాలచ్చేపంగా ఉండేదన్నాను. అయ్యి ఆటంతటవి ఎక్కడ పడితే అక్కడ మొలుచుకొస్తాయేటి? ఆటికి సరైన కండిసన్నుండాలి. ఆటికోసం తపించే జనం ఉండాలి. అప్పుడయ్యే ఏర్పడ్తాయి" అన్నాడు సిద్దయ్య.

"బావుంది మావయ్యా! నువ్వు మరీను. వీటికోసం ఊరూర ఇంజినీరింగ్ కాలేజీలు మెడికల్ కాలేజీలు స్థాపించాలంటావు? ఆంధ్రా గవర్నమెంటు దివాళా తీస్తుంది అల్లాచేస్తే."

"లేకపోతే మానేసినట్టు, మద్దెలో ఛస్ ఆళ్లనెవళ్లెట్టమన్నారోయ్. జనమే స్థాపించుకొంటారడ్డు తగలకుండా ఉంటే. బోడెమ్మ చేసే సాయం ఏటంటే ఎదుర్రాకుండటమే అని శాస్త్రం."

"జనం పెట్టేవంటే డొనేషన్ కాలేజీ లన్నమాట. విద్యనమ్మే కాలేజీలంటే నాకు సదభిప్రాయం లేదు."

"ఈ రోజుల్లో యిద్య నమ్మని కాలేజీ యాడుంది? ఎంత కమ్మతోందన్నదాంటోనే తేడాలు. డొనేసన్ డొనేసన్ అంటూ ఆట్నే తీసి పారెయ్యకు! నేసన్ అన్నమాట డొ–నేసన్ అన్న మాటలో దాక్కునుంది. దాన్ని డొ–నేసన్ అన్నాదుట. డు–నేసన్ అనాలట. డి ఓ...డు ... అంటే చెయ్యి అని అర్దం. డు – నేసన్ అంటే దేశాన్ని చెయ్యి అని అర్థం. దేశాన్నేటి చెయ్యాలి? బాగుచెయ్యాలి. దేశాన్ని బాగు చెయ్యడం కోసమెట్టిందే డొనేసన్! ఏటా డంగైపోయావా! ఇదంతా మన స్వంతం కాదు. ఆ మద్దె డొనేసన్ల మీద దుమారం లేస్తే ఓ బాగా సదువు కున్నాయన ఆటిని సమర్ధిస్తూ ఈ ముక్కల్జెప్పాడు. ఆయన ఎటువంటి ఎదవపనినైనా కూడా తన తెలివి తేటల్తో సమర్థించ గలడట" అన్నాడు సిద్దయ్య పకపకా నవ్వుతూ.

"ఈ ఊళ్లో డొనేషన్ కాలేజీ పెట్టడాని కెవరైనా ముందుకొస్తున్నారా?" అని అడిగాడు గోపాలావు.

"మన కులపోళ్ల కింకా ఓ కాలేజీ అంటూ ఏర్పడలేదు కదా! అందుకని మనోళ్లే ఎడ్డారి అనుకొంటున్నారు"

"డొనేషన్ కాలేజీలు అవటమే కాకుండా కులాని కొకటా! కులాల మీద ఆధారపడి కాలేజీలు పెట్టడం అసహ్యం కదూ!" అన్నాడు గోపాలావు. నలుపు తెలుపు అన్న కులాలున్నందుకు అమెరికాలో ఎంత గొడవ జరుగుతున్నది! రంగును బట్టి కులాలుగా ఏర్పడటాన్ని భారతదేశం ఎన్ని చోట్ల ఎంత తీవ్రంగా నిరసిస్తోంది! అటువంటిది భారతదేశంలోనా ఈ అపదిష్ట పన్జరగటం!

"ఏటా ఆ ఎర్రి కుట్రి మాటలు. పెతీదానికి కులాలకి సంబందం ఉంది. పెబుత్వాలు కులాల బలంమీద నిలబడ్తాయి. కులాల సపోర్టు లేక కూలిపోతాయి. పదవుల పంపిణి జరిగేది కులాల వారీగానే కదా! ఆఖరికి రాజ్యాంగంలో కూడా స్పెసల్గా కులాల గురించి ఓ ముక్క చెప్పారు. ఆ కులాల్నే ఎస్సీలన్నారుట. అద్జూసి మా మాఁటేటి అంటూ బేరాలెట్టిన కులాల్ని బిసిలన్నారుట. ఈ ముక్క తెలివైన ప్రొపెసరే చెప్పాడు. అందేత మనదేశం చల్లగా ఉండాలంటే కులాల ఊస్తప్పదురా గోపన్నా!"

"బావుంది"

"ఒప్పుకొన్నావు కదా! రేపు మన సుబ్బయ్య కార్లో బయల్దేరి దగ్గర్లో ఉన్న తాటిపాకారి ఇంజినీరింగ్ కాలేజీ ఎట్టా ఉందో దాని యవారం ఏటో చూసొద్దాం. దానివల్ల మనకొక్కంచెం అయిడియా ఉంటది. నువ్వు చదువుకున్నోడివి కదా మాతోరా మాట సాయంగుంటది."

"సరే కానీ"

"నాన్నా! నేనూ వస్తాన్నాన్నా! కార్లో చోటుంటుందా?" అని ముద్దుగా అడిగింది సిద్దయ్యని కూతురు మణి.

"రా తల్లీ! నీకు లేకపోతే ఎవరికి ఉండదు" అన్నాడు సిద్దయ్య.

అతనికి కూతురు కోసం ఎంత త్యాగమన్నా చేస్తాడు! ఎంత అఘాయిత్యప్పనైనా నిశ్చింతగా చేస్తాడు.

మర్నాడు సుబ్బయ్య ఎంబాసిడర్ కార్తీసుకొనివచ్చి వీధిలో నిలబెట్టాడు. డ్రైవర్ పక్కన గోపాలావ్, అతన్ని ఆనుకొని మణి కూర్చున్నారు. వెనకసీట్లో ఘనకాయులైన సిద్దయ్య, సుబ్బయ్య సర్దుకూర్చున్నారు కారు ఇంజినీరింగ్ కాలేజీ దిశలో కదిలింది.

"మన మంత్రి గారికింకా రెండేళ్లే గడువుంది, ఆయనన్నట్టు ఇరవైమైళ్లకో ఇంజినీరింగ్ కాలేజీ స్థాపించడానికి ఆ తరువాత ఎన్నికలు, కీడెంచిమేలెంచమన్నారు" అన్నాడు సుబ్బయ్య.

"మరే ఈ కాలేజీకి మన వూరికి ఇరవై మైళ్ళ దూరం, మనూళ్లో కాలేజీ పెడ్తే ఎర్రాయన సంతోసిస్తాడు" అన్నాడు సిద్దయ్య.

కారు సరిగ్గా ముప్పైరెండు కిలోమీటర్లు పోగానే, స్పీడా మీటరు రీడింగ్సు చూస్తూ కూర్చున్న గోపాలావు,

"ఏదీ ఇంజినీరింగ్ కాలేజీ కనపడదేం?" అన్నాడు ప్రశాంతంగా.

"మరే ఏది?" అన్నాడు సుబ్బయ్య.

"కారాపి అడుగుదారి" అన్నాడు సిద్దయ్య.

కారాగింది. దూరంగా కల్లు పాకల లాంటివి కనిపిస్తున్నాయి. ఊరుందని సూచిస్తూ జనం కూడా కనిపిస్తున్నారు. అటుకేసే సైకిల్ మీద, వీళ్ల కారుని దాటుకొని పోబోతున్న కుర్రాడ్ని గోపాలావు చూసి పిలిచి,

"ఎక్స్క్యూజ్మి. ఇక్కడో ఇంజినీరింగ్ కాలేజీ ఉండాలిట?" అని అడిగాడు.

"తాటిపాక వారి ఇంజినీరింగ్ కాలేజీ యేగా?" అని అడిగాడు ఆ అబ్బాయి.

"కావచ్చు"

"అక్కడ తాటిపాకలు కనిపించడంలేదూ! అదే కాలేజీ"

"అయ్యా కాలేజీ బిల్డింగులు?"

"అయ్యా! అయ్యే మా బిల్డింగులు. చూడండి ఇప్పుడు తొమ్మిదింపావు అయింది. క్లాసు తొమ్మిదిన్నరకైపోతుంది ఆ లోపల

నేను జేరుకోకపోతే ఏబెండెన్సు పోతుంది, అందుకని తొమ్మిదిన్నర లోపల అక్కడకి చేరుకోవాలి. లేకపోతే మా ప్రిన్సిపాలు తాట వలుస్తాడు...సెలవిప్పించండి'' అని సైకిల్ పెడల్ ఝాడించాడు.

'ఇంజినీరింగ్ కాలేజీ అంటే ఇంద్ర లోకం అంత వైభవంగా ఉంటుందను

సంచార పరిశోధనాలయం

కొన్నాను'' అన్నాడు సుబ్బయ్య.

''ఏమో ఉందేటో! దగ్గిరగా ఎళ్లి చూద్దాం! డ్రైవర్ అటుకేసి పోనీ'' అన్నాడు సిద్దయ్య.

మరో కిలోమీటర్ పోయేసరికి తాటిపాక వారి ఇంజినీరింగ్ కాలేజి అని ఓ తాటిమట్ట మీద వ్రాసి ఉంది. ఈ తాటి మట్టని మరో రెండో తాటిమట్టలు మోస్తున్నాయి. మూటిని కలిపి స్వాగత ద్వారంలా ఏర్పరచారు.

అందరు కారు దిగి ప్రిన్సిపాల్ పాకకేసి నడిచారు. ఆయన వీళ్లని సాదరంగా ఆహ్వానించారు. విసురుకోడానికి తాటాకు విసినకర్రలిచ్చాడు.తాగడానికి మంచినీళ్లిస్తూ,

''చుట్టూ ఉన్నవి తాటిచెట్లు... తాగడానికి పాలిచ్చినా మరోలా భావిస్తారు పుచ్చుకొనేవాళ్లు, చూసే విద్యార్థులు అందరు. అందుకని నీళ్లే ఇస్తున్నాను'' అన్నాడు వినయంగా.

కొద్దినిముషాల తరువాత వచ్చిన వారి పైన మేరిగి పదండి కాలేజీ చూపిస్తాను.

''ఇది నూరు మంది పట్టే లెక్చర్ హాలు' ''ఇది డ్రాయింగ్ హాలు'' అంటూ ఒకొక్క పాకనే పరిచయం చేసాడు.

ఇంతలో దుమ్ము లేపుకొంటూ ఓ లారీ వచ్చింది. క్లాసుల్లో ఉన్న విద్యార్థుల్ని విడిచిపెట్టారో, వాళ్లే స్వతంత్రం ప్రకటించి బయట పడ్డారో కాని అంతా బిల బిల మంటూ బయట వచ్చారు. లారీ ముందు మూడు క్యూల్లో నిలబడ్డారు. సిద్ధయ్యా వాళ్లదగ్గర ''క్షమించండి మళ్లీ వస్తా'' అంటూ ప్రిన్సిపాల్ సెలవు తీసుకొని లారీ ఫ్రంట్ సీట్లో కూర్చుని వచ్చిన శాస్త్రితో మాట్లాడేందుకు వెళ్లిపోయాడు.

బయట నిలబడ్డ సిద్దయ్య బృందం బయట జరుగుతున్న కోలాహలానికి శ్రోతలు, కదలికలకి ప్రేక్షకులు అయ్యారు. లారీ మీద ఏవో చిన్న చిన్న బల్లలు, బల్లల మీద ఏవో వస్తువులు ఉన్నాయి. లారీ మీద మొబైల్ అని వ్రాసి ఉన్న అక్షరాలు కన్పిస్తున్నాయి. మిగిలిన అక్షరాలేవో తెలియకుండా వాటిమీద ఆర్టీసిబస్సులు స్ట్రైకని, ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులేదో ఊళ్లో నిరసన వ్రతం చేస్తున్నారని, మరో ఊరు హాస్పిటల్ డి. ఎమ్. ఓ గారు నరరూప రాక్షసుడుగారనో స్లొగన్స్ వ్రాసున్నాయి. తెలుగులో ''లయం'' అన్న అక్షరాలు కనిపించీ కనిపించకుండా ఉన్నాయి.

క్యూల్లో విద్యార్థులు ''అష్టోత్తరం ఒకటి'' ''లోమాల సేవ ఒకటి'' ''కల్యాణం ఒకటి''అని చెప్పి వివరిక్కావలసిన టిక్కెట్లు వాళ్లు కొనుక్కుంటున్నారు.

''ఓహో ఇది సంచార దేవాలయం కాబోలు. చుట్టుపట్ల ఏ గుడి లేకపోతే మేనేజ్ మెంటు భక్తితో చేసిన ఏర్పాటు అయి ఉంటుంది'' అని ఊహించాడు గోపాలావు.

ఇంతలో ఒక జీప్ బుర్రమని శబ్దం చేసుకొంటూ వచ్చి ఆగింది. అందులోంచి దిగిన ఆసామిని చూస్తూ ''ఏటి రామకిట్ట రాజుగారిట్టా వచ్చారు !'' అని సిద్దయ్య పలకరించారు.

''సిద్దయ్యగారా ! అయ్ బావున్నారా ? కాలేజీ పెడుతున్నారంటగద, మంచి పన్జేస్తున్నారు'' అని రామకృష్ణరాజు కుశల మడిగాడు.

''ఆ ఏదో విద్దుస్నాం. ఈయన!

సుబ్బయ్యా. మా అమ్మాయి, అల్లుడూ, మీ కాలేజీ ఎట్లా నడుస్తుంది ?'' అని సిద్దయ్య అడిగాడు.

"బాగానే నడుస్తోంది.మాకు ఈ లారీతో పనిబడి ఇల్లావచ్చాం. ఓయ్ డ్రైవర్! మీ ప్రొప్రైటర్ గారేరి ?'' అని అడిగి ఆయన ప్రిన్సిపాల్ ఆఫీసులో ప్రిన్సిపాల్‌తో ఉన్నాడని తెలుసుకొని "పదండి లోపలికెళ్ళాం.పరిచయం చేస్తాను మీకు అవుసరం రావచ్చు కాలేజీ పెడ్తున్నారు కదా!'' అన్నాడు సిద్దయ్యతో రామకృష్ణరాజా.

మణి, గోపాలావు బయటే ఉంటామన్నారు. అరగంట పోయాక సిద్దయ్య సుబ్బయ్య నవ్వుకొంటూ బయటికి వచ్చారు.

"ఇన్ని ఊళ్ళుంటే ఊరుకోటేం కర్మ పేటకో ఇంజినీరింగ్ కాలేజీ ఎట్టుకోవచ్చు'' అన్నాడు సిద్దయ్య.

"సరే'' అన్నాడు సుబ్బయ్య.

వాళ్ళిద్దరు కారెక్కి కూర్చున్నాక గోపన్న, మణి కూడా ఎక్కారు. కారు తిరుగు ప్రయాణం మొదలు పెట్టింది.

"ఈ సంచార దేవాలయం ప్రతీ కాలేజీకి వెళ్తుందిటా?'' అని అడిగాడు గోపన్న.

"ఇది సంచార దేవాలయం కాదురా గోపన్నా! ఇది సంచార పరిశోధనాలయం'' అన్నాడు సిద్దయ్య.అని డ్రమాటిక్‌గా ఆగాడు. గోపన్న అడగనే అడిగాడు,

"అదేమిటి? దాని కథేమిటి?'' అని.

సిద్దయ్య మణికేసి ఓసారి తేరిపారచూసి కళ్ళు మూసుకుని అదేమిటో దాని కథ ఏమిటో చెప్పాడు.

ఊరుకో ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడానికి పర్మిషన్ తెచ్చుకోడం కష్టమేమీ కాదు. దానికి సుగమమ్మైన మార్గాలు ఏర్పడ్డాయి. ఎవర్నెప్పుడు ఎక్కడ ఎలా చూడాలనేది అనుభవం ఉన్నవాళ్ళ నెవర్నడిగినా చెప్తారు. పోతే కాలేజీ బిల్డింగ్స్ కట్టుకోడానికి సిమెంటు దొరకదు. స్కిల్డ్ లేబర్, తాపీ మేస్త్రీలు దొరకరు. పాకలైతే విద్యార్థుల చేతో, సీటడగటానికి వచ్చిన తండ్రులచేతో వేయించవచ్చు. గొడ్ల పాకలున్న ఖాళీస్థలాలుంటే స్థలంతోపాటు వాటిని కొనుక్కొని లబ్ధి పొందవచ్చు. కాని లాబొరెటరీలు పెట్టాలంటే కుదరదు. కాలేజీలు కుక్కగొడుగుల్లా మొలుచుకొస్తున్నాయి కదా అని సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్ మాన్యు ఫాక్చర్ చేసే కంపెనీలు పోటీపడి అదేరేట్లో పుట్టుకు రావుకదా! ఒకటి క్షుదువ సంతానం. మరోటి వినుత సంతానం. అందుచేత కొత్త కాలేజీ లిరవై ఉన్నా సప్లై కంపెనీ ఒకటే ఉంది. అందుకని అన్ని కాలేజీలు వాళ్ళక్కావలసిన ఎక్విప్‌మెంట్‌కి ఆ కంపెనీకీ ఆర్డరిచ్చారు. ఆ కంపెనీ పెట్టి ఇరవై సంవత్సరాలైంది. ఆ ఇరవై సంవత్సరాల్లో మొత్తం ఎన్ని ఆర్డర్లు వచ్చాయో, ఈ ఒక్క సంవత్సరంలో ఆ కంపెనీకి అన్ని ఆర్డర్లు వచ్చాయి. గురుడు గుక్కతిప్పుకోలేకపోయాడు అందరు "మాకు ముందుగా ఇవ్వాలంటే మాకు ముందుగా ఇవ్వాలి'' అన్నారు. ఆ కంపెనీ "మీకు ముందంటే మీకు ముందని'' వాగ్దానాలు చేసింది. రాత్రీ పగలూ పన్జేసి సకాలంలో అయిదు కాలేజీలకి సప్లై చేసింది. ఆరో బాచ్ తయారయ్యేసరికి పరీక్షలు దగ్గర పడ్డాయి. దాన్ని ఏ కాలేజీ కిచ్చినా మిగతా పధ్నాలుగు కాలేజీలకి కోపం వస్తుంది. కేసులు పెడ్తారు. యూనివర్సిటీలో దేన్నైనా సపోర్ట్ చెయ్యగల తెలివితేటలున్న ప్రొఫెసరున్నాడని చెప్పుకొన్నాం కదా! అతగాడిల్లాంటి ప్రాణసంకట పరిస్థితుల్లో తగుమాత్రపు ఫీజుకి తరుణోపాయాలు సూచిస్తాడని తెలిసి ఈ కంపెనీ అతన్ని కలుసుకొంది. అతనిసలహా మేరకు ఈ కంపెనీ ఆరో బాచ్ ఎక్విప్‌మెంటుని ఎవరికి డెలివర్ చెయ్యకుండా దాంతో ఓ సంచార పరిశోధనాలయం ఏర్పాటు చేసాడు.''

"మరి స్టూడెంట్స్ కొనుక్కుంటున్న అష్టోత్తరం, తోమాలసేవ – కల్యాణం టిక్కట్ల మాటేమిటి?'' అని అడిగాడు గోపాలావు.

"వస్తున్నాను. తొందరపడమాకు. ఏడాది కోర్సు మూడ్రోజుల్లో పూర్తవ్వాలంటే మాట్లా!''

"మూడు రోజులా?''

"కాక మూడు నెలలా లారీ నీ ఊళ్ళో ఉంచేత్తే మిగిలిన కాలేజీలమాటో? ఆళ్ళకీయనిచ్చిన మాటో?? మూడంటే మూడే రోజులుంచుతాడట బండీనీ ఊళ్ళో. మళ్ళీ పరీచ్చల సమయంలో తెచ్చి కాలేజీలో నిలబెట్టడాని కొప్పందం'' సిద్దయ్య చెప్పకొచ్చాడు.

విద్యార్థులకి మూడు ఆప్షన్స్ ఇచ్చారు. ఒకటి: చెయ్యాల్సిన ఎనిమిది ప్రయోగాలకి ప్రశ్నోత్తరాలలాగా తయారుచేసిన సైక్లో స్టైల్డ్ నోట్సు కొనుక్కోడం ఒకటి. దాన్ని అష్టోత్తరం అంటారు. ఆ నోట్సు దగ్గర పెట్టుకొని తోమాలసేవ టిక్కెట్లు కొనుక్కున్న విద్యార్థులు ప్రయోగం చేస్తుండగా పక్కన నిలబడి "అదిగో బొమ్మలో చూపించిన ఎనిమిదో నంబర్ నాబ్. దాన్ని కుడివైపుకి తిప్పి ఎడంకన్నుతో ఆ లెన్సులోంచిమూడాలి'' అని చెప్పకొంటూ వాచ్ చేస్తారు ఈ టిక్కెట్టు కొనుక్కున్న వాళ్ళు దీని ధర తక్కువ

రెండు: ప్రతీ ఎక్స్పరిమెంటు స్వంత చేతో చేసుకొని చూసుకొనే ఆప్షన్- దీని ధర ముందు దానికంటే హెచ్చు అయితే ప్రయోగం అయ్యాక ఎవరి పరికరాలు వాళ్ళే తోమి శుభ్రపరచి పోవాలి. ఆ ప్రొప్రైటర్ "మీరా యాపరేటస్ మర్చిపోకుండాతోమాల'' అని చెప్తాడని దీనికి తోమాలసేవన్న పేరు పెట్టారు.

మూడు: అన్నింటిలోకి ఉత్తమమ్మైన ఆప్షన్ కల్యాణం ఇది విద్యార్థుల కల్యాణం నిమిత్తం ఏర్పాటైంది. ఈ టిక్కెట్టు కొన్న వాళ్ళకి కంపెనీ యే ఎక్స్పరిమెంట్లు ఎల్లా చెయ్యాలో చేసి చూపిస్తుంది వ్రాసిన రికార్డులను రెడీమేడ్‌గా ఇస్తారు. కాండిడేటు దానిమీద తన పేరు వ్రాస్తే చాలు. పరీక్షల్లో ఎగ్జామినర్ తల దిప్పినప్పుడు రీడింగ్స్ తీసి పెడ్తారు. కాల్క్యులేషన్స్ చేసి పెడ్తారు. కాండిడేటు పేపరుమీద తనకి తోచింది వ్రాస్తే చాలు. అది కంపెనీవాళ్ళు కొట్టేసి సరైన జవాబులు వ్రాస్తారు. అయితే కాండిడేటు మాత్రం పేపరుమీద కరెక్టుగా నంబరు వేయాలి! అది చేస్తే ఇంక కల్యాణం టిక్కెట్టు కొన్న విద్యార్థి పాస్ అవడం గారంటీ. అతనికీ పద్ధతి కల్యాణప్రదం.

"అదిరా. ఆ సంచార పరిసోదనాలయం కత'' అని సిద్దయ్య ముగించేసరికి కారు వాళ్ళ ఊరు జేరింది.

గోపన్న "ఇల్లా చదువుకొని పాసైన వాళ్ళే ప్రభుత్వపు లాబ్స్‌లో చేరి ఏదన్నా చెయ్యాలంటే భయపడూ కూర్చుంటారు. వీళ్ళమీద ఆశపెట్టుకొని అశేష ప్రజానీకం మంచి రోజులు వస్తాయని నమ్ముతూ ఉంటుంది'' అనుకొన్నాడు భారంగా.


మణి గోపీకేసి 'బాధపడకు' అన్నట్టు చూసింది.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ఆచార్యసత్తముని అస్తమయం :

అబ్బాయ్ ! రావోయ్ ! కూర్చో. ఏం ఆటలు వచ్చు ? చదరంగంవచ్చా ? ఒక ఎత్తువేద్దాంరా. ఏం భయంలేదోయ్. నాకేమొచ్చు ! నీవే గెలుస్తావ్— అనే గొప్పవ్యక్తి తమమధ్య నుంచి మరుగైనందుకు వివిధ క్రీడాకారులు, ముఖ్యంగా చదరంగ క్రీడాకారులు ఎంతో దుఃఖిస్తున్నారు. మృత్యువును కూడ చదరంగంలో సవాలుచేసే ధీమా ఆయనది. ఎనభయ్యో ఏడు పైబడుతున్నా, నాలుగేళ్లుగా పక్షవాతం పీడిస్తున్నా,చదరంగ మంటేనిరంతరోత్సాహం చూపేవారు ఆయన. క్రీడలకూ, చదువుకూ సమ ప్రాధాన్య మిచ్చిన ఉపాధ్యాయసత్తముడు ఆయన. చదివేప్పుడు బాగా చదువు, ఆటలాడేప్పుడు చక్కగా ఆటలాడు-అన్నది విద్యానీతి.హార్మోనియం వాయిస్తూ, వేణువు వాయిస్తూ, మధురకంఠంతో ఆలపిస్తూ, విద్యార్థులలో ఒకరుగా వుంటూ, వారిని చదువులోనూ, సాములోను సమర్థులను చేసిన వాత్సల్యపూర్ణుడాయన. పశ్చిమగోదావరి జిల్లాలోని యండగండి, పూళ్ళ, దూబచర్ల, కొవ్వూరు మున్నగుచోట్ల ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులుగా గొప్ప ఖ్యాతి గడించిన కర్తవ్యనిష్ఠులైన ఆయన కీర్తిశేషులు రెంటాల సుబ్రహ్మణ్యం. శ్రీ సుబ్రహ్మణ్యం గడచిన ఆగస్టు 18న ఉస్మానియా విశ్వవిద్యాలయం భూభౌతికశాస్త్ర శాఖలో రీడరుగా ఉన్న కనిష్ఠ పుత్రుడు డాక్టర్ నాగేంద్ర వసతి గృహంలో కన్ను మూశారు. ఆయన కాలధర్మంతో తెలుగు దేశం ఒక గొప్ప చతురంగ క్రీడానిపుణుని, బాల్‌బాడ్‌మింటన్ ఛాంపియన్‌ను, క్యారమ్స్ చతురుణ్ని కోల్పోయింది. శ్రీ సుబ్రహ్మణ్యం 1903 నవంబరు 30వ తేదీన గుడివాడలో ఆరాధ్య కుటుంబంలో జన్మించారు. బి.ఎ, బి. ఇడి పట్టాలు పుచ్చుకొన్న పిదప పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరులోని జిల్లా బోర్డు హైస్కూలులో ఉపాధ్యాయులుగా వృత్తి ప్రారంభించి, పెక్కుచోట్ల ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. కొవ్వూరు సంస్కృత ఉన్నతపాటశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేశారు. చదరంగం, బాల్‌బాడ్‌మింటన్, క్యారమ్స్ ఆయనకు అభిమాన పాత్రమైన క్రీడలు. వీటిలో రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను ప్రశంసలు, బహుమానాలు పొందారు. ఆయన తరంలో చదరంగానికి దేశమంతటా రెంటాల, బులుసు అనేపేర్లు వినిపించేవి. 1935—42 నడుమ విశాఖలోను, తెనాలిలోను జరిగిన జాతీయస్థాయి చదరంగం పోటీలలో ప్రథమ బహుమతులుగా పెద్ద వెండి కప్పులు సంపాదించారు. 1974 వరకు తమ జీవితాన్ని కేవలం చదరంగం కోసమేమీదుకట్టి శతాధికమైన చదరంగం పోటీలలో పాల్గొని గెలిచినా, వోడినా తమ ఉనికిని నిలుపుకోగలిగారు. బాల్‌బాడ్‌మింటన్‌లోని చాలకప్పులు గెలిచారు. రాజమహేంద్రవరంలో బి. ఇడి చదువుతున్నప్పుడు ప్రిన్సిపాల్ మెప్పు గ్రాం అందుకుని, అస్వస్థులగా వుండికూడా ఆడి కాలేజికి కప్పు సంపాదించారు. జాతీయస్థాయిలో న్యూఢిల్లీ, మద్రాసు, హైదరాబాద్, సిమ్లా, అహమదాబాద్, బొంబాయి చదరంగ పోటీలలో పాల్గొన్నారు. 1940లో పూనాలో జరిగిన రానడే మెమోరియల్ టోర్నమెంటులో మూడుసార్లు గెలిచారు. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన పెక్కు మన్ను సంప్రదాయం చదరంగ పోటీలలో గెలుపొందారు. నాకవుట్ పద్ధతి ఆటలో చివరి దశలో మొదట ఐదుగురిలో ఉండేవారు ఆయన తొలిసారిగా ఇంటర్‌నేషనల్ స్టైలు ఆటలో ఆడినప్పుడు ప్రత్యర్థులు ఆయనను ఎంతో మెచ్చుకొని "ఆయన చాల బాగా ఆడుతారు. కాని, తమరాజు విషయంలో జాగ్రత్త చూపాలి"అనేవారు. అంటే ప్రతిసారి దాడిచేసే ధోరణి తగదని, డిఫెన్సివ్ గేం ఆడాలని వారిసూచన. మహారాష్ట్రులు ఆయనను "ఎదరింగంలో భయంకర" అని ప్రశంసించేవారు.



శ్రీ రెంటాల సుబ్రహ్మణ్యం

సంగీతం, నటన గురించి చెప్పకపోతే, ఆయనకు సమగ్రత చేకూర్చినట్లుకాదు. హార్మోనియం, బుల్‌బుల్‌తరంగ్ వాయించడం, పాటలు పాడడం ఆయన అభిరుచులు. ఉద్యోగ విజయాలలో అర్జునుడుగా, భక్తరామదాసులో కబీరుగా నటించి వన్నెకెక్కారు. చక్కని కవిత కూడా చెప్పేవారు. ఆదర్శోపాధ్యాయులుగా తమ విద్యార్థుల మనస్సులో శాశ్వతంగా పెద్ద పీటవేసుకున్నారు. విధినిర్వహణలోను క్రమ శిక్షణలోను తాము ఆచరించి ఇతరులను ఆచరింప చేసేవారు.ఆయన సతీమణి శ్రీమతి భ్రమరసూర్యకాంతం ఆదర్శగృహిణి. ఆయన అభిరుచులను ప్రోత్సహించిన సహృదయ. 1978లో కీర్తిశేష అయింది. శ్రీ రెంటాలవారికి ఐదుగురు కుమారులు. ఐదుగురుకుమారులు. ఆయన కుమారులు చదువుతో పాటు చదరంగంలోను వారసత్వం పుచ్చుకున్నారు. రెండవ కుమారుడు శ్రీ ఆర్.వి.ఎస్. మూర్తి పెక్కుమార్లు చదరంగంలో రాష్ట్రచాంపియన్. ఐదవ కుమారుడు డాక్టర్ నాగేంద్ర (ఎం. ఎస్. సి, పి. హెచ్. డి)జాతీయ స్థాయిలో తృతీయస్థానం సంపాదించి, పెక్కు పోటీలలో అగ్రస్థానం అలంకరించారు. జ్యేష్ఠపుత్రుని పేరుకూడా శ్రీ సుబ్రహ్మణ్యం, ఆయన అసిస్టెంట్ కమిషనర్, కమర్షియల్ టాక్స్, హైదరాబాద్. జ్యేష్ఠపుత్రి శ్రీమతి కె. మహాలక్ష్మమ్మ భర్త శ్రీ కేశిరాజుసుబ్బారావు జిల్లా జడ్జి, హైదరాబాద్ థియసాఫికల్ సొసైటీలో ప్రముఖులు. కనిష్ఠపుత్రి కుమారి సుబ్బులక్ష్మి సంస్కృత విదూషి. అలంకారశాస్త్రంలో పరిశోధన చేస్తున్నారు. శ్రీ రెంటాలవారు బహుముఖ ప్రజ్ఞాశాలురు. కర్తవ్యనిష్ఠులైన ఆచార్య శ్రేష్ఠులు, క్రీడాపారంగతులు గనుకనే—

> రెంటాల ఆంధ్రకేసరి
> రెంటాలెత్తులని చెవులురింగున మ్రోగున్,
> అంటే అంటని చదువుల
> తుంటలకే తెలియవతని త్రోవలవిలువల్

లని అనేక కవిపండితుల ప్రశంసలను పొందారు. ఆయన అడుగు జాడలలో ఆయన అభిమానులు నడిచి దేశానికి కీర్తి గలిగించాలి.

రజనీకుమారి రంగాధిరోహణం :

ప్రముఖ న్యాయవాది శ్రీ వి. నరసింహారెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మల పుత్రి కుమారి రజనీకుమారి ఆగస్టు 30 వ తేదీన రవీంద్రభారతిలో రంగాధిరోహణంచేసి,భరతనాట్య, కూచిపూడి సంప్రదాయాలలో పుష్పాంజలి, జతిస్వరం, రామాయణ వర్ణం, అన్నమాచార్యుల అలరులు కురియగ ఆడెనదే అలమేల్మంగ కీర్తనం, బాలగోపాల తరంగం,తిల్లాన ప్రశంసనీయంగా ప్రదర్శించారు. ఈ రంగాధిరోహణోత్సవానికి ప్రముఖ న్యాయవాది శ్రీ ఆర్. వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి ముఖ్య అతిథిగా వచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎన్. రామన్ ప్రత్యేకాహ్వానితులు. వీరంతా కుమారి రజనీకుమారి నాట్యాన్ని, భావపూరితమైన


ఆమె నేత్ర సౌందర్యాన్ని ప్రశంసించారు. కుమారి రజనీకుమారి నాట్యగురువు కుమారి సంగీతను, ఆమె గురువు శ్రీమతి ఉమా రామారావును ఈ సందర్భంలో సన్మానించారు. శ్రీ జలతరంగం రామశర్మ నాట్యకార్యక్రమాన్ని తమ పాండిత్య పూర్ణ ప్రవచనంతో వ్యాఖ్యానించి శ్రోతలను ఆనందింప జేశారు.

సాహిత్యం జనానికి దూరమై పోయిందా ?

సాహిత్య సభలంటే జంటనగరాలలో స్వాతంత్ర్యాత్పూర్వం భయంభయంగా ఉన్నా, వేలమంది వచ్చేవారు. స్వాతంత్ర్యానంతరం అధికార రాజకీయాలు ఎక్కువై, అవి సాహిత్యంలోనూ చొచ్చుకుపోయినందున సాహిత్య సభలకు శ్రోతలు రావడంసన్నగిల్లి, పోపో నీళ్లకుం బల్చనై—లాగచివరకు వోమనగుంటలఆటల్లో మిగిలే ఉడ్డా ముగ్గురు మిగిలిపోతున్నారు. ఒకొక సందర్భంలో మరీ విడ్డూరంగా వక్తలు, నిర్వాహకులలో ఒకరిద్దరూ తప్పనిసరిగా వుండవలసినవారవుతున్నారు పాపం! మూడు దశాబ్దాల క్రితం చెన్నపురిలో చెన్నపురి ఆంధ్రమహాసభ హాలులో నాటక కళాపరిషత్తు ఉత్సవాలు మహా వైభవంగా మూడురోజులు జరిగాయి. ఒకరోజు శ్రీ నార్ల వేంకటేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి వక్త. రావుబహదూరు సంబంద ముదలియార్ (తమిళనాటక పితామహుడు) శ్రోత. వందనసమర్పణ శ్రీనీలంరాజు వేంకటశేషయ్య (వందన సమర్పణ చేసే వరకూ ఒంటిగా శ్రోతల స్థానంలో కూర్చున్నారు ఈయన). రెండవరోజు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షులు. శ్రీ నార్ల వేంకటేశ్వరరావు వక్త. రావుబహదూరు సంబంధ మొదలియార్ శ్రోత. వందన సమర్పణ శ్రీ నీలంరాజు వేంకటశేషయ్య. మూడవరోజు రావు బహదూర్ సంబంధ ముదలియార్ అధ్యక్షులు. శ్రీ నీలంరాజు వేంకటశేషయ్య వక్త. ఆయనే వందన సమర్పయిత. ఆగస్టు 7, 8 తేదీలలో రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర సాహిత్య అకాడమీ రజితోత్సవాలు చూచినప్పుడు, ఆనాటి నాటక కళా పరిషత్తు సభలు జ్ఞాపకం వచ్చాయి. ఇతర రాష్ట్రాల ఆడిటోరియంలతో సరిపోలిస్తే, రవీంద్రభారతి చిన్నదనే అనాలి. సాహిత్య అకాడెమీ వంటి సంస్థ రజతోత్సవానికి కనీసం ఏ వేయి మందయినా వుంటారనుకుని, తీరా తలకాయలు ఎంచితే 125 మంది తేలారు. రెండవ నాటి సమాప్త్యుత్సవానికి 175 మందిని ఎంచాను. కవి సమ్మేళనంలో వేదిక నిండుగా వుంది. 31 మంది కవులు వేదికను అలంకరించారు. ఆహూతులలో తొమ్మిది మంది రాలేదు. వాళ్లూ వచ్చి వుంటే వేదిక మరీ కిటకిటలాడిపోయేదేమో! ఆ కవులూ తమ కవితలను వినిపించడమేమిటి, అధ్యక్షుని చెవిలో ఏదో వూది వెళ్లిపోవడమేమిటి రాకెట్టు వేగంతో జరిగాయి. ఎంతో వైభవంగా కేంద్రమంత్రుల్ని, రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించి ఈ వుత్సవాన్ని జరుపాలని కలలుగన్నాం. కాని, ఆ కలలన్నీ కల్లలయ్యాయి—అని ఉత్సవాలకు అధ్యక్షత వహించిన అకాడెమీ అధ్యక్షులు శ్రీడాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి తమ ప్రసంగంలో విచారం ప్రకటించారు. కళాభవన్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన అకాడెమీ ప్రచురణల ప్రదర్శనాన్ని ప్రారంభించిన సాంస్కృతిక వ్యవహార శాఖామంత్రి, శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు తమప్రసంగంలో ప్రభుత్వం ఇస్తున్న కొద్ది మొత్తంతోనే సాహిత్య అకాడెమీ ఎంతో ప్రగతి సాధించిందని ప్రశంసిస్తూ వచ్చే సంవత్సరం అకాడెమీకి మరొక లక్ష రూపాయల గ్రాంటు రావచ్చునన్నారు. ఒక్క మాట పొల్లు పోకుండా నానపేక్షిత ముచ్యతే— అని మల్లినాథు డన్నట్టు అనవసర విషయాలేవీ లేకుండా అవసర విషయాన్నే పొందికగా, మధురంగా, గంభీరంగా, స్పష్టంగా, ప్రియంగా చెప్పే శ్రీరామకృష్ణంరాజు గారి వంటి వారు నా అనుభవంలో చాల కొద్దిమంది. ఊకదంపు పిష్టపేషణం నానుడు, పుల్ముడు ఆయన ప్రసంగాలలో వుండవు. ఆయన మంత్రి అయిన పిదప చాల ప్రసంగాలు విన్నాను. అన్నీ ఒక మాటా ఒక బాణం లాంటిదే. ఆగస్టు 8వ తేదీన జరిగిన "దక్షిణభారత సాహిత్యాలు— సరికొత్త దోరణులు" కార్యక్రమంలో డాక్టర్ కె. ఎం. జార్జి మలయాళ సాహిత్యంపై చేసిన ప్రసంగం శ్రోతలకు చాల నచ్చింది. శ్రోతలు మొత్తం యాభై మంది. ఆయన ఆధునిక మలయాళ సాహిత్యంలోని నూత్న దోరణులను సూత్రప్రాయంగా చెప్పారు. తక్కిన వారు తమకిష్టమున్న రచయితలను పేర్కొన్నారనిపించింది. కుమారి వాసిరెడ్డి సీతాదేవి హైకోర్టు గడప ఎక్కిదిగిన రచయిత్రి గదా! ఆ ప్రసక్తే ఎక్కడా వినిపించలేదు. 8వ తేదీనాటి సమాప్తి సమావేశంలో ఇరవై అయిదు సంవత్సరాల సాహిత్య అకాడెమీ సాహిత్య కృషిని సాహిత్య అకాడెమీకి సంబంధం లేనివారితో వివరింపజేసి వుంటే బాగుండేదని శ్రోతలలో పలువురు చెవులు కొరుక్కున్నారు. అకాడెమీవారే స్వకుచ మర్దనం చేసుకోడం ఎందుకనిచాలమంది— అంటే నేను ఎంచిన 175 మంది మొత్తంలో మెజారిటీ అనుకున్నారు, చిన్న చిన్న సమావేశాల ఉత్సవాలకే వేలమంది వస్తూంటే సాహిత్య అకాడెమీ వంటి సంస్థ శ్రోతలు ఆకర్షించడం లేదంటే నిదానమెరిగి చికిత్స నియాలి.

ఉపశ్రుతి :

భూమితగాదా ఎలా పరిష్కార మవుతుంది ? —అనడిగాడు నన్నొక మిత్రుడు. ఇప్పటి చట్టాలతో పరిష్కారంకాదు అన్నారు మా సంభాషణ వింటున్న మరొకరు. మరెలా ? అనడిగాను. భూమంతా పూర్వం రాజులది. అంటే, ప్రభుత్వానిది. అతడు తనకు తోచినట్టు దానిని వాడుకొనేవాడు. ఇప్పుడు భూమిని జాతీయం చేయనివ్వండి, ఒక్క తగాదా వుండదు—అన్నారు ఆయన.



విజయవాడ దివ్యజ్ఞాన సమాజంవారు తమ 35 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన నన్నయ జయంతి సభలో సన్మానింపబడిన శ్రీయుతులు ఎన్ సి చక్రవర్తి, రొంపిచర్ల లక్ష్మీనారాయణాచార్యులు, దీవి జానకిరామాచార్యులు, కావూరి పూర్ణచంద్రరావు, సి రాఘవాచార్యులు, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, చల్లా సీతారామాంజనేయులు, మల్లాది సుమిత్రా కృష్ణ గార్లని చిత్రంలో చూడవచ్చు.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

మాత్రమే ఎత్తిచూపుతారు. చివరకు రిజర్వేషన్ సదుపాయం ఉన్న కాన్స్ట్ హిందూస్‌లోని శూద్ర వర్ణాల వారు కూడా తాము బాక్‌వర్డ్ లిస్టులోని వారమన్న సంగతి విస్మరించి హరిజనుల రిజర్వేషన్‌ను విమర్శిస్తారు. పోతే ... గిరిజనుల రిజర్వేషన్‌గురించి కూడా ఎవరూ అంత బాధపడరు. వచ్చిందంతా ఈ హరిజన్ రిజర్వేషన్ల బాదే అన్నట్టు మాట్లాడతారు. దానిక్కారణం హరిజనుల సంఖ్య ఎక్కువ ఉండడం కావచ్చు. కానీ ... వారికిచ్చే 15 శాతం రిజర్వేషన్, వారి సంఖ్యతో పోలిస్తే చాలా స్వల్పమనీ, వారిలో కూడా ప్రతిభ ఉండీ చాలా రంగాల్లో రాణించలేని దురదృష్టవంతులున్నారనీ రచయిత ఆకెళ్ల వెంకట సూర్య నారాయణ తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

జి.డి.ఎస్.విజయకుమార్, (పత్తికొండ కర్నూలు)

రచయిత సమాధానం

మిత్రులు విజయకుమార్ గారి ఉత్తరం చూశాను. సమాజంలో రిజర్వేషన్ మీద రేగుతున్న దుమారం అందరికి విదితమే. ఏ రచనైనా సమాజంలోంచే పుట్టుకొస్తుంది గనుక రచనలో వాటి విషయం ప్రస్తావించి తీరాలి. అంతేకాని ఎవర్నీ కించపరచటానికి కాదు. రచనకు పరమార్థం విశ్వశ్రేయస్సు కాని కులాల మధ్య అంతరాలు పెంచటం కాదు.

అహంబావ పూరితుడైన దత్తుడు, చేసినమేలు మర్చిన ఆనందరావు (మీరు అప్పారావన్న ఆనందరావు) ఏ కులంవాళ్లో తెలియపర్చక పోవటానికి కారణం అలాంటివాళ్లు అన్నికులాల్లో ఉండవచ్చు. అది వ్యక్తిగత సంస్కారాల మీద ఆధారపడి ఉండే విషయం.

ఇక ఆ ఉత్తరంలో రిజర్వేషన్స్ ప్రొవిజన్‌మూలన్నే బీద బ్రాహ్మణులకు అన్యాయం జరుగుతోందా? అదీ నిజమే అనుకుందాం. అయితే 'ఆంధ్ర యూనివర్శిటీలో బ్రాహ్మణాధిక్యత వల్ల హరిజనులకు అన్యాయం జరగటం లేదా?' అని అడిగేరు. అంటే ఇక్కడ అన్యాయం వీళ్లకిజరిగితే, అక్కడ అన్యాయం వాళ్లకి జరుగుతోంది అనే మీ దోరణి అసందర్భం. పది మంది చేసినంత మాత్రాన తప్పు ... ఒప్పు కాదు' గర్హించాల్సిందే ... ఆంధ్రాయూనివర్శిటీ అగ్రజాతుల ఆధిక్యత విషయం వారు ప్రస్తావనకు తెచ్చారు కనుక మరో విషయం మీ దృష్టికి తెస్తాను.

ఆంధ్రా యూనివర్శిటీ మాదిగ కుల సంక్షేమాధ్యక్షులు మూడవ తారీకు సెప్టెంబరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక విజ్ఞప్తి చేశారు. యూనివర్శిటీ 55మంది హరిజన ఉపాధ్యాయుల్లో 43 మంది మాల కులంవాళ్లేనని మాదిగ కులస్థులకు అన్యాయం జరుగుతోందని ప్రభుత్వానికి ఆందోళన వెలిబుచ్చారు. దీనితో హరిజనుల్లోనే ఉన్న అసంతృప్తి— అర్థమవుతుంది.

ఇకపోతే నవలలో పరమేశ్వర శాస్త్రి హరిజనుల పరిస్థితికి (3.9.82 పత్రికలో) బాధపడతాడు. శ్రీరామ్‌శాస్త్రి (10.9.82 పత్రికలో) ఉద్యోగం రాలేదు గనుక మరోరకంగా బాధపడతాడు. ఒకడు బాధితుడు, మరొకడు కాదు గనుక, వాళ్ల ఆలోచనా దోరణి కూడా వేరుగా ఉండటాన్ని గమనించండి.

రిజర్వేషన్ ద్వారా పైకి వచ్చిన .. అధికార్లు, లెక్చరర్లు, సంపన్నులు తిరిగి తమ కుమారుడికి కులప్రాతిపదికమీదనే ఉద్యోగప్రయత్నాలు చేస్తూ, మరో వెనుకబడిన వాని నోరు కొడుతున్నారనేది చూస్తున్న సత్యం. నవలలో ఏడుకొండలు అన్నివిధాలా ఆర్థికమైన అండదండలున్న వ్యక్తి. అతనితో కల్సి చదువుకొని .. మార్కుల్లో ఆధిక్యత సంపాదించుకుని కేవలం అగ్రకులం వాడనే కారణంగా ఉద్యోగం సంపాదించుకోలేక కులవృత్తికి, ఉద్యోగానికి రెంటికి చెందని రేవడయిన శ్రీరామ శాస్త్రి పరిస్థితిలో ఎవరున్నా అనేకంగా రియాక్ట్ అవుతారు. అవుతున్నారు.

మరో విషయం—రిజర్వేషన్‌వల్ల జాతి ప్రగతి కుంటుపడుతుందా? అని సూటిగా అడిగేరు. ఈ విషయంలో రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. అది డిబేటబుల్ పాయింట్. ఈ నవల రాసేముందు నేను కొందరి వ్యక్తుల్ని కల్సుకున్నాను. వాళ్ల బాధలు, వాదనలు విన్నాను. అవన్ని నవలలో పొందుపరచడానికి ప్రయత్నం చేయటం జరిగింది.

రామాయణంలో జవుబాలి నాస్తికవాదంచేస్తాడు. అంతమాత్రంచేత నాస్తికవాద వ్యాప్తికాదు రామాయణం యొక్క ఉద్దేశం.

ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ (కాకినాడ)

సంప్రదాయ విరుద్ధంకాదు

17—9—82 సంచికలో శ్రీ ఎస్. వి. ఎస్. సుబ్రహ్మణ్యం (బొబ్బిలి) గారి సంప్రదాయవిరుద్ధం ఉత్తరానికి ఈ సమాధానం. ఒకే కుటుంబంలో ముగ్గురన్నదమ్ములు బ్రహ్మచారులుగా వుండకూడదని మన ఆచారం. ఈ విషయాన్ని రచయిత నవల మొదటి భాగంలోనే స్పష్టపరిచారు. అందుకే పరమేశ్వర శాస్త్రి వివాహానంతరం గౌతమునికి ఉపనయనం చేయడం జరిగింది. కుమార్తె వివాహ విషయంలో అయితే ముందుగా ఉపనయనం జరిపిస్తారు.

చెరుకువాడ వెంకట రామారావు
(రామచంద్రపురం)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna





ANDHRA SACHITRA VARA PATRIKA
ఆనందప్రదమైన రోజులు తిరిగి వచ్చేయి...
Thums Up
నలుగురూ కలిసి
ఆనందించే
సమయము ఇదే !
థమ్స అప్
కోలాయొక్క ఉల్లాస
తాజాదనమునకు
నేస్తము